# మనం

f /manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | ఆదివారం • 26-3-2023 • సంపుటి:7 • సంచిక:54 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


చైత్రమాసం, ఆదివారం, తిథి: పంచమి, సా. 4.33 వరకు, నక్షత్రం: కృత్తిక, మ.2.01 వరకు, తదుపరి రోహిణి, వర్జ్యం: ఉ.6.58-8.40 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.57-మ.12.46 వరకు, రాహుకాలం: సా.4.54-6.24 వరకు

## 5జీలో జియో దూకుడు

2 దేశవ్యాప్తంగా లక్ష టవర్లు ఏర్పాటు




## బెంగళూరులో కొత్త మెట్రో లైన్‌ను ప్రారంభించిన ప్రధాని

2



## నిరుద్యోగ మార్చ్..
# మోదీ ఇంటి ముందు చేయాలి

ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి..

అసమర్థ ప్రధాని నరేంద్ర మోదీ

యువత ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

పేపర్ లీకేజీ కేసు బాధ్యులను వదిలేది లేదు

సీఎం కేసీఆర్ నాయకత్వంలో

సమపాళ్లుగా అభివృద్ధి, సంక్షేమం

చంటి బిడ్డల నుంచి వృద్ధుల వరకూ ఆసరా

అందర్నీ కడుపులో పెట్టుకుని చూస్తున్నాం

మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్




హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): బీజేపీ నిరుద్యోగ మార్చ్‌పై రాష్ట్ర మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరుద్యోగ మార్చ్ చేయాల్సింది తెలంగాణలో కాదు.. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు చేయాలని రాష్ట్ర బీజేపీ నేతలకు కేటీఆర్ సూచించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని యువత, నిరుద్యోగులకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేటలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రగతి నివేదన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీ నేతలు ..మిగతా 2లో

## కరోనాపై కేంద్రం
# హై అలర్ట్

కేంద్రం మార్గదర్శకాలు

ఎల్లుండి రాష్ట్రాలతో వీడియో కాన్ఫరెన్స్



న్యూఢిల్లీ, మార్చి 25: దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమవుతోంది. మరోవైపు ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తి కలవరపెడుతోంది. ఈ క్రమంలో ఎలాంటి అత్యవసరపరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఆసుపత్రుల సంసిద్ధతను సమీక్షించేందుకు నిర్ణయించింది. అందుకోసం ఏప్రిల్ 10, 11 తేదీల్లో దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. కేసులు రోజురోజుకు పెరుగుతుండడంతో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే సోమవారం ..మిగతా 2లో

## మోదీ కళ్లల్లో నాకు భయం కన్పించింది

అదానీపై ప్రశ్నించినందుకే నాపై వేటు

ఇవన్నీ తనను ఏమీ చేయలేవు

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం

పోరాడుతూనే వుంటా

జైల్లో వేసినా వెనక్కి తగ్గను

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, మార్చి 25: అదానీపై ప్రశ్నించినందుకే కేంద్ర ప్రభుత్వం తనపై అనర్హత వేటు వేసిందన్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఈ విషయంపై నేడు ప్రత్యేకంగా మీడియాతో మాట్లాడిన ఆయన మోదీ సర్కారుపై తీవ్రంగా మండిపడ్డారు. అదానీ గురించి అడిగినప్పుడు ప్రధాని మోదీ కళ్లల్లో భయాన్ని చూశానని అన్నారు. ఇలాంటి అనర్హతల వంటివి తనను ఏమీ చేయలేవని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తాను పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. తనను జైల్లో పెట్టినా.. మోదీకి ..మిగతా 2లో

## రాహుల్‌పై అనర్హత వేళ.. సుప్రీంలో కీలక పిటిషన్



న్యూఢిల్లీ, మార్చి 25: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేళ సుప్రీంకోర్టులో కీలక పిటిషన్ దాఖలైంది. దోషిగా తేలిన ఎంపీ, ఎమ్మెల్యేలను ఆటోమేటిక్గా అనర్హులుగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ సామాజిక కార్యకర్త అభా మురళీధరన్ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8(3) రాజ్యాంగ చెల్లుబాటును ప్రశ్నిస్తూ ఈ పిటిషన్ ..మిగతా 2లో

## విజయవంతంగా కొనసాగుతున్న
# కంటి వెలుగు

88,51,164 మందికి పరీక్షలు... 1500 వైద్య బృందాల ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి దృష్టి లోపాలను నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలు రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప సంకల్పంతో జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబరపడుతున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తుండటంతో తీసుకున్న వారు మురిసిపోతున్నారు. కంటి చూపు సరిగ్గా కనిపించక



ఇబ్బందులు పడుతున్న మాకు తమ దగ్గరికే వచ్చి కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి తమ జీవితాల్లో వెలుగు నింపుతున్న ముఖ్యమంత్రి ..మిగతా 2లో

## పేపర్ లీకేజీకి మంత్రి కేటీఆర్ నిర్వాకమే కారణం

పెద్దోళ్లను వదిలేసి చిన్నోళ్లను అరెస్టు చేస్తున్నారు

ఈ విషయాన్ని వదిలే ప్రసక్తే లేదు

లీకేజీకి బాధ్యత వహిస్తూ కేటీఆర్ రాజీనామా చేయాలి

10 ఉమ్మడి జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్


హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీకి మంత్రి కేటీఆర్ నిర్వాకమే కారణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. ప్రశ్నాపత్రాల లీకేజీకి సంబంధించి సీఎం కేసీఆర్ మాట్లాడటం లేదని.. సీఎం కుమారుడు (కేటీఆర్) మాత్రమే స్పందిస్తున్నారని ఆయన విమర్శించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ ఇందిరాపార్కు వద్ద భాజపా చేపట్టిన 'మా నౌకరీలు మాగ్గావాలె' దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు.పేపర్ లీకేజీ వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇచ్చే ధైర్యం ప్రత్యేక



దర్యాప్తు బృందం (సిట్)కు లేదని బండి సంజయ్ అన్నారు. నయీం కేసులో వేసిన సిట్ ఏమైందో సీఎం కేసీఆర్ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. డ్రగ్స్ కేసు, మియాపూర్ భూములపై వేసిన సిట్ ఏమైందో చెప్పాలన్నారు. లీకేజీ కేసులో పెద్దపెద్ద వాళ్లను వదిలేసి చిన్నవాళ్లను అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ప్రశ్నపత్రాలు ..మిగతా 2లో

## బండి సంజయ్‌కు మరోసారి సిట్ నోటీసులు 2

## 'చైనాను అభినందిస్తున్నా..!' బైడెన్ వీడియో వైరల్



అటావా: అమెరికా, చైనాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఆయా అంశాలపై ఇరు దేశాలు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటాయి. అలాంటిది.. ఏకంగా అమెరికా అధ్యక్షుడే చైనాను ప్రశంసించడం గమనార్హం! అదీ.. కెనడా పార్లమెంటు వేదికగా. అయితే, కెనడాకు బదులుగా ఆయన చైనా అని పొరపాటుగా పలకడమే దీనికి కారణం. అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం జో బైడెన్ తొలిసారి కెనడాలో పర్యటిస్తున్నారు. ఈ ..మిగతా 2లో

## బీజేపీ నేతలు శాశ్వత నిరుద్యోగులుగా మిగిలిపోతారు

ఎన్ని దీక్షలు చేసినా వారికి ఉద్యోగాలు రావు

విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): రాష్ట్రంలో బీజేపీ నేతలు శాశ్వత నిరుద్యోగులుగా మిగిలిపోతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్ని దీక్షలు చేసినా బీజేపీ నేతలకు ఉద్యోగాలు వచ్చే ప్రసక్తే లేదని విమర్శించారు. టీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యే గాదరి కిశోర్, ఎమ్మెల్సీ రవీందర్ రావుతో కలిసి మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు గత వారం రోజుల నుంచి చిత్ర విచిత్ర విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నేతలు నిరుద్యోగ దీక్ష చేస్తున్నారు. ..ఎన్ని దీక్షలు చేసినా బీజేపీ నేతలకు ఉద్యోగాలు రావు. బండి సంజయ్ ధర్నా, దీక్షలు చేస్తే ఢిల్లీలో చేయాలి ఇక్కడ కాదు అని జగదీశ్ రెడ్డి సూచించారు. ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిన మోదీ



ప్రభుత్వం.. కొత్త ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని మంత్రి పేర్కొన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి ఈ దేశ యువతను మోదీ మోసం ..మిగతా 2లో

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు
# ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే

వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల

హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): మోదీ అనే ఇంటిపేరుపై వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించగా, పార్లమెంటు ఆయనపై అనర్హత వేటు వేయడం తెలిసిందే. దీనిపై వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే అని పేర్కొన్నారు. విపక్షాల గొంతు నొక్కడం, కక్ష సాధింపు చర్యలకు దిగడం ప్రజాస్వామ్యంలో తగదని హితవు పలికారు. వాదనలు వినిపించేందుకు రాహుల్ ..మిగతా 2లో



## ఎల్బీ నగర్ చౌరస్తాకు
# శ్రీకాంతాచారి పేరు



హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి పేరును ఎల్బీ నగర్ చౌరస్తాకు నామకరణం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఇవాళ ప్రారంభించుకున్న ఫ్లై ఓవర్‌కు మాల్ మైసమ్మ అని నామకరణం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రెండు, మూడు రోజుల్లోనే ..మిగతా 2లో

## మంచిమాట

చదువు చేదుగా ఉంటుంది. కానీ అది ఇచ్చే ఫలాలు ఎప్పుడూ తియ్యగా ఉంటాయి.

శుభోదయం

## మోదీ ఇంటిపేరుపై ఖుష్బూ చేసిన పాత ట్వీట్ వైరల్

### 'పరువు నష్టం కేసు వేస్తారా?'

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రధాని మోదీ ఇంటి పేరును ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలకు గానూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించడంతో లోక్‌సభ సెక్రటేరియట్ ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సినీ నటి, బీజేపీ నాయకురాలు, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలుఖుష్బూ సుందర్ గతంలో ప్రధాని మోదీ ఇంటి పేరుపై చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. 2018 సంవత్సరంలో ఖుష్బూ కాంగ్రెస్‌లో ఉన్న సమయంలో మోదీ ఇంటిపేరు అవినీతిని సూచిస్తోందంటూ ఓ ట్వీట్ పెట్టారు. 'ఇక్కడ



మోదీ.. అక్కడ మోదీ.. ఎక్కడ చూసినా మోదీనే.. అసలేంటి ఇది?? ప్రతి మోదీ వెనుక భ్రష్టాచార్ (అవినీతి) అనే ఇంటి పేరు పెట్టాలి. మోదీ అంటేనే అవినీతి. మోదీ పేరును అవినీతిగా మార్చేద్దాం. అదే సరిగ్గా సరిపోతుంది. నీరవ్, లలిత్, నమో = అవినీతి' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఎంపీ దిగ్విజయ్ సింగ్ సహా పలువురు కాంగ్రెస్ నేతలు ఖుష్బూ ట్వీట్ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ.. బీజేపీపై మండిపడుతున్నారు. ఖుష్బూపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నిస్తున్నారు. 'మోదీ జీ.. 'మోదీ' ఇంటి పేరును అవినీతిగా పేర్కొన్న సుంద్ర పరువు నష్టం కేసు వేస్తారా..? ప్రస్తుతం ఆమె బీజేపీ సభ్యురాలిగా ఉన్నారు' అంటూ దిగ్విజయ్ సింగ్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ సభ్యురాలిగా ఉన్న ఖుష్బూ 2020 అక్టోబర్‌లో బీజేపీలోకి చేరారు ..మిగతా 2లో

## నిజంగా కవిత తప్పుచేసి ఉంటే దేనికైనా సిద్ధం

జనచైతన్య యాత్రకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): సీపీఎం పార్టీ చేపట్టిన జనచైతన్య యాత్రకు కమ్యూనిస్టు పార్టీల నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. సూర్యాపేట జిల్లా కోదాడలో ఏర్పాటు చేసిన సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వంలో మహిళకు రక్షణ కరువైందని ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షసాధింపుగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. రాహుల్ ..మిగతా 2లో



# నిరుద్యోగ మార్చ్..
# మోదీ ఇంటి ముందు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిరుద్యోగుల కోసం ధర్నాలు చేస్తున్నారు. 2014 ఎన్నికల సమయంలో మోదీ.. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిండు. ఆ మాట ప్రకారం ఈ 9 ఏండ్లలో 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. సిగ్గు లేకుండా ధర్నా చేస్తున్నా.. బీజేపీ నాయకుల్లారా.. కనీసం 18 లక్షల ఉద్యోగాలు ఇచ్చిండా.. నిరుద్యోగ మార్చ్.. ఇక్కడ కాదు.. ఢిల్లీలోని నరేంద్ర మోదీ ఇంటి ముందు చేయాలి అని కేటీఆర్ సూచించారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తనని చెప్పాడు. కానీ రైతుల కష్టాలు డబుల్ అయ్యాయి. నల్లధనం ఎక్కడ అని అడిగితే తెల్లముఖం వేస్తున్నాడు. దేశంలో ఎవరైనా అసమర్థత ప్రధాని ఉన్నారంటే.. అతను మోదీనే. మీ నరేంద్ర మోదీ ప్రభుత్వంలో 16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా లేవా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం రంగ సంస్థలు అమ్ముతూ.. లక్షల ఉద్యోగాలకు పాతర వేస్తలేరా..? అని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు గండి కొడుతూ.. మా తమ్ముళ్ల నోట్లో మట్టి కొడుతూ.. మీరు నిరుద్యోగ మార్చ్ చేస్తే నమ్మేందుకు ఈ తెలంగాణ ఎడ్డి తెలంగాణ, గుడ్డి తెలంగాణ అని అనుకుంటున్నారా..? ఇది హుషారైన తెలంగాణ.. కేసీఆర్ నాయకత్వంలో నడుస్తున్న తెలంగాణ. మీ చిల్లర మల్లర మాటలకు పడిపోయే తెలంగాణ కాదు. ఎవరు ఏందో మాకు తెలుసు అని కేటీఆర్ తెలిపారు.

**బాధ్యులను విడిచిపెట్టే ప్రసక్తే లేదు..**

మీ కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి ప్రభుత్వ కొలువుల్లో 95 శాతం రిజర్వేషన్లు స్థానికులకు తీసుకొచ్చిన కేసీఆర్ మాకు అండగా ఉన్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేపర్ లీకేజీ అయింది వాస్తవమే. వెంటనే ఆయా పరీక్షలను రద్దు చేశాం. జరిగిన నష్టానికి బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు. టీఎస్పీఎస్సీతో విద్యాశాఖకు, ఐటీ శాఖకు సంబంధం ఉండనే ఉండదు. అదొక ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగబద్ధ సంస్థ. కేవలం నిధులు, కార్యదర్శి రూపంలోనే ప్రభుత్వం సహకారం ఉంటుంది. ఇంత ఇంగితజ్ఞానం లేని వారు మన ప్రతిపక్షంలో ఉండటమనేది దురదృష్టకరం అని కేటీఆర్ విమర్శించారు.

**వారి ఉచ్చులో చిక్కుకోకండి..**

రాష్ట్ర వ్యాప్తంగా ఉండే తమ్ముళ్లకు, చెల్లెళ్లకు విజ్ఞప్తి చేస్తున్నా.. వాళ్లందరి కంటే ముఖ్యమంత్రికి, మాకు మీపై ప్రేమ ఉన్నది కాబట్టే తప్పులు జరగొద్దన్న ఉద్దేశంతో పరీక్షలను రద్దు చేశాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదు. జరిగిన లోటుపాట్లను సవరించుకుని బ్రహ్మాండంగా ముందుకు పోతాం. జరిగిన నష్టానికి అందరం చింతిస్తున్నాం. దయచేసి ఈ చిల్లరగాళ్లు పన్నిన ఉచ్చులో చిక్కుకోకండి. వాళ్ల కుట్ర మాకు తెలుసు. ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చిన నాడే ఇదే బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నోటిఫికేషన్లు ఇచ్చి యువతను మాకు దగ్గర కాకుండా కుట్ర చేస్తున్నారని మాట్లాడారు. అందుకే మొత్తం ఉద్యోగ నియామకాలకే పాతర వేసే కుట్ర జరుగుతుంది. ఉద్యోగ నియామక ప్రక్రియను ఆపే కుట్ర జరుగుతుంది. యువతను, నిరుద్యోగులను రెచ్చగొట్టే కుట్ర జరుగుతుంది.. దానికి లోను కాకండి అని కేటీఆర్ సూచించారు.

**చంటి బిడ్డ నుంచి వృద్ధుల వరకు ఆసరా**

తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం బ్రహ్మాండంగా జరుగుతుంది.. చంటి బిడ్డ నుంచి మొదలు పెడితే వృద్ధుల వరకు ఏదో రకంగా ఆసరా అందుతోంది. ప్రతి రంగాన్ని కూడా కేసీఆర్ సునిశితంగా గమనిస్తూ, మంత్రులకు సూచనలు ఇస్తూ.. ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో పట్టణాలు, పల్లెలను అభివృద్ధి చెందాయని కేటీఆర్ తెలిపారు. భారతదేశానికి పరిపాలనలో పాఠాలు చెప్పే స్థాయికి తెలంగాణ చేరింది. అత్యుత్తమ గ్రామపంచాయతీలు, అత్యుత్తమ మున్సిపాలిటీలు మన దగ్గరే ఉన్నాయని కేంద్రం చెప్పింది. 2014లో రాష్ట్ర తలసరి ఆదాయం ఒక లక్షా 24 వేలు.. 2023 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయం 3 లక్షల 17 వేలకు చేరింది. తెలంగాణ వస్తే భూముల రేట్లు పడిపోతాయని దుష్ప్రచారం చేశారు. ఈ రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొంగరకలాన్‌లో 200 ఎకరాల్లో ఫాక్స్ కాన్ వారు కంపెనీ ఏర్పాటు చేయబోతున్నారు. మే నెలలో పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఈ ప్రాంతం రూపురేఖలు మారబోతున్నాయి. ఈ పరిశ్రమ వల్ల లక్ష మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి అని కేటీఆర్ తెలిపారు.

**అందర్నీ కడుపులో పెట్టుకుని చూస్తున్నాం**

రాష్ట్రంలో భూముల రేట్లు పెరిగాయి.. ప్రజల సంపద, రాష్ట్ర సంపద పెరిగింది కాబట్టే పేదలకు సంక్షేమ కార్యక్రమాలు పెరుగుతున్నాయి. రైతు బంధు అమలు చేస్తున్నాం. పంటలు వేసే కాలంలో ఎకరాకు రూ. 5 వేల చొప్పున సాయం అందజేస్తున్నాం. రైతుబంధు కింద రూ. 65 వేల కోట్లు ఇస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబీమా కల్పిస్తున్నాం. పుట్టిన బిడ్డకు ఆరోగ్యలక్ష్మి, పెళ్లి చేసుకునేవారికి కల్యాణలక్ష్మి అమలు చేస్తున్నాం గృహలక్ష్మి పథకం కింద మహిళల పేరు మీద రూ. 3 లక్షల చొప్పున అందించబోతున్నాం. ప్రతి ఒక్కరి కోసం ఏదో ఒక కార్యక్రమం చేస్తున్నాం. అందర్నీ కడుపులో పెట్టుకుని చూస్తున్నాం. మంచినీరు, రహదారులు, కరెంట్ సమస్య పరిష్కరిమైంది అని కేటీఆర్ తెలిపారు

## విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు

(మొదటిపేజీ తరువాయి)

సల్లగుండాలని తమ దీవెనలిస్తున్నారు. ఈ శిబిరాలకు వచ్చే ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మంచి కార్యక్రమం అని తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 15 వరకు కొనసాగించనున్నారు. సెలవు దినాల్లో మినహా సిబ్బంది స్థానికంగానే అందుబాటులో ఉంటూ పరీక్షలు త్వరగా పూర్తిచేసేలా చొరవ చూపుతున్నారు. ఇచ్చిన లక్ష్యాల పూర్తికి కసరత్తు చేస్తున్నారు.

**1500 బృందాల ఏర్పాటు**

రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు 1500 బృందాలతో పాటు బఫర్ బృందాలను కూడా ఏర్పాటు చేశారు. అన్ని మండలాలలో, పురపాలికల్లో అవి పనిచేస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యూనిట్గా తీసుకొని గ్రామాలను ఎంపిక చేశారు. ఆశావర్కర్లు, ఏఎంఎంలు, అధికారులు గ్రామాల్లో జనాభా వారీగా వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పురపాలిక చైర్మన్, కమిషనర్లు, కౌన్సిలర్లు సహాయం తీసుకుంటూ ఆ ప్రాంతంలోని 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు ఆ కళ్ళు సరిగా లేకపోతే అన్ని సమస్యలే. మన ఇండ్లలో చాలా మంది పెద్దవాళ్ళు, తమకు కంటి సమస్యలు ఉన్నా, చూపు తగ్గినా ఆ విషయం బయటకు చెప్పరు. డాక్టర్ దగ్గరికి వెళ్తే డబ్బు ఖర్చు అవుతుందని రాజీ పడిపోతారు. ప్రజలకు చాలా మేలు చేసే పథకం కంటి వెలుగు పథకం. ప్రభుత్వం ద్వారా ఉచిత కంటి పరీక్షలతో పాటు, అవసరమైన మందులు, కళ్ళద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**88,51,164 మందికి కంటి పరీక్షలు**

రాష్ట్రంలో అన్ని గ్రామపంచాయతీలు, పురపాలిక సంఘాల పరిధిలోని అన్ని వార్డుల్లో రెండో విడతలో భాగంగా సుమారు కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేయాలనేది వైద్య ఆరోగ్యశాఖ అధికారుల లక్ష్యం నిర్దేశించారు. ఇప్పటి వరకు 88 లక్షల 51 వేల 164 మందికి కంటి పరీక్షలు చేశారు. 14 లక్షల 69 వేల మందికి ఉచితంగా రీడింగ్ అద్దాలు పంపిణీ చేశారు. ఇన్ఫెక్షన్లు ఉన్న వారికి చుక్కల మందుతో పాటు ఏ,డి, బి కాంప్లెక్స్ మాత్రలు పంపిణీ చేస్తున్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

## మోదీ ఇంటిపేరుపై ఖుష్బూ చేసిన పాత ట్వీట్ వైరల్

(మొదటిపేజీ తరువాయి)

'మోదీ' పేరుతో ఆమె చేసిన పాత ట్వీట్ ఈరోజు వైరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీపై సర్వత్రా దాడిని ప్రారంభించిన బీజేపీ నాయకురాలు ఖుష్బూ స్పందించారు. ప్రతిపక్ష పార్టీ ఎంత నిరాశకు లోనవుతోందో దీనివల్ల బయటపడిందని ఆమె అన్నారు.వారు (కాంగ్రెస్ పార్టీ) ఎంత నిరాశలో ఉన్నారో చూపడమే కాకుండా, వారు లేవనెత్తుతున్న సమస్యపై వారి అజ్ఞానాన్ని ఇది బహిర్గతం చేస్తుంది అని ఆమె అన్నారు. మోడీ ఇంటిపేరును దొంగలుతో సమానం చేయడంపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అనర్హత వేటు వేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఖుష్బూ పాత ట్వీట్ను ఎంచుకుంది. కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ సింగ్ శనివారం ఉదయం ట్విట్టర్ పోస్ట్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీని 'మీ శిష్యులలో ఒకరైనా ఖుష్బు సుంద్ప కూడా పరువు నష్టం కేసు పెట్టేలా చేస్తారా' అని ప్రశ్నించారు.

తాను తన టైమ్‌లైన్‌లోని ఏ ట్వీట్లను ఎప్పుడూ తొలగించలేదు, ఇప్పుడు అలా చేయనని ఖుష్బూ సుందర్ చెప్పారు. కాంగ్రెస్ నేతలు నన్ను ఎంచుకుని ఏం చేయాలని చూస్తున్నారు? నన్ను రాహుల్ గాంధీతో సమానం చేస్తున్నారా అని ఆమె ప్రశ్నించారు. తాను అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని.. కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్తవ్యాన్ని మాత్రమే నిర్వహించానని ఖుష్బూ చెప్పుకొచ్చారు. 'మోదీ' ఇంటిపేరును అవమానించడంలో తప్పు కనిపించలేదా అని ఆమెను ప్రశ్నించగా.. 'రాహుల్ గాంధీ మోదీలందరినీ దొంగలు అని పిలిచే స్థాయికి దిగజారారు, నేను 'అవినీతి' అనే పదాన్ని మాత్రమే ఉపయోగించానన్నారు.

వారికి దమ్ము ఉంటే తనపై కేసు పెట్టాలని, వారిని చట్టపరంగా ఎదుర్కొంటానని కాంగ్రెస్ నేతలను సవాలు చేస్తున్నానన్నారు. అధికార బీజేపీ తీసుకున్న సానుకూల చర్యలను ఆమె ప్రశంసించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ నచ్చలేదని ఖుష్బూ సుందర్ ఎత్తి చూపారు. ట్రిపుల్ తలాక్ అయినా, ఆర్టికల్ 370 రద్దు అయినా, కొత్త విద్యా విధానం (ఎన్ఈపీ) ప్రారంభించినా ప్రశంసలు కురిపిస్తూ ట్వీట్ చేసినప్పుడు కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసిందని ఆమె అన్నారు.

## మోదీ కళ్లల్లో నాకు భయం కన్పించింది

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నలు వేస్తూనే ఉంటానని తెలిపారు.

**క్షమాపణలు చెప్పే కుటుంబం కాదు..**

''మన దేశ ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని నేను చాలా సార్లు చెప్పాను. అందుకు ఉదాహరణలు ఇప్పుడు మనం చూస్తున్నాం. అదానీ వ్యవహారంపై ప్రశ్నించినందుకు నాకేం జరిగిందో ప్రజలంతా చూశారు. సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. నా ప్రసంగాన్ని తొలగించారు. బ్రిటన్లో నేను అనని మాటలను అన్నట్లు చూపించారు. సాక్షాత్తు కేంద్రమంత్రే పార్లమెంట్లో అసత్యాలు వల్లించారు. ఇప్పుడు నాపై అనర్హత వేటు వేశారు. అయినా నేను ప్రశ్నించడం ఆపను. ఈ దేశం నాకు ప్రేమ, ఆప్యాయత అన్నీ ఇచ్చింది. అందుకే ఈ దేశ ప్రజల కోసం నేనేమైనా చేయడానికి వెనుకాడను. నిజం మాట్లాడటం తప్ప నాకు మరో మార్గం లేదు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వెనకడుగు వేసేదే లేదు. నా పేరు సావర్కర్ కాదు.. గాంధీ..! క్షమాపణలు చెప్పే కుటుంబం కాదు నాది'' అని రాహుల్ స్పష్టం చేశారు.

**అదానీకి మోదీ మద్దతు ఎందుకు..?**

''అదానీ వ్యవహారంపై నేను స్పీకర్‌కు అన్ని ఆధారాలతో రెండు లేఖలు రాశాను. అయినా సమాధానం రాలేదు. దీని గురించి స్పీకర్ ఛాంబర్కు వెళ్లి మరీ అడిగాను. ఆయన ఓ నవ్వు నవ్వి.. తానేం చేయలేనని చెప్పి.. ఛాయ్కు ఆహ్వానించారు. అదానీ, మోదీకి చాలా ఏళ్లుగా స్నేహబంధం ఉంది. గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పటి నుంచే వారి మధ్య విడదీయరాని సంబంధాలున్నాయి. అదానీ డొల్ల కంపెనీల్లో రూ.20వేల కోట్లు పెట్టుబడి పెట్టిందెవరు? అందులో కొన్ని రక్షణ రంగానికి చెందినవి కూడా ఉన్నాయి. వాటిపై రక్షణ శాఖ ఎందుకు అభ్యంతరం చెప్పలేదు. అత్యంత అవినీతి వ్యక్తికి ప్రధాని ఎందుకు మద్దతుగా నిలుస్తున్నారు. దీనికి మోదీ సమాధానం చెపాల్సిందే. అదానీ వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు భాజపా అనర్హత పేరుతో నాటకాలాడుతోంది'' అని రాహుల్ దుయ్యబట్టారు.

**మోదీ కళ్లల్లో భయం చూశా..**

''ఈ రోజు దేశమంటే అదానీ.. అదానీ అంటే దేశంలా తయారుచేశారు. అదానీపై నా ప్రసంగాన్ని చూసి మోదీ ఆ రోజు భయపడ్డారు. ఆయన కళ్లల్లో ఆ భయాన్ని చూశాను. తర్వాత నేను లోక్సభలో మరోసారి ప్రసంగిస్తే ఇంకెన్ని నిజాలు బయటపెడుతానేమో అని ఆందోళన చెందారు. అందుకే ఇలాంటి కుట్రలకు పాల్పడ్డారు. ఓబీసీ అని, దేశ వ్యతిరేకి అంటూ అసలు అంశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు'' అని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం దేశంలో ప్రతిపక్షాలకు వ్యవస్థల మద్దతు లేదని రాహుల్ అన్నారు. కేవలం ప్రజల మద్దతుతోనే విపక్షాలు పోరాటం చేస్తున్నాయన్నారు. అనర్హత విషయంలో తనకు అండగా నిలిచిన విపక్షాలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మోదీ ఇంటిపేరుపై వ్యాఖ్యల కేసులో జైలు శిక్ష గురించి విలేకరులు రాహుల్ను ప్రశ్నించగా.. సమాధానం చెప్పేందుకు ఆయన నిరాకరించారు. న్యాయపరమైన విషయాలు చాలా సున్నితమైనవని, వాటిపై తాను స్పందించాలనుకోవడం లేదంటూ సమాధానం దాటవేశారు.

## 5జీలో జియో దూకుడు..

న్యూఢిల్లీ, మార్చి 25: టెలికం రంగంలో సత్తా చాటుతూ వస్తున్న రిలయన్స్ జియో.. ఇప్పుడు 5జీ నెట్వర్క్‌లోనూ దూకుడు చూపిస్తోంది.. 5జీ నెట్వర్క్‌ని విస్తరించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది టవర్లను ఏర్పాటు చేయనున్న ప్లాన్‌లో జియో ఉంది.. మార్చి 21న భారతదేశంలోని 41 కొత్త నగరాల్లో తన హై స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్ జియో ట్రూ 5జీ సేవలను ప్రారంభించింది జియో.. ఇక, అక్కడ నుంచి క్రమంగా సిటీలు, టౌన్లకు విస్తరిస్తూ వస్తుంది.. అత్యంత వేగవంతమైన మరియు విశాలమైన 5ఎ నెట్వర్క్ను ఏర్పాటు చేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సుమారు లక్ష టెలికాం టవర్లను ఏర్పాటు చేసింది. ఈ విషయంలో జియో.. ఎయిర్టెల్ను వెనక్కి నెట్టింది. దేశంలో 5ఎ టెలికాం టవర్లను ఏర్పాటు చేయడంలో భారతీ ఎయిర్టెల్ రెండవ స్థానంలో ఉంది. టెలికాం డిపార్ట్మెంట్ నుండి వచ్చిన తాజా డేటా ప్రకారం, టెలికాం టవర్ల ఏర్పాటులో రెండవ స్థానంలో ఉన్న కంపెనీ ఎయిర్టెల్ కంటే జియో దాదాపు ఐదు రెట్లు ముందు ఉన్నట్టు పేర్కొంది. భారతి ఎయిర్టెల్ మొత్తం 22,219 బీటీఎస్లను ఇన్స్టాల్ చేసింది. గురువారం నాటికి, జియో ప్రతి బేస్ స్టేషన్కు మూడు సెల్ యూనిట్లను కలిగి ఉండగా, ఎయిర్టెల్ రెండు సెల్ యూనిట్లను కలిగి ఉంది. ఎక్కువ టవర్లు మరియు సెల్ యూనిట్లు ఉన్నందున, ఇంటర్నెట్ వేగం ఎక్కువగా ఉంటుంది.. ఇక, ఫిబ్రవరి 28న విడుదల చేసిన నివేదిక ప్రకారం, జియో యొక్క ఇంటర్నెట్ యొక్క గరిష్ట వేగం సెకనుకు 506 మెగాబైట్లు (ఋఖీ)తో అగ్రస్థానంలో ఉండగా.. ఎయిర్టెల్ 268 ఋఖీ వేగంతో రెండవ స్థానంలో నిలిచింది. అంతకుముందు, మార్చి 21న రిలయన్స్ జియో తన హై స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్ జియో ట్రూ 5ఎని భారతదేశంలోని 41 కొత్త నగరాల్లో విడుదల చేసింది. ఈ కొత్త నగరాల చేరిక తర్వాత, జియో ట్రూ 5ఎ నెట్వర్క్ ఇప్పుడు దేశంలోని 406 నగరాలకు చేరుకుంది. దేశంలోని 400 కంటే ఎక్కువ నగరాల్లో 5ఎ నెట్వర్క్ను ప్రారంభించిన మొదటి కంపెనీగా నిలిచింది జియో. ఈ విషయంలో మిగతా టెలికాం కంపెనీలు చాలా వెనుకబడి ఉన్నాయని కంపెనీ పేర్కొంది.

## బెంగళూరులో కొత్త మెట్రో లైన్‌ను ప్రారంభించిన ప్రధాని

బెంగళూరు, మార్చి 25: కర్ణాటక రాజధాని నగరం బెంగళూరులో కొత్త మెట్రో లైన్ను ప్రధాని మోదీ ప్రారంభించారు. రూ.4,249 కోట్ల వ్యయంతో నిర్మించిన 13.71 కి.మీ మేరకు వైట్‌ఫ్లీడ్ (కడుగోడి) నుంచి కృష్ణరాజపురం మెట్రో లైన్ను 12 స్టేషన్లతో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రధాని మోదీ మెట్రోలో ప్రయాణించి, బెంగళూరు మెట్రో రైలు సిబ్బంది, మెట్రో నిర్మాణ కార్మికులు, విద్యార్థులతో సహా వివిధ వర్గాల ప్రజలతో సంభాషించారు. ప్రధానమంత్రి టికెట్ కౌంటర్ వరకు నడిచి, ఆపై మెట్రో రైలు ఎక్కేందుకు సాధారణ ప్రయాణీకుడిలాగానే ప్రవేశ ద్వారం గుండా వెళ్లారు. ఆయన వెంట కర్ణాటక గవర్నర్ థావర్చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తదితరులు ఉన్నారు.

ఈ సెక్షన్ బైయప్పనహళ్లి నుంచి వైట్‌ఫీల్డ్ స్టేషన్ వరకు పనిచేసే తూర్పు-పశ్చిమ కారిడార్ (పర్పుల్ లైన్)కి తూర్పు పొడిగింపు అని అధికారులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న 15.81 కి.మీ పొడిగింపులో కేఆర్ పురం నుండి వైట్ఫీల్ వరకు 13.71 కి.మీ సెక్షన్ను శనివారం ప్రారంభించారు. ఈ మార్గంలో ప్రయాణ సమయాన్ని 40 శాతం తగ్గించి, రహదారి ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. బెంగళూరు మెట్రో కొత్త లైన్ టెక్ పార్కులు, ఎగుమతి ప్రమోషన్ ఇండస్ట్రియల్ ఏరియాలు, మాల్స్, హాస్పిటల్స్, అనేక ఫార్చ్యూన్ 500 కంపెనీలలో పనిచేస్తున్న ఐదు లక్షల నుంచి ఆరు లక్షల మంది బెంగళూరు ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుంది.బీఈఎంఎల్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేయబడిన ఆరు కోచ్ల ఐదు రైళ్లను ఈ మార్గంలో నడుపుతామని, మరిన్ని రైళ్లను బ్యాకప్గా ఉంచుతామని అధికారులు తెలిపారు.

## రాహుల్‌పై అనర్హత వేళ.. సుప్రీంలో కీలక పిటిషన్

(మొదటిపేజీ తరువాయి)

వేశారు.ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8(3) కింద.. దోషిగా తేలిన ప్రజాప్రతినిధిని ఆటోమేటిక్‌గా అనర్హుడిగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషనర్ ఆరోపించారు. సంబంధిత సభ్యునిపై ఉన్న నేరాల స్వభావం, తీవ్రతతో సంబంధం లేకుండానే ఆయనపై అనర్హతను అమలు చేయడం రాజ్యాంగంలోని 14వ అధికరణను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమైన 'ఆటోమేటిక్' అనర్హత పై తగిన ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. రాహుల్‌పై అనర్హత వేటు పడిన మరుసటి రోజే సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ దాఖలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు దోషిగా తేలిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేసే ముందు మూడు నెలల సమయం ఇచ్చేవారు. ఆలోపు పై కోర్టులలో అప్పీలు చేసుకోవచ్చు. న్యాయపరమైన అవకాశాలన్నీ వినియోగించుకునే వరకు వారిపై వేటు పడేది కాదు. అయితే ఈ నిబంధనపై గతంలో సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. న్యాయస్థానం దాన్ని కొట్టేసింది. ప్రజాప్రతినిధులు దోషులుగా తేలిన వెంటనే అనర్హులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టం – 1951లో సవరణలు చేశారు. ఆ సవరణల ప్రకారమే తాజాగా రాహుల్‌పై అనర్హత వేటు పడింది.

## 'చైనాను అభినందిస్తున్నా..!'

(మొదటిపేజీ తరువాయి)

క్రమంలోనే కెనడా పార్లమెంట్‌ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఇందులో భాగంగా కెనడా వలస విధానాలపై మాట్లాడుతూ.. పొరపాటున చైనాను మెచ్చుకున్నారు. 'వలసల విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తున్నందుకు.. చైనాను అభినందిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. వెంటనే, జరిగిన పొరపాటుకు నాలుక కర్చుకున్న బైడెన్.. 'క్షమించండి.. కెనడాను అభినందిస్తున్నా' అని అన్నారు. దీంతో పార్లమెంటు సభ్యులు ఒక్కసారిగా నవ్వారు. తన పొరపాటును సరిదిద్దుకుని.. 'చైనా గురించి నేనేం ఆలోచిస్తున్నానో మీరు చెప్పగలరు. ఇంకా ఈ విషయంలో వెల్లడల్చుకోలేదు' అంటూ బైడెన్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. దక్షిణ అమెరికా దేశాల నుంచి ఏటా 15 వేల మంది వలసదారులను అనుమతించేందుకు కెనడా ఇటీవల ముందుకొచ్చింది. ఈ విషయంలో కెనడాను ప్రశంసించే క్రమంలో ఈ పొరపాటు దొర్లింది. అయితే, 'అమెరికాకు ఎంత ఇబ్బందికర పరిస్థితి ఇది' అని బైడెన్ వ్యాఖ్యపై డొనాల్డ్ ట్రంప్ తనయుడు ఎరిక్ ట్రంప్ స్పందించారు. ఆయన మనస్సులో చైనా ఉందంటూ అమెరికా చట్టసభ్యుడు బైరాన్ డొనాలడ్స్ ట్వీట్ చేశాడు. అంతకుముందు జోబైడెన్, కెనడా అధ్యక్షుడు జస్టిన్ ట్రూడో కలిసి.. 'అంతర్జాతీయ వ్యవస్థకు చైనా ఓ దీర్ఘకాలిక సవాలుగా మారింది' అని ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే

(మొదటిపేజీ తరువాయి)

గాంధీకి 30 రోజుల సమయం ఉన్నప్పటికీ, లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం నిరంకుశ చర్య అని షర్మిల విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అధికారపక్షం ఎంత ముఖ్యమో, ప్రతిపక్షం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. బీజేపీ చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చేలా ఉన్నాయని, ప్రతిపక్షాలపై అణచివేత తగదని వివరించారు. రాజకీయ వైరుధ్యాల కంటే రాజ్యాంగ విలువలు గొప్పవని, పార్టీలకు అతీతంగా ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాల్సిన అవసరం ఉందని షర్మిల అభిప్రాయపడ్డారు. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్నా, రాసుకున్న రాజ్యాంగం అమలు కావాలన్నా ఈ నిరంకుశ నిర్ణయాన్ని ముక్తకంఠంతో ఖండించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని పిలుపునిచ్చారు.

## కరోనాపై కేంద్రం హై అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాలతో కేంద్ర ఆరోగ్య శాఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకలో భారీగా కేసులు వెలుగు చూస్తున్నాయి. దీంతో రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది.ఈ మేరకు శనివారం కేంద్ర ఆరోగ్య శాఖ, ఐసీఎంఆర్ సంయుక్తంగా అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేశాయి. వైద్య సామాగ్రి, ఆక్సిజన్, ఔషధాల లభ్యతను అంచనా వేసేందుకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు ఈ డ్రిల్స్‌లో పాల్గొనాలని పేర్కొన్నాయి. ఈ మాక్ డ్రిల్స్‌కు సంబంధించిన అన్ని వివరాలు మార్చి 27న జరిగే వర్చువల్ సమావేశం ద్వారా రాష్ట్రాలకు వివరించనున్నట్లు తెలిపాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా పరీక్షల సంఖ్య భారీగా పడిపోయిందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం చూసుకుంటే చాలా తక్కువగా ఉందని ఆ మార్గదర్శకాల్లో కేంద్రం పేర్కొంది. అన్ని రాష్ట్రాల్లో పరీక్షల సంఖ్యను పెంచాలని, కొవిడ్ హాట్‌స్పాట్లను గుర్తించి, వైరస్‌ను కట్టడి చేసేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. దీనిని ప్రస్తావిస్తూ.. 'కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరి మధ్య నుంచి ఈ పరిస్థితి కనిపిస్తోంది' అని ఆ మార్గదర్శకాల్లో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తమిళనాడులో క్రియాశీలక కేసులు ఎక్కువగా కనిపిస్తున్నట్లు చెప్పారు. వ్యాక్సినేషన్ వల్ల ఆసుపత్రిలో చేరికలు, మరణాలు స్వల్పంగానే ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో కేసులు పెరుగుదలను అరికట్టేందుకు అప్రమత్తతతో ఉండటం అవసరమన్నారు. ఈ కొవిడ్,ఇన్‌ఫ్లుయెంజా దాదాపు ఒకే లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. రద్దీ ప్రాంతాలకు దూరంగా ఉండడం, మాస్కులు ధరించడం, గాలివెలుతురు సరిగా ఉండేలా చూసుకోవడం వంటి చర్యల ద్వారా వీటి వ్యాప్తిని నిరోధించవచ్చని చెప్పారు.

**24 గంటల్లో 1590 కొత్త కేసులు**

గడిచిన 24 గంటల కరోనా కేసుల సంఖ్యను శనివారం ఉదయం కేంద్రం వెల్లడించింది. కొత్తగా 1,590 కేసులు వెలుగుచూశాయని తెలిపింది. 146 రోజుల్లో ఇదే అత్యధికమని తెలిపింది. క్రియాశీలక కేసులు 8,601కు చేరాయి.

## బండి సంజయ్‌కు మరోసారి సిట్ నోటీసులు

హైదరాబాద్, మార్చి 25 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో ఆరోపణలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు సిట్ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 26న సిట్ ఎదుట హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. ఇదివరకే సిట్ అధికారులు బండి సంజయ్కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే.. పార్లమెంటు సమావేశాలు ఉన్నందున ఈ నెల 24న రాలేనని ఆయన సిట్ అధికారులకు లేఖ రాశారు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చారు.

## ఎల్బీ నగర్ చౌరస్తాకు శ్రీకాంతాచారి పేరు

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఎల్బీ నగర్ ఆర్‌హెచ్‌ఎస్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఎస్ఆర్డీపీ కింద ఎల్బీ నగర్ నియోజకవర్గంలో మొత్తం 12 పనులను రూ. 650 కోట్లతో చేపట్టామని కేటీఆర్ తెలిపారు. ఈ ఫ్లై ఓవర్ 9వ ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఇంకా మూడు ప్రాజెక్టులు మిగిలి ఉన్నాయి.. బైరామల్గూడలో సెకండ్ లెవల్ ఫ్లై ఓవర్, రెండు లూప్లను సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తాం. ఈ పనులను పూర్తి చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**నాగోల్ నుంచి ఎల్బీనగర్‌కు మెట్రోను తీసుకొస్తాం..**

ఎల్బీ నగర్ చౌరస్తా దాటాలంటే గతంలో 15 నుంచి 20 నిమిషాల సమయం పట్టేదని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పుడు ఫ్లై ఓవర్లు, అండర్ పాస్లు అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ ఇబ్బంది లేదు. ఈ ఫ్లై ఓవర్లు మాత్రమే కాదు.. ప్రజా రవాణా మెరుగుపడల్సిన అవసరం ఉంది. మళ్లీ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే. తప్పకుండా నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రోను తీసుకువస్తాం. హయత్నగర్‌కు కూడా విస్తరిస్తాం. ఈ నెలఖారు వరకు పట్టాలు అందించి, ఆ బాధ నుంచి విముక్తి చేస్తాం. మిగిలిన కాలనీల వారికి కూడా న్యాయం చేస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## బీజేపీ నేతలు శాశ్వత నిరుద్యోగులుగా మిగిలిపోతారు

(మొదటిపేజీ తరువాయి)

చేశారని మండిపడ్డారు. ముందు దేశంలో ఉద్యోగాలు భర్తీ చేయమని మోదీకి చెప్పి బీజేపీ నేతలు ఇక్కడ ధర్నాలు చేయాలి.. అపుడు బీజేపీ నేతలకు ఉద్యోగాలు ఇచ్చేది తెలంగాణ ప్రజలు ఆలోచిస్తారు అని పేర్కొన్నారు.

**నిరుద్యోగులకు నష్టం జరగనివ్వం..**

నిరుద్యోగులకు నష్టం జరగనివ్వమని మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ నేతలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగేవి కుంభకోణాలు.. తెలంగాణలో మాత్రం స్కీమ్స్ అమలవుతున్నాయి. వ్యాపం స్కాంలో మధ్యప్రదేశ్లో సాక్షులను చంపిన నీచులు బీజేపీ నేతలు అని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలన్నీ కలిపినా తెలంగాణ అన్ని ఉద్యోగాలు ఇవ్వలేదు. బండి సంజయ్‌కు ఛాలెంజ్ చేస్తున్నా.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ కన్నా ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చినట్టు నిరూపించగలరా..? అని జగదీశ్ రెడ్డి సవాల్ చేశారు.

**కేటీఆర్ మీద ఈర్ష్యతోనే బీజేపీ నేతలు తప్పుడు ఆరోపణలు**

కేటీఆర్ గురించి మాట్లాడే స్థాయి రాష్ట్ర బీజేపీ నేతలకు లేదు అని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల ఐటీ మంత్రుల పేర్లు బీజేపీ నేతలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. కానీ తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్‌ను ప్రపంచం మొత్తం గుర్తిస్తుందన్నారు. ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్ది అని స్పష్టం చేశారు. కేటీఆర్ మీద ఈర్ష్యతోనే బీజేపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**దమ్ముంటే సిట్‌కు ఆధారాలు సమర్పించండి..**

పేపర్ లీకేజీకి సంబంధించి కేటీఆర్పై ఆరోపణలు చేయడం సరికాదు.. దమ్ముంటే సిట్‌కు బీజేపీ నేతలు ఆధారాలు సమర్పించాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. సిట్ ముందు హాజరయ్యేందుకు బండి సంజయ్ ఎందుకు వెనుకంజ వేస్తున్నారు. బీజేపీ నేతలను మాటలను నిరుద్యోగులు నమ్మరు అని పేర్కొన్నారు. దోషులు ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.

## నిజంగా కవిత తప్పుచేసి ఉంటే దేనికైనా సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

గాంధీ పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లభిస్తోందని రాహుల్ గాంధీపై కుట్రకు తెర లేపారని ఆయన అన్నారు. కవిత లిక్కర్ కేస్ నేను సీపీఎం పార్టీగా ఖండిస్తున్నామన్నారు. నిజంగా కవిత తప్పుచేసి ఉంటే దేనికైనా సిద్ధమని ఆయన అన్నారు. బీజేపీని ఓడించడానికి సీపీఎం పార్టీ ఎవరితోనైనా కలిసి పనిచేయడానికి సిద్ధమని ఆయన అన్నారు. మునుగోడు గెలుపు కమ్యూనిస్టుల వల్లనే సాధ్యమైందని, సీపీఎం పార్టీ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## పేపర్ లీకేజీకి మంత్రి కేటీఆర్ నిర్వాకమే కారణం

(మొదటిపేజీ తరువాయి)

లీక్ అవ్వటం సర్వసాధారణమే అన్న బీఆర్ఎస్ మంత్రికి నోటీసు ఎందుకు ఇవ్వడం లేదని సంజయ్ ప్రశ్నించారు. 10 ఉమ్మడి జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్.. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఉద్యమాన్ని ఇంకా ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. తప్పకుండా కేటీఆర్ రాజీనామా చేయాలని... 30లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. పరీక్షలు రాసి నష్టపోయిన యువతకు రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష భృతి ఇవ్వాల్సిందేనన్నారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్ విఠల్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ వేస్తామని చెప్పారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు 10 ఉమ్మడి జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్ను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి గడీలు బద్దలయ్యే విధంగా రాష్ట్రంలో నిరుద్యోగ మార్చ్‌ను చేపడతామని బండి సంజయ్ ప్రకటించారు.

## నూతన కలెక్టరేట్ భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



సూర్యాపేట, మార్చి 25, మనం ప్రతినిధి: నూతన కలెక్టరేట్ భవనాన్ని కలెక్టర్ వెంకట్రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మే నెల చివరి నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ భవనంలోని అన్ని గదులను, పనితీరును పరిశీలించారు. ఆయనతో రోడ్లు భవనాల శాఖ డీఈ మహిపాల్‌రెడ్డి, జేఈ యుగేంధర్, ఇంజనీర్ కిషోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ, మార్చి 25, మనం న్యూస్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మే శాఖ మంత్రి మహమూద్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం మంత్రి జిల్లా కు వచ్చిన సందర్భంగా పోలీస్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంత్రి ని కలిసి పూల బొకే ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకొని వెళ్లాలని సూచించారు.

## రక్తహీనతపై అవగాహన పెంపొందించుకోవాలి

**- కరీంనగర్ కలెక్టర్ కర్ణన్**



తిమ్మాపూర్, మార్చి 25 (మనం న్యూస్): రక్తహీనత వల్ల కలిగే ఆనారోగ్య సమస్యల గురుంచి ప్రతి మహిళా అవహగాన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ తెలిపారు. పోషన్ అభియాన్ లోభాగంగా శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి కళాశాలలో జనాందోళన్ క్యాంపైన్ లో విద్యార్థినుల కోసం అనీమియా రక్త పరీక్షా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు తీసుకునే ఆహారం, రోజు వారి అలవాట్లతో పాటు మిమ్మల్ని నిరాశప రుస్తూ , మీలోని ఏకాగ్రతను దెబ్బతీసే రక్త హీనతను గురించి అవగాహ నను పెంపొందించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 2 లక్షల 30 వేల మందికి అనీమియా పరీక్షలను నిర్వహించడం జరిగిందని, రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరు ఐరన్, మిల్లెట్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సమస్య తీవ్రతను బట్టి డాక్టర్ ను సంప్రదించి మందులను వాడాలని పేర్కొన్నారు. రక్తహీనత కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతర మహిళలకు అవగాహనా కల్పించాలని కోరారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబితా కుమారి, తహసీల్దార్ కనకయ్య, వైద్యాధికారులు, సిడిపిఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం..

**అధికారులు, ప్రజాప్రతినిథుల సమిష్టి కృషి...**

**ప్రభుత్వ కార్యక్రమాల అమలులో పెద్దపల్లి జిల్లా అగ్రగామి**

**రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



పెద్దపల్లి, మార్చి 25 (మనం ప్రతినిధి): గ్రామీణ అభివృద్ధిలో తెలం గాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుం దని, మన రాష్ట్రంలోని గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి జరిగి తెలంగాణకు జాతీయ అవార్డులు వస్తున్నాయని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ సతత్ పంచాయతీ వికాస్ పురస్కారం క్రింద 9అంశాలలో ఎంపికైన పంచాయతీలకు జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలతో కలిసి శనివారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిథులు సమిష్టిగా కృషి పలితంతోనే విజయవంతం చేశారని, దీని వలన రాష్ట్రంలోని పల్లె స్వరూపం పూర్తిగా మారిపోయిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో 20ఉత్తమ గ్రామ పంచాయతీలను ప్రకటిస్తే అందులో 19గ్రామ పంచా యతీలు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కావడం గర్వకారణమ న్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే వంద శాతం గ్రామాలు ఓడిఎఫ్ గాప్రకటించబడ్డాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలు రాష్ట్రంలోనే టాప్ 3లో ఉంటున్నాయని, దీనికి ప్రధాన కారణం ప్రజాప్రతినిథులు, అధికారులు సమన్వయంతో చిత్తశు ద్దితో పనిచేయడమేనని మంత్రి సూచించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 9అంశా లలో జిల్లా స్థాయిలో జాతీయ అవార్డులు సాధించిన గ్రామాలను స్ఫూర్తిగా తీసుకొని అన్ని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచించిన 9అంశాలకు గాను ప్రతి అంశంలో టప్ 3గా నిలిచిన మూడు గ్రామాలను ఎంపిక చేసి, 27జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కమీషన్ సభ్యురాలు కటారి రేవతిరావు,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా ప్రజాపరిషత్ వైస్ చైర్మన్ రేణుక, ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, జడ్పీటీసీలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిథులు పాల్గొన్నారు.

### 'మన ఊరు- మనబడి' పనులకు

# నిధుల కొరత లేదు..

- మంజూరైన పనులన్నింటినీ జూన్ నెలలోగా పూర్తి చేయాలి
- వికారాబాద్ జెడ్పీ సమావేశంలో విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఆదేశం
- పాల్గొన్న జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి







వికారాబాద్, మార్చి 25 ,మనం ప్రతినిధి: 'మన ఊరు- మనబడి' కింద చేపట్టిన పనులను జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సూచిం చారు. శనివారం మద్గుల్ చిటంపల్లి లోని డిపిఆర్సి భవన్ లో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ పి.సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు -' కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తిచేసి పాఠశాల ప్రారంభోత్స వానికి అల్లా వాడుకలోకి తీసుకురావాలని మంత్రి తెలిపారు. 'మన ఊరు- మనబడి' పనులు చేపట్టేందుకు నిధులకు ఎలాంటి కొరత లేదని, ప్రజా ప్రతినిధులు ప్రత్యేకమైన చొరవ తీసుకుని పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో దారిద్ర రేఖకు దిగువనున్న కుటుంబాలకు సంబంధి ంచిన పేద పిల్లలే ఎక్కువగా ఉంటారు కాబట్టి వారందరికీ సేవ చేసే అదృష్టం మనకు ఉందని ఆమె గుర్తు చేశారు. మన ఊరు మన బడి కింద చేపడుతున్న పనులను శాసనసభ్యులు, ఎంపీ పీలు, జడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతితుల తోపాటు అధికారులు పాఠశాలలను సందర్శించి పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని మంత్రి సూచించారు. 'మన ఊరు- మనబడి' కింద పనులు చేపట్టే విషయంలో నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజాప్రతి నిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా దీనిపై సమావేశం ఏర్పాటు చేసుకొని పంచాయతీరాజ్ శాఖ అధికారుల చేత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న దృశ్య ప్రత్యేక తరగతుల నిర్వహించడం జరుగు తుందని , ప్రజా ప్రతినిధులు , అధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. జీ.వో. నెంబర్ 58, 59 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం స్థలా లను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పిం చడం జరిగిందని ఇట్టి విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. వికారా బాద్ జెడ్పి చైర్పర్సన్ పి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుండి వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ఆ గ్రామాల అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఎంపీ రికార్డులను సరియైన సమ యంలో



అందించకపోవడం వల్ల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందని ఆమె సూచిస్తూ .. సకాలంలో ఎంపీ రికార్డుల సమర్పించాలన్నారు. గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టిలను క్లోరినేషన్ చేసి నీటిని అందుబాటులోకి తేవాలని ఆమె తెలిపారు. త్రాగునీటి కోసం ఇబ్బంది ఉన్న గ్రామాలకు అత్యవసర దృశ్య బోర్డర్ మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికీ ఎక్కడైనా గ్రామా లకు బోర్లు అవసరం ఉన్నట్లు సూచిస్తే మంజూరు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. జిల్లాలో నూనె గింజల సాగుకు, తేనేటీగల పెంపకానికి రైతులను ప్రోత్సహించే దిశగా పనిచేయాలని సంబంధిత అధికారులకు చైర్పర్సన్ సూచించారు. మన జిల్లా నగరానికి అతి సమీపంలో ఉన్నందున సేంద్రియ ఎరువుల చేత పండించిన పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందని ఈ దిశగా రైతులకు ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షల జరుగుతున్న సందర్భంగా మంచి ఫలితాలు వచ్చేలా రాష్ట్రంలో జిల్లా మంచి స్థాయిలో ఉండేలా విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. వయోజన విద్య పై అవగాహన కల్పిస్తూ మహిళలకు, రైతులకు అక్షర జ్ఞానం కల్పించేందుకు కృషి చేయాలన్నారు. పల్లె దవఖానాలు , బస్తీ దవఖానాల సేవలకు మంచి పేరు వస్తుందని అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమం కూడా అందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆమె అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల అభివృద్ధికి అందించడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలన్నీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేసినప్పుడే విజయవంతం దిశగా వెళ్తామని అన్నారు. హరితహారం కార్యక్రమంలో నాటిన అవెన్యూ ప్లాంటేషన్ గడ్డిని తగుల పెట్టడంతో పెద్ద మొత్తంలో నష్టపోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు మండల స్థాయిలో సమావే శాలు ఏర్పాటు చేసి హరితహారం లో నాటిన మొక్క లను సంరక్షించుకునే దిశగా కృషి చేయవలసిన అవస రం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. నర్సరీలో పెంచే మొక్కలు మూడు నాలుగు సంవత్సరాల కునికి వచ్చే విధంగా మొక్కలను పెంచాలని కలెక్టర్ సూచించారు. సర్వసభ్య సమా వేశంలో వికారా బాద్, పరిగి శాసనస భ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్,కొప్పుల మహేశ్వర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి లతోపాటు జడ్పిటిసిలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సిపిఆర్ తో నిండు ప్రాణాన్ని కాపాడుకునేందుకు అందరూ ప్రతిస్పందించాలి

పలు ప్రాంతాల్లో ఇటీవల వయస్సుతో నిమిత్తం లేకుండా చాలా మంది గుండెపోటుతో చనిపోతున్నారని, వారికి సకాలంలో సిపిఆర్ నిర్వహించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోశనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్సీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని మంత్రి సబిత ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలకు ఆదేశాలు ఇచ్చారని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్నవారిని సిపిఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీవనశైలి ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా ఆకస్మిక గుండెపోట్లు (కార్డియాక్ అరెస్టులు) పెరిగాయని, గుండెపోటుకు గురైన వారికి వెంటనే కార్డియో పల్మనరీ రియాసిస్ట్ (సిపిఆర్) చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్న వయసు వారికి కూడా గుండెపోటు వస్తున్నాయని, గుండెపోటు



వచ్చిన వారికి వైద్యుని కొరకు వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏది లేదని, మన చుట్టుప్రక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్ కు సమాచార మిస్తూ, వాహనం వచ్చే పది నిముషాల వరకు సిపిఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు జీవితాన్నీ, కుటుంబాన్ని కాపాడగలిగిన వారమవుతామని అన్నారు. గుండె పోటు వచ్చిన వ్యక్తికి తక్షణ ప్రథమ చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడొచ్చని సిపిఆర్ పై అవగాహన ఉండడం ద్వారా మానవతా దృక్పథంతో సకాలంలో స్పందించి సిపిఆర్ నిర్వహించి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఆ దిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వాసుపత్రులల్లో పుట్టబోయే బిడ్డను నుండి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నదని అన్నారు. ఆరోగ్యమే మాహాభాగ్యం అంటే సమాజానికి ఆరోగ్యక రమైన మానవ వనరులను అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నదని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సర్వసభ్య సమావేశాల ద్వారా, అంగన్ వాడిల ద్వారా, మహిళా సమాఖ్య సంఘాల ద్వారా ప్రజలకు సీపీఆర్ పై అవగాహన కల్పించాలని అన్నారు. కరోనా కాలంలో ముందున్న ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు శిక్షణ ద్వారా సత్ఫలితాలు వస్తాయ న్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రచారంతో సిపిఆర్ అంటే ప్రజలలో చాలా మందికి అవగాహన వచ్చిందని, కానీ ఎలా చేయాలో తెలియదని ఆకస్మికం గా కుప్పకూలిన వ్యక్తిని పలకరించి, నాడి, ఊపిరి తీసుకుంటున్నారో పరిశీలించాలని, గుండె పోటు అని నిర్ధారణకు వచ్చిన వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్



చేస్తూ ఒక నిముషంలో 100 నుండి 120 సార్లు గుండెపై రెండు చేతులతో పుష్ అప్ చేస్తూ మధ్య మధ్య ఊపిరి అందిస్తుండాలని, ఇటీవల హైదరాబాద్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని, ఆ స్ఫూర్తితో ఫ్రంట్ లైనర్స్ కు శిక్షణ ఇవ్వడం ద్వారా కొందరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీ బృందాలతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సిపిఆర్ నిర్వహించే ముందు ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా లేదా అని గుర్తించాలని సూచించారు. సిపిఆర్ పద్ధతి పై వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ , మహేశ్వర్ రెడ్డి ,కలెక్టర్ నారాయణ్ రెడ్డి ,అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ , జడ్పీ సిఈఓ జానకి రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్,డీసీసీబీ,డీసీఎంఎస్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు మనోహర్ రెడ్డి , కృష్ణారెడ్డి ,సుశీల్ కుమార్ గౌడ్ , జడ్పీ డిప్యూటి సిఈఓ సుభాషిణి , వైద్యాధికారులు, జిల్లా అధికారులు,జడ్పీటిసి, ఎంపీపీలు, పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శం

- తెలంగాణలో మళ్ళీ బీఆర్ఎస్‌దే అధికారం
- వచ్చే ఎన్నికల్లో ఉత్తమ్ దంపతులకు రాజకీయ సన్యాసం తప్పదు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్





హుజూర్‌నగర్,మార్చి25,మనంన్యూస్: రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్‌లు అన్నారు. హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం శనివారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగింది. ముందుగా పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నుండి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు మోటర్ సైకిల్ పై ర్యాలీగా డప్పుల నృత్యాలతో కళాకారుల ఆటలపాటలతో వ్యవసా య మార్కెట్ కార్యాలయం వరకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్‌లు పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించిన ఆనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాష్ట్ర సమితి దేశంలో కొత్త మార్పుకు స్వీకారం చుట్టిందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు రైతులకు నిరంతర విద్యుత్, రైతుభీమా, రైతుబంధు, మద్దతు ధర, సహకార సంఘాల ద్వారా రుణాలందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. మతం పేరుతో బీజేపీ కులాల పేరుతో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో గెలిచేది మేమే అని వచ్చే ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులకు రాజకీయా సన్యాసం తప్పదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని ఢీకొట్టే సత్తా సీఎం కేసీఆర్‌కే ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో రూ. 3500ల కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులు చేపట్టానని అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేస్తున్నారని ఎన్ని కేసులు వేసిన అభివృద్ధి అగదని నెలరోజుల్లో ప్రధాన రహదారి విస్తరణ పనులు, రింగ్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామ న్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, వైస్ చైర్మన్ రామలింగారెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్‌లు,కౌన్సిలర్లు,బీఆర్ఎస్ ముఖ్యనా యకులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్




పెద్దపల్లి,మార్చి25(మనంప్రతినిధి):పెద్దపల్లి పట్టణంలోని 26వ వార్డులో 13లక్షల60వేల రూపాయలతో (జనరల్ ఫండ్0 అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శనివారం మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిలర్ అమ్రేష్, మున్సిపల్ కమీష నర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ శివ ప్రసాద్, ఎఇ సతీష్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆటోమేషన్ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు

పెద్దపల్లి, మార్చి 25 (మనం ప్రతినిధి): ఆరు నెలల ఆఫీస్ ఆటోమేషన్ కోర్సులలో ప్రవేశాలకు తెలంగాణ టెక్నికల్ బోర్డు ఎస్బీ టెట్ హైదరాబాద్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు శ్రీచైతన్య ఒకేష నల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సొల్లూరి మల్లేశం తెలిపారు. పోస్టల్ ,సిగరేణి, టీఎస్పీస్సీ, విద్యుత్‌శాఖ వంటి సంస్థలలో జరిగే నియామకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. డిగ్రీలో కంప్యూ టర్ సర్టిఫికేట్ లేని వారికి ఈకోర్సు వరమని వివరించారు. ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నం. 7013974928,9440642832గల నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## పెండింగ్ కేసులను తగ్గించేందుకు ప్రాధాన్యతనివ్వాలి

- కరీంనగర్ సీపీఎల్ సుబ్బారాయుడు




కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (మనం న్యూస్): పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ హెచ్ఓ లు పెండింగ్ కేసులు తగ్గించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడు ఆదేశించారు. పెండింగ్ కేసులు పరిమిత సంఖ్యకు లోబడి ఉండాలని చెప్పారు.శనివారంనాడు కరీంనగర్ లోని పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో కమీషనరేట్ లోని ఎస్ హెచ్ఓ లు, కోర్టుడ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నేరాలను ఛేదించడాన్ని సవాల్ గా తీసుకోవడంతోపాటు నియంత్రణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. ప్రతినేర సంఘటనలో నిందితులు శిక్షింపబడేలా అన్నిస్థాయిలకు చెందిన అధికారులు పరస్పర సహకారంతో కృషిచేయాలని చెప్పారు. నిందితులు శిక్షింపబడటం ద్వారా నేరాలు నియంత్రణలోకి రావడంతోపాటు పాతనేరస్థులు జైలుశిక్షలు విధించబడుతాయనే భయంతో నేరాలకు పాల్పడకపోయే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. చిన్నచిన్న నేరసంఘటనలను నియంత్రించేందుకు ఈ-పెట్టికేసులను నమోదు చేయాలని తెలిపారు. ఆకస్మిక వాహనాల తనిఖీలతోపాటు డ్రంకెన్ డ్రైవ్ లను నిర్వహించాలని చెప్పారు. పెండింగ్ లో ఉన్న నాన్ బేలబుల్ వారెంట్లను తగ్గించాలని చెప్పారు. పెండింగ్ వారెంట్ లను అమలుచేయడం ఛాలెంజ్ గా తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ వారెంట్ల అమలుద్వారా కేసుల సంఖ్య తగ్గుతుందని సూచించారు. సమర్థవంతమైన సేవలందించే అన్నిస్థాయిలకు చెందిన పోలీసుల కు ప్రోత్సాహకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. సిసి కెమెరాల ఏర్పాటులో అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. సాంకేతిక కారణాలతో పనిచేయని సిసి కెమెరాలకు మరమ్మతులు చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేసేవారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ఏసిపి పి కాశయ్య, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లులతోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలన బ్రిటిష్ నిరంకుశ పాలనకు నిదర్శనం

- తాళ్ళపల్లి కృష్ణ గౌడ్



గార్ల, మార్చి 25 (మనం న్యూస్): బిజెపి పాలన బ్రిటిష్ నిరంకుశ పాలనకు నిలువెత్తు నిదర్శనంలా సాగుతున్నదని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ గౌడ్ ముల్కనూరు ఎంపిటీసి మాలోత్ వెంకట్ లాల్ లు పేర్కొన్నారు. శనివారంనాడు స్థానిక నెహ్రూ సెంటర్ లో గార్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్స్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వ అనర్హతవేటు వేసిన బిజెపి నరేంద్ర మోడీ పాలనను నిరసిస్తూ భారీ ప్రదర్శన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్ మాజీ ఎంపీపీ ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్ జాతీయ స్రి శక్తి అవార్డ్ గ్రహీత శంషాద్ బేగంలు మాట్లాడుతూ బిజెపి పాలన బ్రిటిష్ ప్రభుత్వం పాలన ను గుర్తు చేస్తుందని దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ వారసులుగా సత్యం అహింస మార్గంలో మోడీ పాలనను దేశ సంపదలను దోచు కుంటున్న ఆదాని నిరబ్ మోడీ లలిత్ మోడీ వాళ్ళను ప్రశ్నిస్తే పార్లమెంట్ సభ్యత్వ రద్దు బిజెపి నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. భారత దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్మిన బిజెపి ప్రభుత్వంను గద్దె దించటం ఖాయమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు జవహర్ లాల్ నెహ్రూ, బాపన పల్లి సుందర్ ,స్థానిక ఎంపీటీసీ పసుపులేటి సుజాత రామారావు, దీకొండ రాము , భీముడు నాయక్ ,నాని గౌడ్, హరి నాయక్, పర్తియ నాయక్, ఎర్ర బద్రు , మహిళా నాయకులు మెరుగు వినోద, యూత్ కాంగ్రెస్ నాయకులు గోసూ నాగేష్ ,భాస్కర్, ఏళ్లంకి సాయి కుమార్ , ఎర్రగడ్డ శ్రీను, గొసు కోటేష్, నగేష్ ,అస్మత్ తదితరులు పాల్గొన్నారు.


# ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతను ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ నేతలు



పెద్దవంగర, మార్చి 25 (మనం న్యూస్): నూతనంగా నియమితులైన ఐసిడిఎస్ సూపర్వైజర్ జలగం సునీత శేఖర్ దంపతులను మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు, శనివారం రోజున మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన జలగం సునీత తొర్రూర్ మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ గా నియమితులైనందున బిఆర్ఎస్ మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారు వెంకన్న, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, వడ్డేకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, మండల వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు కుంచం సమ్మయ్య, యూత్ నాయకులు శివరాత్రి సంపత్ కుమార్, యాసారపు వీరస్వామి తదితరులు ఉన్నారు.

# జిల్లాలో వేరు వేరు విభాగాల్లో మొదటి స్థానాలకు గార్ల, సీతంపేట పంచాయతీల ఎంపిక

- ఎంపీడీఓ రవీందర్



గార్ల, మార్చి 25 (మనం న్యూస్): జాతీయ పంచాయతీ అవార్డులలో మౌలిక సదుపాయాల విభాగంలో గార్ల పంచాయతీ , గుడ్ గవర్నెన్స్ (పిడబ్ల్యూజిజి) విభాగంలో సీతంపేట పంచాయతీ మహబూబాబాద్ జిల్లా స్థాయిలో మొదటి స్థానాలలో ఎన్నికైనట్లు గార్ల ఎంపిడిఓ రవీందర్ శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా స్థాయిలో గార్ల మండలంలోని గార్ల పంచాయతీ ,సీతంపేట గ్రామ పంచాయతీలు మొదటి స్థానాలలో ఎంపిక కావడం పట్ల ఆయా పంచాయతీల సర్పంచ్ లను కార్యదర్శులను ఎంపిడిఓ ప్రశంసించారు. మార్చి 27 జిల్లా కలెక్టర్ శశాంక చేతులమీదుగా ఆయా పంచాయతీల సర్పంచ్ లు కార్యదర్శులు అవార్డులు అందుకోనున్నట్లు ఎంపిడిఓ రవీందర్ తెలిపారు.

# సేవకులకు ఘన సన్మానం

- ఉత్తమ ప్రతినిధులు, ఉత్తమ అధికారులకు అవార్డుల ప్రదానం




కురవి, మార్చి 25 (మనం న్యూస్): నేడు కురవి మండల కేంద్రము మండల పరిషత్ కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు డి ఎస్ రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరవగా యంపిపి శ్రీమతి గుగులోత్ పద్మావతి రవినాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని 27 మంది ఉత్తమ సర్పంచ్ లు, యంపిటిసిలు, ఉత్తమ పంచాయతీ కార్యదర్శులని ఘనంగా సత్కరించి అవార్డులను అందచేశారు.అనంతరం 58,59 జీవో ప్రకారం అర్జీ పెట్టుకున్న వారికి పట్టాలను అందచేశారు₹.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి , బి ఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి గ,రైతు సమన్వయ సమితి కురవి మండల అధ్యక్షులు ముండ్ల రమేష్,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ , సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి , వైస్ ఎంపిపి దొంగలి నర్సయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రాంచంద్రయ్య,బి ఆర్ ఎస్ నాయకులు తోట రమేష్ , అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి నేడు చీకటి రోజు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జటోత్ హమ్యా నాయక్
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తా రోకో
- ప్రశ్నించే గొంతులను నొక్కడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నది



రాయపర్తి, మార్చి 25, మనం న్యూస్ : ప్రజాస్వామ్యానికి నేడు చీకటి రోజని వర్ధన్న పేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జతోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పైన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై అనార్హత వేటు సూరత్ కోర్టు తీర్పుతో లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేసిన పీఎం మోడీ నియంతత్వానికి నిరసనగా రాయపర్తి మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై శనివారం కాంగ్రెస్ శ్రేణులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే గంటల తరబడి నిలిచి పోయాయి ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యానికి పరాకాష్ట అని ఆయన దియబట్టారు ఆయన పాలన అత్యవసర పరిస్థితిని తలపిస్తున్నదని అన్నారు ఈ సంఘటన ఖండించాలన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఆయన చేసిన పాద యాత్రతో ప్రజలపై ఆయనకు విశ్వాసం పెరిగిందని, ఇది చూసిన పీఎం నరేంద్ర మోడీ భయ పడుతున్నాడని వారన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని, బిజెపి కుట్రలను రాజకీయంగా ఎదుర్కోవాలి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. దేశం పురోగమనంలో ఉందా తిరోగమనంలో ఉందో అర్థం కావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టారెడ్డి మచ్చ నిలయ ఉల్లెంగల యాదగిరి, మండల ఎస్సీ అధ్యక్షులు ఇల్లందుల భగవాన్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎండి మహమూద్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టరు కుంట రమేష్ యాదవ్, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, పెర్కవేడు గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు, గారె మధు రమేష్ పాల్గొన్నారు.

## బీజేపీ-ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను

# ఎండగట్టే జనచైతన్య యాత్రల పోస్టర్ ఆవిష్కరణ




- సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి అహల్య

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 25, మనం న్యూస్: సీపీఐ ఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2023 మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా 33 జిల్లాలను కవర్ చేస్తూ మూడు బందాలు 'జనచైతన్య యాత్ర'పేరుతో బస్సుయాత్ర నిర్వహిస్తున్నదని ఈ యాత్ర సందర్భంగా జనగామ చౌరస్తాలో 2023 మార్చ్ 27న నిర్వహించే బహిరంగ సభను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య పిలుపునిచ్చారు. ఘన్పూర్ మండలం ఇప్ప గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఇర్రి అహల్య పాల్గొని మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్ధతివ్వాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మా ర్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ యాత్ర జరుగుగున్నదని పేర్కొన్నారు. బీజేపీ, దానివెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ ప్రమాదకరమైన సిద్ధాంతాలు, ప్రజల మధ్య పెడుతున్న మతచిచ్చు, ఈ దేశాన్ని మధ్య యుగాల నాటి పురాతన సంస్కతికి తీసుకుపోవడానికి చేసే దాని ప్రయ త్నాలను ప్రజల ముందుంచుతామని అన్నారు. సీపీఐ.ఎంకేంద్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో ప్రత్యేకించి ఈ యాత్రను పెద్దఎత్తున జరపాలని నిర్ణయించామని తెలిపారు. జిల్లాలో ప్రజాఉద్యమ అభి లాషులు, అభ్యుదయవాదులు, సామాజిక శక్తుల సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. వారందరూ ఈ యాత్రను బలపరుస్తున్న వాతా వరణంతోపాటు, వారిమద్దతు కూడా లభిస్తున్నదని అన్నారు. 2023 మార్చి 27న జనగామ చౌరస్తా వద్ద సాయంత్రం బహిరంగ సభ ఉంటుందని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ నాయకులు జి కొండల్ రెడ్డి గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు మంద మహేందర్ కుర్ర ఉప్పలయ్య దైద రాములమ్మ పోలాసు పరమేష్ శాఖ కార్యదర్శి వంగపండ్ల సోమయ్య పిట్టల నగేష్ పొగాకు యాదగిరి పోలాసు కిష్టయ్య పిట్టల శీను శాతపురం రవి నీరటి సంపత్ ఎల్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాలు అందుకున్న నర్మెట్ట, హనుమంతపూర్ గ్రామాలు




నర్మెట్ట, మార్చ్ 25, మనం న్యూస్ : జిల్లా స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాలు ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో నర్మెట్ట పంచాయతీ స్వయం సమద్ధి మౌలిక సదుపాయాలు హనుమంతపూర్ గ్రామపంచాయతీ పేదరికం లేని మెరుగైన జీవనోపాధి పంచాయతీ విభాగాలలో ఎంపికైన గ్రామపంచాయతీలకు శనివారం కలెక్టరేట్‌లో పంచాయతీ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్య, జెడ్పి చైర్మన్ పాకాల సంపత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్న నర్మెట్ట సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, హనుమంతపూర్ సర్పంచ్ పగడాల విజయ నర్సయ్య, నర్మెట పంచాయతీ కార్యదర్శి కానుగంటి సుఖేష్, హనుమంతపూర్ పంచాయతీ కార్యదర్శి యాకూబ్, అవార్డు అందుకున్న సర్పంచ్ లను, పంచాయతీ కార్యదర్శులను, నర్మెట ఎంపిపి తేజావత్ గోవర్ధన్, ఎంపిడిఓ ఖాజా మొయినుద్దీన్, జెడ్పి కోఆప్షన్ ఎండి గౌస్ అభినందించారు.

జిల్లా స్థాయి అవార్డు అందుకున్న నర్మెట్ట సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహ కారంతో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషకరమన్నారు నర్మెట్ట గ్రామ ప్రజలకు నా విన్నపము ఏమనగా 70 శాతం మంది ప్రజలు మాత్రమే తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి చెత్త అందిస్తున్నారు 30 శాతం మంది ప్రజలు చెత్తను మరుగు కాలువలలో రోడ్ల పైన వేస్తున్నారు 100 శాతం మంది ప్రజలు చెత్త డాక్టర్ వినియోగించుకొని జాతీయ స్థాయిలో అవార్డు వచ్చే విధంగా సహకరించా లన్నారు. 90 శాతం సిసి రోడ్లు పూర్తి అయినట్లు తెలిపారు నర్మెట్ట గ్రామానికి పంచాయతీ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అభివద్ధినిధుల కింద పది లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.


# ఎదిగే పిల్లల్లో చదువుతో పాటు ఆరోగ్యపరమైన మెళుకువలను తెలిపే శాస్త్రీయ పరిజ్ఞానాన్ని కల్పించాలి

- డాక్టర్ కడియం కావ్య




ఎన్జీఓస్ కాలనీ, మార్చి 24, మనం న్యూస్ : ఎదిగే పిల్లల్లో చదువుతో పాటు ఆరోగ్య పరమైన మెళుకువలను తెలిపే శాస్త్రీయ పరిజ్ఞానాన్ని కల్పించాలని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మెనుస్ట్రువల్ హైజీన్ అంశంలో కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలు ఎదిగే క్రమంలో ఎదురయ్యే ఋతుక్రమ సంబంధితాంశాలను కుటుంబాల్లో నిషిద్ధ విషయాలుగా పరిగణించి పేదరికంలో ఉన్నకుటుంబాలైతే చదువు మాన్పించే వరకూ వెళ్తారని, శాస్త్రీయ అవగాహనను పెంపొందించి ఈ సమస్యను అధిగమించే రీతిలో తాము కషి చేస్తున్నామన్నారు. పరీక్షల సమయంలో బాలికల ఏకాగ్రతపై ఆరోగ్య సమస్యలు ప్రభావం చూపకుండా తగు మెళకువలు పాటించాలని డాక్టర్ కావ్య సూచించారు. సామాజికంగా ఎదురవుతున్న సవాళ్లపట్ల కూడా బాలికలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కావ్య సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పక్షాన జ్యోతి, మాజీ కార్పొరేటర్ కేసిరెడ్డి మాధవి పాల్గొన్నారు.

# చాగంటి రమేష్‌ను పరామర్శించిన కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్



వరంగల్ ఎంజీఎం, మార్చి 25, మనం న్యూస్ : ఇటీవల అనారోగ్యానికి గురై వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్య సేవలు అందుకుంటున్న బిఆర్ఎస్ నేత చాగంటి రమేష్ ను 60 డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో సురేందర్, ఎంజీఎం ఆర్ఎంఓ ఉన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన బొల్లికొండ సర్పంచ్



నెక్కొండ, మార్చి 25, మనం న్యూస్ : వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ను మండలంలోని బొల్లికొండ గ్రామ సర్పంచ్ బానోతు శ్రీధర్, వెంకటాపురం గ్రామ సర్పంచ్ గాడుదుల కుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ బహుమతులలో భాగంగా తమ గ్రామాలకు బహుమతి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వారు కతజ్ఞత తెలిపారు. బొల్లికొండ గ్రామ సర్పంచ్ బానోత్ శ్రీధర్ కలెక్టర్ కు పూల బొకే అందజేసి ఈనెల 30 వ తేదీన బొల్లికొండ గ్రామంలో గుట్టపై నిర్వహించే సీతారాముల కళ్యాణ మెత్సవానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ రవీందర్ తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల గృహలక్ష్మికీ రూ.5 లక్షలు ఇవ్వాలి

- తెలంగాణ దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పల్లకొండ కుమారస్వామి డిమాండ్



చెన్నారావుపేట, మార్చ్ 25, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రంలో దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ పల్లకొండ కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో దయనీయ స్థితిలో దివ్యాంగులు పూట గడవక కొట్టు మిట్టాడుతున్నరాని సీఎం కెసిఆర్ కరుణ చూపి గహ లక్ష్మికీ 5 లక్షలు రూపాయలు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న గహలక్ష్మికీ 5 శాతం రిజర్వేషన్ ప్రకారం దివ్యాంగులకు తొలి జాబితాలో అవకాశం కల్పించి ప్రభుత్వం ఇస్తున్న 3 లక్షలతో పాటు దివ్యాంగుల శాఖలో మరో 2 లక్షలు రూ కేటాయించి ఆ డబుల్ బెడ్ రూమ్ ప్రభుత్వమే నిర్మించి దివ్యాంగులకు ఇవ్వాలని తెలంగాణ దివ్యాంగుల సమాజం తరుపున తెలంగాణ దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పల్లకొండ కుమారస్వామి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జేఏసీ రాష్ట్ర నాయకులు దేవర రాజు, జిల్లా నాయకులు దారావత్ రమేష్, రాజు, అనిల్, సతీష్, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

# వల్లెంకుంటలో ఇంటింటా జ్వర సర్వే

- మనం దినపత్రిక కథనానికి స్పందన..!
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు





మల్హర్, మార్చి 25, మనం న్యూస్: బుధవారం నాడు మనం దినపత్రికలో 'విష జ్వరాలతో విలవిలలాడుతున్న వల్లెంకుంట' అనే వార్తకు జిల్లా వైద్యాధికారులు స్పందించారు. 'మనం' దిన పత్రికలో ప్రచురితమైన వార్త ఆధారంగా వల్లెంకుంట గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితిని గుర్తించిన భూపాలపల్లి డిఎంహెచ్వో డా. శ్రీరామ్ తక్షణమే వల్లెంకుంట గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఇంటింటా జ్వర సర్వే నిర్వహించి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని మండల వైద్యులను ఆదేశించారు. డిఎంహెచ్వో శ్రీరాం ఆదేశాలనుసారం తాడిచెర్ల పిఎస్సి ఇన్చార్జి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో బుధ, గురువారం నాడు వల్లెంకుంట గ్రామంలో ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. బుధ, గురు వారాల్లో ఇండ్లలో వైద్య సిబ్బంది తిరిగి జ్వరంతో బాధపడుతున్న వారికి మలేరియా, టైఫాయిడ్ లాంటి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. జ్వరంతో పడకేసిన వల్లెంకుంట ప్రజల ఆరోగ్య పరిస్థితిని జిల్లా అధికారులు, వైద్యాధికారులకు తెలిసేలా వార్తను ప్రచురించి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు అయ్యేలా చూసిన 'మనం' దిన పత్రికకు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. రాజు, మెడికల్ సూపర్వైజర్ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ హేమ్ సింగ్, సర్దార్ లాల్, ఏఎన్ఎంలు ఎస్తరు, సుజాత, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మరిన్ని జాతీయ అవార్డులే లక్ష్యం

- మల్లారం సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాసరావు



మల్హర్, మార్చి 25, మనం న్యూస్: మండల స్థాయిలో మల్లారం గ్రామ పంచాయతీకి మరిన్ని జాతీయ అవార్డులే లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన నేషనల్ పంచాయతీ అవారడ్స్ నందు మల్లారం గ్రామ పంచాయతీకి తొమ్మిది విభాగాల్లో ఒక విభాగం నందు మొదటి బహుమతి, మూడు విభాగాల్లో తృతీయ బహుమతి గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. మల్లారం జీపీకి మండల స్థాయిలో అవారడ్స్ రావడానికి కృషి చేసిన మల్లారం గ్రామ పంచాయతీ ప్రజలకు, ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారికి, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి, యువజన, మహిళ సంఘాలకు, ఎంపీటీసీ సభ్యులకు, దుబ్బపేట గ్రామాల ప్రజలకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయతీగా మల్లారం ఎంపిక కావడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాస రావు అన్నారు.

# నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

- భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, డీఐజీ అమరేందర్ రెడ్డి



టేకుమట్ల, మార్చి 25, మనం న్యూస్: టేకుమట్ల మండల కేంద్రంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి డిజిపి అంజని కుమార్ ఎంపీ దయాకర్ నూతన పోలీస్ స్టేషన్ భావనాన్ని ప్రారంభించారు అనంతరం హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో లేనివిధంగా పోలీస్ వ్యవస్థను మార్పులు చేస్తూ ఫ్రెండ్లీ పోలీస్ సిస్టమును తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహించాలని ఆలోచనతో కొత్త 33 జిల్లాలను కొత్త మండలాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో మండలానికి ఒక పోలీస్ స్టేషన్ ఉండాలని సంకల్పంతో మండలానికి ఒక పోలీస్ స్టేషన్ మంజూరు చేస్తూ వేల సంఖ్యలో పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసి దాదాపు 5కోట్లతో కొత్త పోలీసు భవనాల నిర్మించి ప్రజలకు అందుబాటులో తెచ్చినారు అదే విధంగా మహిళల భద్రత కోసం షీ టీం లను ఏర్పాటు చేసి మహిళలకు భద్రత ఏర్పాటు చేశారు ప్రతి పోలీస్ స్టేషన్లకు వాహనాలను ఏర్పాటు చేశారు దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీసు వ్యవస్థ నెంబర్ వన్‌గా నిలవటం గర్వకారణం అన్నారు తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీస్ పనితీరు చాలా మార్పులు వచ్చిందన్నారు కెసిఆర్ తీసుకొచ్చిన సంక్షేమ ఫలాలు అభివృద్ధిలో దేశానికి మార్గనిర్దేశం ఇక్కడ అభివృద్ధిని చూసి ఆశ్చర్య పోతున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ జక్కు శ్రీహర్షిని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ డిజిపి అంజన్ కుమార్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి మరియు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ బావేష్ మిశ్రా అడిషనల్ కలెక్టర్ దివాకర్ ఎస్పీ సురేందర్ రెడ్డి టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి ఎస్సై చల్ల రాజు పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్లను ప్రారంభించిన బండ శ్రీనివాస్



జమ్మికుంట రూరల్, మార్చి 25 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని మడిపెల్లి గ్రామానికి చెందిన మ్యాకమళ్ల అరుణ ఐలయ్యలకు దళిత బందు ద్వారా మంజూరైన ఎలక్ట్రికల్ షాప్ ను రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సిఎం కెసిఆర్ దళిత బంధును అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. దళితులు ఆత్మగౌరవంతో జీవించేలా సంక్షేమ పథకాలను అమలుచేస్తోన్న కెసిఆర్‌కు ప్రతి ఒక్కరూ వెన్నుదన్నుగా నిలవాలని శ్రీనివాస్ కోరారు. అనంతరం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతురాలి కుటుంబ సభ్యులను శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరుషరాములు, కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ పోషిని సత్యం, నంది అవార్డ్ గ్రహీత అంబాల ప్రభాకర్, వీరభద్రస్వామి, శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య



పెద్దవంగర, మార్చి 25 (మనం న్యూస్): బడుగు బలహీన వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం రోజున మండలంలోని భావోజి తండా గ్రామపంచాయతీ నందు గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మెటల్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు, ఇటీవల కురిసిన అకాల వర్షానికి ప్రతి రైతుకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సెల్ ప్రధాన కార్యదర్శి గోపాల్, పార్టీ కార్యదర్శి జాటోత్ సీతారాం, మండల ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి జాటోత్ రవీందర్, నాయకులు జాటోత్ శంకర్, కిషన్, వెంకన్న, ధరావత్ శ్రీనివాస్, వార్డు సభ్యులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండనాగరంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



బచ్చన్నపేట, మార్చి 25, మనం న్యూస్ : శనివారం మాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం బండనాగరంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు, గ్రామ శాఖ అధ్యక్షుడుగా ఆరేళ్ల భాస్కర్ ని, ప్రధాన కార్యదర్శిగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉపాధ్యాక్షులు గా మనేపల్లి బుమయ్యాను, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు గా బత్తిని సాయి బాబా గౌడ్, యూత్ ఉపాధ్యాక్షులు దామెరా సురేష్,ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల ప్రచార కార్యదర్శి, జంగిలి స్వామి, మాజీ కొడువాటూర్ దేవస్థానం చైర్మెన్ చల్ల సురేందర్ రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, ఇమ్మడి రాకేష్ కన్నా, బద్ధీ పండుగ కరుణాకర్ రెడ్డి, షెద్ధిని నర్సింలు, మనేపల్లి బలరాం, మనేపల్లి సాయిలు, జంగిలి రాజు, గౌరరం పవన్, మనేపల్లి మల్లయ్య, మనేపల్లి బాబూరావు, ఇప్ప శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మనేపల్లి యదయ్య, కుంచం మల్లయ్య, సవాది లక్ష్మరెడ్డి, మనేపల్లి బిక్షపతి, మనేపల్లి నర్సయ్య, చిలుక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆరేళ్ళ భాస్కర్, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మనేపల్లి భూమయ్య, సాయిబాబ మాట్లాడుతూ నా నియమాకనికి సహకరించిన గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుకుంటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి అహర్నిశలు కష్ట పడుతూ పార్టీ అధికారాం లోకి రావడానికి కషి చేస్తామని అన్నారు.

### వికారాబాద్ జిల్లాను

# ఆదర్శంగా మార్చేందుకు కృషి చేస్తున్న కలెక్టర్



● డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సత్కారం



వికారాబాద్, మార్చి 25, మనం ప్రతినిధి: వికారాబాద్ జిల్లాకు నూతనంగా కలెక్టర్ గా నియమితులైన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తోపాటు డిప్యూటీ కలెక్టర్ రాహుల్ శర్మలు జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషి పట్ల విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశంసించారు. శనివారం వికారాబాద్ డీపిఆర్సి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులు అందించిన సందర్భంగా నే జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్లను శాలువాలు కప్పి మంత్రి సబితా ఇంద్రారెడ్డి మెమెంటోలు అందజేశారు. వెనుకబడిన వికారాబాద్ జిల్లా ప్రాంతంలో సమర్థులైన అధికారులు చేస్తున్న కృషితో జిల్లా అభివృద్ధిలో వేగంగా ముందుకు వెళుతుందని అభిప్రాయపడ్డారు. జిల్లాల్లో ధరణి సమస్యల గురించి రైతుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చేవని, ఇటీవల బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ నారాయణరెడ్డి చొరవతో జిల్లాల్లో ధరణి సమస్యలు వెనువెంటనే పరిష్కారం అవుతున్నాయని జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రశంసించారు.

## ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

● తెలంగాణ రాష్ట్ర యువత మొత్తం బీఆర్ఎస్ వైపే

● తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి



తాండూర్ టౌన్, మార్చి 25 (మనం న్యూస్): తాండూర్ పట్టణానికి చెందిన, పలు పార్టీల యువకులు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. తాండూర్ పట్టణానికి చెందిన బిజెపి ఎస్టీ మోర్చా యువ నాయ కుడు నవీన్, పెద్దముల్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జుట్టు నవీన్ కుమార్ టిఆర్ ఎస్ వి పార్టీ నాయకుడు దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వీరు టిఆర్ఎస్ తీర్చుచ్చుకు న్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వీరికి టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలకు ఆకర్షితులైన యువత టిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని, రాబోయే రోజుల్లో అన్ని పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి రావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

### ప్రభుత్వ పథకాలతో పేదలకు లబ్ధి చేకూర్చేందుకు

## పెండింగ్ లేకుండా వారం రోజుల్లో పరిష్కరించాలి

● తహసీల్దార్లతో వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి టెలీకాన్ఫరెన్స్



వికారాబాద్, మార్చి 25, మనం ప్రతినిధి :వికారాబాద్ జిల్లా లోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలలో పెద్ద మొత్తంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, జనన, మరణ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలతో పాటు సర్వేకు సంబంధించిన దరఖాస్తులు పెద్ద ఎత్తున పేరుకుపోయాయని, దరఖాస్తులన్నింటినీ పరిశీలించి పద్ధతి ప్రకారంగా వారం రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తాసిల్దార్లను ఆదేశించారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వికారాబాద్ తాండూర్ ఆర్డీవోలు విజయ కుమారి, అశోక్ కుమార్, అన్ని మండలాల తాసిల్దారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి రామ్ రెడ్డి లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎక్కువ రోజులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. తహసిల్దార్ కార్యాల యాలలో సిబ్బంది కొరత ఉంటే వీఆర్ఏల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి,, షాదీ ముబారక్ దరఖాస్తులు ఒక్కటి కూడా పెండింగ్ లేకుండా అర్హత మేరకు వారం రోజులలో పరిష్క రించాలని సూచించారు. జిల్లాలోని తాండూర్, పరిగి, మర్పల్లి, ధరూర్, కుల్కచర్ల మండలాలలో అర్హులైన లబ్ధిదారుల నుండి డబల్ బెడ్ రూమ్ దరఖాస్తుల స్వీకరణ కొరకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరం మేరకు వార్డుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు దరఖాస్తులు చేసుకునే విధంగా మండలాలలో ప్రచారం నిర్వహించాలని, సోమవారం నుండి శనివారం వరకు దరఖాస్తుల స్వీకరించి వెంటనే విచారణ నిర్వహించాలని అన్నారు. పనులన్నీ పద్ధతి ప్రకారంగా నిర్వహించి సిద్ధంగా ఉండాలని సూచించారు.

## ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు ఉన్నతాధికారుల పరిశీలన



● మరమ్మతులకు రూ. కోటి నిధుల కేటాయింపునకు ప్రతిపాదన



వికారాబాద్, మార్చి 25, మనం ప్రతినిధి: వికారాబాద్ జిల్లా ధరూర్, తాండూరు, బషీరాబాద్, యాలాల మండలాల్లో 'కాగ్న' వాగుపై నిర్మాణమైన నీటిపారుదల అభివృద్ధి సంస్థ(ఐ డి సి) ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలను తిరిగి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రావు తెలిపారు. నీటిపారుదల శాఖ చేవెళ్ల సర్కిల్ ఎస్సీ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా నీటిపారుదల శాఖ ఈఈ సుందర్ నాయక్, తాండూరు నీటిపారుదల శాఖ యలాల సబ్ డివిజన్ డి ఈ కిష్టయ్యలతో కలిసి శనివారం పరిశీలించారు. వికారాబాద్ జిల్లా ధారుర్ మండలం దోర్నాల, యాలాల మండలం సంగాయిపల్లి, బషీరాబాద్ మండలం జీవన్గి ఎత్తిపోతల పథకాలను రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ, రాష్ట్ర నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు వాటి పనితీరును స్వయంగా పరిశీలించారు. వికారాబాద్ జిల్లా దారులు మండలం దోర్నాల వద్ద 300 ఎకరాల ఆయకట్టుకు, యాలాల మండలం సంగాయిపల్లి తండా వద్ద 200 ఎకరాల ఆయకట్టుకు, బషీరాబాద్ మండలం జీవంగి గ్రామం వద్ద 550 ఎకరాల ఆయకట్టుకు నిర్వహించే ఎత్తిపోతల పథకాలను వెంటనే పునరుద్ధరించేందుకు అవసరమైన నిధుల కేటాయింపుకు అధికారులు ఈ సందర్భంగా సమస్యలను తెలుసుకున్నారు. బషీరాబాద్ మండలం జీవన్గి ఎత్తిపోతల పథకం పథకం పునరుద్ధరణకు రూ. 35 లక్షల నిధులు అవసరమని అధికారులు అంచనా వేయగా, దారుర్ మండలం దోర్నాల ఎత్తిపోతల పథకానికి పునరుద్ధరణకు రూ. 65 లక్షల నిధులు అవసరమని తేల్చారు. జీవంగి ఎత్తిపోతల పథకం 30 ఏళ్లుగా నిరుపయోగంగా ఉందని ఆయకట్టు రైతులు అధికారులు ఎదుట వాపోయారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని వారు కోరారు. తాండూరు సబ్ డివిజన్ ఏఈ సాయిబన్న ,వర్కు ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నిమ్మగడ్డ బేబి అక్క మరణం విప్లవ ప్రతిఘటన ఉద్యమానికి తీరని లోటు

కొత్తగూడ, మార్చి 25 (మనం న్యూస్): కామ్రేడ్ నిమ్మగడ్డ సరోజన అలియాస్ బేబక్క శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన స్వగ్రామమైన కొత్తగూడ మండలం గుండంపల్లి లో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. కామ్రేడ్ బేబక్క అంతిమయాత్ర సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కొత్తగూడ గూడూరు గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ శ్రీశైలం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మహబూబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ బూర్కా వెంకటన్న నర్సక్కలు కొత్తగూడ పార్టీ కార్యాలయం ముందు నిర్వహించిన సంతాప సభలో వారు ప్రసంగించారు కొత్తగూడ సెంటర్లో భారీ ర్యాలీ నిర్వహించి బేబక్కకు అంతిమ వీడ్కోలు పలికారు కామ్రేడ్ బేబక్క కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేస్తూ వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పించారు. ఈ యొక్క సంతాప సభ ర్యాలీ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సిపిఐ ఎంఎల్ ప్రజా పందా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సిపిఐ ఎంఎల్ తుడుం దెబ్బ ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగమల్లేశ్వరరావు హాజరై బేబక్క పార్టీ వద్దేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు

కామ్రేడ్ బేబక్క తన చిన్న వయసు నుండి విప్లవోద్యమంలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రాంతంలో పనిచేసి ఆదివాసి గిరిజన బడుగు బలహీన పేద వర్గాల కోసం నిస్వార్థంగా విప్లవ ప్రతిఘటన ఉద్యమంలో ఉద్యమించారు ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో అనేక నిర్బంధాలను ఎదుర్కొని దోపిడీ పాలకవర్గ పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఆదివాసి గూడాలను గుంపులను తిరుగుతూ వారికి బాసటగా నిలిచారు కామ్రేడ్ బేబక్క తమ్ముడైన కామ్రేడ్ పాలడుగు కృష్ణ పేద ప్రజల కోసం పోరాడి 1979 నవంబర్ 7న పాకాల కొత్తగూడలో హత్యకు గురైన కూడా ఇసుమంతైనా చెల్లించకుండా గుండె నిబ్బరంతో విప్లవోద్యమంలో నడిచారు కామ్రేడ్ బేబక్క పాలడు కృష్ణన్న నాయకత్వంలో కొత్తగూడ గంగారం నర్సంపేట ఏరియా ప్రాంతాలలో అనేక పోడు భూములను కొట్టించి ఫారెస్ట్ దాడులను ఎదుర్కొని పేద ప్రజలకు కోడు భూములను పంచన చరిత్ర కామ్రేడ్ బేబక్కది పోడు భూముల ఏ కాకుండా వడ్డీ నాగులకు మేకలపుల్లారకు తునికాకు కూలి రేట్లకై పోరాడుతూ నిత్యం మమేకమై ఉండేది అంతేకాకుండా పాకాల కొత్తగూడా ఏరియా ప్రాంతంలో పనిచేస్తున్న అజ్ఞాత దళాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ తను తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన కామ్రేడ్ బేబక్క మరణం విప్లవ ప్రతిఘటన ఉద్యమానికి తీరని లోటు అని వారు స్పష్టం చేశారు.

ఈ యొక్క అంతిమయాత్ర ర్యాలీ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు నాయకులు శివారపు శ్రీధర్ గట్టి సురేందర్ బూర్కా బుచ్చి రాములు రాస మల్ల శ్రీను గజ్జి సోమన్న పసునూరి రాజమల్లు యాదగిరి యుగంధర్ పోతుగంటి వెంకన్న లక్ష్మయ్య పిట్టల దేవేందర్ సరోజన రమ ఇరుప ముత్తయ్యా నారాయణరెడ్డి సిపిఐ ఎంఎల్ ప్రజా పందా నాయకులు గుమ్మడి నరసయ్య రాయల చంద్రశేఖర్ చిన్న చంద్రన్న కొత్తపల్లి రవి పూనం




ప్రభాకర్ రాయల విమల అరుణ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆవు నూరి మధు పుల్లన్న మండల వెంకన్న బండారి ఐలన్న తిరుపతమ్మ సిపిఐ ఎంఎల్ నాయకులు మోడం మల్లేష్ ఈర్ల పైడి తుడుం దెబ్బ నాయకులు ఆకబోయిన రవి ఆలూరి రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు తీగల ప్రేమ్ సాగర్ కేదాసి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగమల్లేశ్వరరావు నెహ్రూ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు బీజేపీ నియంతృత్వానికి నిదర్శనం

● మల్ రెడ్డి రామ్ రెడ్డి



ఎల్బీనగర్, మార్చి 25, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం పై అనర్హత వేటు వేయడం బిజెపి నియంతృత్వానికి,అణిచివేతకు నిదర్శనం అని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించే గొంతును నొక్కి వేసి రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం ప్రతిపక్షాలని అణిచి వేసే కుట్రే అని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పోవడం అని అన్నారు. జిల్లా కోర్టులో ఇచ్చిన తీర్పుకు 30 రోజుల గడువు ఇచ్చారు. ఈ 30 రోజులలో అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లే వెలుసుబాటు ఉన్నా కూడా ఇంత అత్యవసరంగా అనర్హత వేటు వేయడం పార్లమెంట్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఖూనీ చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరువు నష్టం కేసులో వేసిన శిక్షకి అనర్హత వెయిట్ వేస్తే క్రిమినల్ కేసుల్లో శిక్షలు పడ్డ బిజెపి ఎంపీల మంత్రుల సంగతి ఏంటని ప్రశ్నించారు. ఎన్నో అవినీతి కేసులలో ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లు బిజెపి పార్టీలకు వెళ్లగానే వారి కేసులను నీరుగార్చిన ఘనత బిజెపి పార్టీని ఆరోపించారు. హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజల మద్దతు కూడగట్టుకున్న రాహుల్ గాంధీని వచ్చే ఎన్నికలలో ఎదుర్కోలేమని ఓటమి భయంతో బిజెపి చేస్తున్న కుట్ర ఇది అని వ్యాఖ్యానించారు.

## యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో నైబర్‌హుడ్ పార్లమెంట్





వికారాబాద్, మార్చి 25, మనం ప్రతినిధి: ఎన్ వై ఎస్ కే ఎస్-రంగా రెడ్డి, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, జీవో ఐల ఆధ్వర్యంలో వికారాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో 400 మంది యువకులతో జిల్లా స్థాయి నైబర్హుడ్ పార్లమెంట్ను శనివారం నిర్వహించారు. ఐసిఏఆర్, ఐఐఎంఆర్‌లు హైదరాబాద్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగు (మిల్లెట్ సాగు) పద్ధతులు, ఆరోగ్య ప్రయోజనాలు, విలువ, ఎడిషన్, ఫుడ్ ప్రాసెసింగ్, పద్ధతులు, సాంకేతికతలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎంటర్ప్రైజెస్ స్థాపన, స్టార్టప్లు, హైదరాబాద్లోని ఐఐఎంఆర్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మిల్లెట్స్ వాతావరణాన్ని తట్టుకునే పంటలు, సూపర్ ఫుడ్ క్రాప్, స్మాట్ పంటలు, ఇతర వరి, గోధుమ పంటల కంటే అధిక పోషకాలు, మిల్లెట్ల ప్రాముఖ్యత గురించి ఈ సదస్సులో పలువురు శాస్త్రవేత్తలు, నిపుణులు సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ డిఆర్ఓ అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం మరియు యువత జీ 20 ప్రెసిడెన్సీ ఆఫ్ ఇండియాలో భాగం కావాలనీ వికారాబాద్ జిల్లా జిల్లా ట్రెజరీ అధికారి దశరథ్, వికారాబాద్ అగ్రికల్చర్ ఏ డీ. స్వరూపా రాణిలు అభిప్రాయపడ్డారు. యువత అందరూ జీ 20 మరియు వై 20 ప్రెసిడెన్సీలో భాగమై ఈ దేశాన్ని మార్చాలని అన్నారు. జిల్లా యువజన అధికారి టి. ఏషియా ఎన్‌వైకేఎస్ ఇంజనీరింగ్ కళాశాల మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. యువత సాధికారత సాధించాలని ఈ సందర్భంగా అన్నారు. డాక్టర్ సేవ్య నాయక్, సీనియర్ సైంటిస్ట్, ప్లాంట్ ఫిజియాలజిస్ట్‌లు మాట్లాడుతూ అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం 2023కి యువతకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. సి ఎస్ ఆర్, ముత్తూట్ మేనేజర్ లక్ష్మీనారాయణ జీ20 ప్రెసిడెన్సీ ఆఫ్ ఇండియా సెషన్ను డెలివరీ చేసారు. ఎలుకేషన్ పోటీని జీ 20 ప్రెసిడెన్సీ షిప్ ఆఫ్ ఇండియా నిర్వహించింది. సాంస్కృతిక పోటీ కూడా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఫలితాలను గురించి వివరించిన విద్యార్థులైన విజేతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేయబడ్డాయి.

## వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో 25 కిలోల గంజాయి పట్టివేత



వికారాబాద్, మార్చి 25, మనం ప్రతినిధి: వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో వికారాబాద్ రైల్వే స్టేషన్ లో శనివారం వికారాబాద్ జిల్లా డి టి ఎఫ్ టీం వికారాబాద్ మరియు వికారాబాద్ ఎస్ హెచ్ ఓ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో ఒక వ్యక్తి పట్టుబడ్డాడని ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర తెలియజేశారు. అతని దగ్గర సుమారు 25 కిలోల గంజాయి లభ్యమయిందని, అతని పేరు బాసు కుంభాకర్ పశ్చిమ బెంగాల్ కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ మేరకు అతనిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ 1985 ప్రకారం కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. నిందితుడిని స్థానిక కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు పంపుతున్నట్టు తెలిపారు.

# నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ విలువలతో కూడిన ఆహారం



హుజూర్‌నగర్/గరిడేపల్లి, మార్చి 25, మనం న్యూస్: అంగన్‌వాడి కేంద్రాల్లో శిషువులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోరబాలికలకు పోషణ విలువలతో కూడిన ఆహారం అందించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో శనివారం అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహర పంపిణీ అవగాహణ సదస్సుకు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హజరై మాట్లాడుతూ.... పోషకలోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం అందిస్తుందన్నారు. ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ ఇంచార్జ్ సీడీపీవో హేమాదేవి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్ నూర్‌జహాన్, మంగ, రాజేష్, రమేష్, పాఠశాల హెచ్‌ఎం. కోటిరెడ్డి, ఏఎన్‌ఎం విజయ, అంనగ్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.**గరిడేపల్లిలో...** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడి కేంద్రాలో ద్వారా అందిస్తున్న పోషకాహారం విలువలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ మల్లిశ్వరి, నాగరాణి, పాఠశాల హెచ్‌ఎం. సత్యానారాయణరెడ్డి, కోఆర్డినేటర్ రాజేష్, అంగన్‌వాడి టీచర్లు, ఆశవర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలింతలు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలి

గరిడేపల్లి, మార్చి 25, మనం న్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రాన్ని శనివారం ఐకార్ అర్టిజోన్ డైరెక్టర్ షేక్. ఎన్. మీరా సం దర్శించి రైతులు పండిస్తున్న పంటలు, వారి సమస్యలను విన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.... మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వ్యవసాయంలో ఆధునిక, సాంకేతిక పద్దతుల పాటించాలని భూసార పరీక్షలు, జీవన ఎరువులు ఉప్పత్తి, సేంద్రియ వ్యవసాయం తదితర అంశాలపై రైతులకు అవగాహణ కల్పించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు లవకుమార్, ఎంఎన్‌రెడ్డి, కేపీరెడ్డి, స్నేహలత, నరేష్, కిరణ్, మాధురి, ఆదర్శ్, సుగంధి, కేవికే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్థతతో నిరుద్యోగులు ఆవేదనకు గురవుతున్నారు

సూర్యాపేట టౌన్, మార్చి 25, మనం న్యూస్: ప్రభుత్వ అసమర్థతతో నిరుద్యోగులు తీవ్ర మానసిక ఆవేదనకు గురిఅవుతున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఆత్మకూర్ ఎస్ మండలానికి చెందిన ఇతర పార్టీల శ్రేణులు బిజెపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సిఎం కేసిఆర్ 2018 ఎన్నికల్లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎందుకు ఇవ్వలేదని అన్నారు. టిఎస్‌పిఎస్ ప్రశ్న పత్రం లీకేజీతో నిరుద్యోగులు ఇంకా తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసి, మద్యంపై దృష్టి పెట్టిందని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మద్యం పై రూ. 6వేల కోట్లు వస్తే, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నేడు ఒక్క తెలంగాణలోనే రూ. 40వేల కోట్ల ఆధాయం వస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కరెంట్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలందరికి డ బుల్ బెడ్ ఇండ్లను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, నాయకులు పాటి కరుణాకర్‌రెడ్డి, సైదులు, యాదగిరి, మన్మధరెడ్డి, ఎండి అబిద్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి




పెన్ పహడ్, మార్చి 25, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపిపి నెమ్మాది బిక్షం అన్నారు. శనివారం మండల పరిధిలోని గాజుల మోల్కాపురం, చిదేళ్ల, చెట్ల ముకుందాపురం, తంగెళ్లగుడెం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ..... రాబోయే బిఆర్ఎస్ పార్టీని మూడోవ సారి గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతారంరెడ్డి నాయకులు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, నాగార్జున, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అంజయ్య, అమృతరెడ్డి, కీర్తి, వెంకట్రావు, నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

## ఎల్‌ఓసీ చెక్కు పంపిణీ



గుండాల, మార్చి 25 (మనం న్యూస్): మండలంలోని తురకల షాపురం గ్రామానికి చెందిన కొనగళ్ల లక్ష్మి అనారోగ్యానికి గురికాగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం రోజున బాధితురాలుకు రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో అల్లా డైరెక్టర్ ఇమ్మడి దశరథ కొనగల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రక్త పరీక్షలో పొరపాటు




సూర్యాపేట టౌన్, మార్చి 25, మనం న్యూస్: చేయించుకున్న రక్త పరీక్షలో షుగర్ లెవల్ ఎక్కువగా ఉందని తప్పుడు రిపోర్టు ఇచ్చారని ఓ బాధితుడు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే.... శనివారం సూర్యాపేట మండల పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన వట్టె గంగరాజు పట్టణంలోని జనని డయాగ్నస్టిక్ సెంటర్‌కు ఉదయం 7:30 కు ఆహరం తీసుకొకుండా ఒకసారి, ఆహరం తీసుకున్న తర్వాత ఒకసారి షుగర్ (మధుమేహం) పరీక్షను చేయించుకున్నాడు. అయితే బాధితుడు చేయించుకున్న రక్త పరీక్షలో అతనికి 236 శాతం షుగర్ లెవల్ ఉన్నట్లు తేలడంతో భయందోళనతో పట్టణానికి చెందిన మరో రెండు డయాగ్నస్టిక్ సెంటర్లలో రక్త పరీక్షను చేయించుకున్నాడు. అక్కడ అతనికి షుగర్ లెవల్ నార్మల్ గా ఉందని పరీక్షలలో తేలడంతో, మళ్లీ తాను ముందు రక్త పరీక్ష చేయించుకున్న జనని డయాగ్నస్టిక్ సెంటర్‌కు వచ్చి డాక్టర్ రమేష్ చంద్రను ఇదేమిటని అడగగా తనకు అత్యవసర పని ఉన్నదని, త్వరగవెళ్లాలని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడని, ఇదో రకమైన మాఫీయాఅని ఆరోపించాడు. ఈ విషయమై డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకుడు డాక్టర్ రమేష్ చంద్రను వివరణ కోరగా గంగరాజు అనే వ్యక్తి ఉదయం రక్త పరీక్షకు వచ్చే సమయంలోనే ఎంతో భయందోళనతో ఉన్నాడని, తాము అడిగినంత డబ్బును కూడా సరిగా ఇవ్వలేదని తెలిపారు. తాము రక్త పరీక్ష చేసినమాట వాస్తమేనని, టెస్ట్ రిపోర్టు మిషన్‌లో పొరపాటు జరిగిందని, మరల టెస్ట్ చేస్తామని చెప్పామని అయిన అతను వినకుండా తనపై ఆరోపణలకు దిగాడని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు



గుండాల, మార్చి 25 (మనం న్యూస్): రాహుల్ గాంధీని పార్లమెంటులో అన అర్హత వేటు వేయడం కేంద్ర ప్రభుత్వ దుర అహంకారమని దానికి బిజెపి ప్రభుత్వం రానున్న రోజులలో మూల్యం చెల్లించక తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజరత్నం అన్నారు పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు శనివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పై బైఠాయించి మోదీ చిత్రపటాన్ని కాల్చి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జోడోయాత్ర ద్వారా ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాహుల్ పై పార్లమెంట్లో అనారాత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు ప్రతిపక్షాల నోరు నొక్కడం ద్వారా ప్రజలలో మంచి పేరు రాదని ప్రజల కోసం పని చేసినప్పుడే గుర్తింపు వస్తుందని అన్నారు బిజెపి ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు ఎన్ని స్కాములు చేసినా వారిని వదిలి రాహుల్ పై అనారాత వేటు వేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆరోపించారు బిజెపి ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి రాహుల్ గాంధీ పై వేసిన అనారాత వేటును ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలూరు రామ్ రడ్డి సర్పంచ్ డెన్నిస్ రెడ్డి ఎంపీటీసీ కోరని నరేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి పొడిచేటి వెంకన్న పొన్నగని నారాయణ అత్తి సత్తయ్య రవీందర్ పరుశరాములు నాగరాజు బక్కయ్య భాస్కర్ వేణు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ అనర్హత నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు



నకిరేకల్, మార్చి 25,(మనం న్యూస్): నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి నాయకత్వం లో అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించి మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన దైద రవీందర్.రాహుల్ గాంధీ గారిపై అనర్హత ప్రకటించిన మార్చి 24 చీకటి రోజు. దేశం ఒక్క తాటిపై ఉండాలని నిరంతరం ఆలోచించే వ్యక్తి రాహుల్ గాంధీ . భారత్ జోడో యాత్ర పేరుతో కుల,మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా 4000 పైచిలుకు కిలోమీటర్లు పాదయాత్ర చేసినారు. ఎన్నికల ప్రచారంలో ఎప్పుడో అన్న ఒక మాట పట్టుకుని కుట్రలు చేయడం కరెక్ట్ కాదు. కోర్టు తీర్పు వచ్చాక బెయిల్ ఇచ్చి 30 రోజుల సమయం ఇచ్చింది కానీ 24 గంటలు గడవకముందే అనర్హత వేటు ప్రకటించడం దుర్మార్గం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. పార్టీ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దానికి తామంతా సిద్ధమే అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ , దైద స్వప్న,కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్ , యం.డి యూసుఫ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవిక , ధనమ్మ , వంటెపాక సతీష్ , నర్సింగ్ మహేష్ గౌడ్ , చెరుపల్లి సైదులు , పశుపతి , గిరి , దైద సురేష్ , పందిరి సతీష్ , నల్గొండ మహేష్ , రవి , తిరుమలమ్మ , తదితరులు పాల్గొన్నారు

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం, మార్చ్ 25, (మనం న్యూస్): ఈనెల 28న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశంలో దోనూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను సంక్షేమ, మతసామరస్యం, లౌకిక ప్రజాస్వామ్య సామాజిక న్యాయం కోసం సిపిఎం పార్టీ చేపట్టిన జనచైతన్య యాత్ర ఈనెల 28వ తేదీన భువనగిరి పట్టణానికి వస్తున్నందుకు సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం అవుతుందని తెలిపారు. సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను సంతలో పెట్టి అమ్ముతున్నారన్నారు. దేశంలో ప్రశ్నించే గుంతకలపై సిబిఐ, ఈడి, ఎన్ ఐ ఏ లను వేటకుక్కల్లాగా ఉసిగొల్పుతు ప్రతిపక్ష నాయకులను లొంగదీసుకుని ప్రయత్నానికి తెర లేపుతున్నారనారు. ఇకనైనా బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అందుకు అనుగుణంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొద యాదిరెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి, సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పిట్ట రాములు, చింతకాయల నరసింహ, జనిగల నరసింహ, ఉప్పలపల్లి బాలకృష్ణ, కడతాల భిక్షం, సుర్వి కృష్ణ, మల్లేష్, సుదర్శన్, చాడ నరసింహ, బద్దుల వెంకటేశం, కేశిరెడ్డి యాదిరెడ్డి, శిరగొని మారయ్య, బొడ్డుపల్లి లాలయ్య, రాచకొండ కృష్ణ, యాదయ్య, ఈర్ల ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## నేర రహిత మండలంగా బీబీనగర్‌ను తీర్చిదిద్దాలి

బీబీనగర్, మార్చి 25 (మనం న్యూస్): దొంగతనాలకు అడుకట్ట పడేలా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని నేర రహిత మండలంగా బీబీనగర్ ను తీర్చిదిద్దాలని భువనగిరి రూరల్ సీఐ వెంకటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాలులో మండలంలోని ప్రజాప్రతినిధులతో సీసీ కెమెరాల ఏర్పాటుపై ఎస్సై సైదులు ఆధ్వర్యంలో అవగహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో ఇటీవల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో నూతన వ్యక్తులు ఎవరైనా నెంబరు ప్లేటు లేని వాహనాలపై వస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాని సూచించారు. సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఓటీపీ నంబర్లను అపరిచిత వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేసుకోవద్దని అన్నారు. అదే విధంగా మండలంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఎస్సై2 నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు, పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు వేశారు.. గుంతలు మరిచారు...

నాగార్జునసాగర్, మార్చ్ 25 (మనం న్యూస్): నాగార్జునసాగర్ హిల్ కాలనీ మెయిన్ బజార్ నందు గత మూడు నెలల క్రితం రోడ్లు వేసి, రోడ్లు వేయడానికి జెసిబి సాయంతో రోడ్డు అంచుల వెంబడి తవ్వి రోడ్లు వేసి గుంతలలో కనీసం మట్టి కూడా పోయకుండా ఎక్కడ గుంతలు అక్కడే ఉంచినారు. కొంతమంది వ్యాపారస్తులు వాటికి కొంత వ్యయం ఖర్చు పెట్టి సిమెంటు వేయించుకున్నారు. రోడ్డు కాంట్రాక్ట్ సీసీ రోడ్డు వేసిన తర్వాత రోడ్డు వెంబడి కనీసం మట్టి పోయాలి అనే విషయాన్ని మరిచారు. రోడ్డు వెంబడి ఉన్న అటువంటి గుంతలు పాదాచార్లకు మరియు ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు తెచ్చిపెడుతున్నాయి. వీటితోపాటు రోడ్డు వెంబడి వేయించాల్సిన సైడ్ కాలువలు, ఉన్నటువంటి సైడ్ కాలువలు పూడ్చి వేసి కొత్త సైడ్ కాలువలు పునరుద్ధరణ చేయుట మరిచినారు. ఇటువంటి విషయంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు గైకొనవలసిందిగా ప్రజలు కోరుతున్నారు

## ప్రభుత్వ భూమి కబ్జా చేసి అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, మార్చ్ 25(మనం న్యూస్): చిట్యాల పట్టణంలో సర్వే నెంబర్ 651 ప్రభుత్వ భూమిని శనివారం సర్వే చేసిన, సర్వే అధికారులు,రెవిన్యూ అధికారులు పారదర్శకంగా ఉన్నత అధికారులను నివేదిక ఇవ్వడం తో పాటు, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అమ్మిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. 2019 సంవత్సరం లో కూడా అధికారులు ఇలాగే సర్వే చేసి సుమారు 2 ఏకరాల పై చిలుకు భూమి ఆక్రమణకు గురి అయ్యిందనీ అపట్లో అధికారులు చెప్పిన విషయాలు పత్రికల్లో వచ్చిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంతో. గత ఆరు సంవత్సరాలు గా, సర్వే 651 లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయితునట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకోకపోవడం శోసనియం అన్నారు.ప్రభుత్వ భూమి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు గా అమ్మిన విషయాన్ని అధికారులు విచారణ చేసి గుర్తించి చర్యలు తీసుకొని, ఆ పేద ప్రజలకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ నేత సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయం లో ఇప్పటికే మంత్రి కేటీఆర్,జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## వడగండ్ల వానతో పంటను నష్టపోయిన రైతులకు పదివేలు ప్రకటించడం హర్షణీయం



మోత్కూరు, మార్చి 25 (మనం న్యూస్): వడగండ్ల వానకు పంట ను నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరానికి 10 వేలు ప్రకటించడం హర్షణీయంమని మోత్కూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ కొనతం యాకుబ్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ సహకారం కావాలంటే రైతులు బాగుపడాలంటే టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరుగుతుందని రైతులకి కష్టం రానీయకుండా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు కెసిఆర్ ని బీ ఆర్ ఎస్ పార్టీని విమర్శించే కాంగ్రెస్ నాయకులు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకు అమలవుతున్న పథకాలు ఎందుకు ఇవ్వడం లేదన్నారు అక్రమంగా మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఎంపీగా సస్పెండ్ చేస్తే కాంగ్రెస్ నాయకుల కన్నా మొదటిగా స్పందించిన గొప్ప మనసున్న నాయకుడు కేసీఆర్ అని అన్నాడు రాబోయే రోజుల్లో రైతులకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంకా మంచి రోజులు వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ మండల కోఆర్డినేటర్ కొండ సోమలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలి

**- ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి**



భువనగిరి, మార్చి 25 (మనం న్యూస్): బిడ్డను సాకే విధంగా ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటు పడాలని ఎం.ఎల్.సి. ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం నాడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో నాలుగు రోజులలో ఎమ్మెల్సీ పదవీ కాలాన్ని పూర్తి చేసుకోబోతున్న ఎం.ఎల్.సి. ఎలిమినేటి కృష్ణారెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 2017 మార్చి 21న మండలి శాసన సభ్యునిగా పదవి చేపట్టానని, వచ్చే నాలుగు రోజులలో తన పదవీ కాలం పూర్తి అవుతుందని తెలియజేస్తూ, తన ఆరేళ్ల పదవీకాలంలో సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా బడుగు బలహీనవర్గాల సేవలకు ఉపయోగకరంగా ఉండేందుకు తన ఎమ్మెల్సీ నిధుల ద్వారా 90 కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేశానని, ధర్మారెడ్డిపల్లి గ్రామంలో అద్భుతంగా నిర్మించబడిన కమ్యూనిటీ భవనం తనకు తృప్తినిచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు తమకు ప్రజలు ఇచ్చిన బాధ్యతలను సరిగా వినియోగించి ప్రజలకు సేవ చేయాలని, సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడాలనే సూక్తి ఎవరికి వారు అన్వయించుకోవాలని, మూడున్నర కోట్ల మంది ఆకాంక్షలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని బిడ్డను సాకే విధంగా ప్రజా ప్రతినిధులు సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ, మనతో పాటు మన ప్రక్కవారిని కూడా పైకి తెచ్చేందుకు కృషి చేయాలని, ఇతరుల మేలుకోరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతో వ్యాపార వైవిధ్యం సాధ్యం

- నూతన ఒరవడితో సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తాం
- సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్





మంథని, మార్చి 25, మనం న్యూస్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారానే వ్యాపార వైవిధ్యం సాధ్యమవుతుందని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాలు వివిధ రకాల వ్యాపారాలు అభివృద్ధిలో ముందంజలో పయనిస్తున్నాయని తెలిపారు. నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు నాయకత్వంలో సహకార సంఘాలు,కెడిసిసి బ్యాంకులు మరింత అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కొండూరు రవీందర్‌రావు దూరదృష్టిగల కో ఆపరేటర్ అని ఆయన ప్రదర్శిస్తున్న వ్యాపార వైవిధ్యం వలనే సహకార సంఘాలు బహుళ సేవ కేంద్రాలుగా మార్చుతూ దేశంలోనే తెలంగాణ ఖ్యాతిని చాటుతున్నారని అన్నారు. వ్యాపార పరంగా నూతన ఒరవడి సృష్టిస్తూ సంఘాన్ని మరింత పరిపుష్టం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇందులో భాగంగా నాగారం శివారులో రైస్ మిల్లు ఏర్పాటు,సంఘం యందు బాటిల్ వాటర్ ప్లాంటు నిర్మాణానికి షర వేగంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సంఘం ద్వారా 2 కోట్ల 75 లక్షల 76వేలు రైతులకు ఋణాలుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు.కెడిసిసి బ్యాంకు యందు కరంటు,సేవింగ్ డిపాజిట్ల నిల్వ రూ.52 లక్షలు ఉండగా,అత్యధికంగా పాలకవర్గ హాయాంలో ఫిక్స్ డ్ డిపాజిట్లు రూ.3 కోట్లకు పెంచామని తెలిపారు. అలాగే గత రబీ,ఖరీఫ్ సీజన్లలో 34 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 7658 మంది రైతుల మంది రైతుల నుంచి 5 లక్షల 27 వేల 520 వేల 520 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి రూ.106 కోట్ల 51 లక్షలకు పైగా వ్యాపారం చేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. స్వల్ప కాలిక,దీర్ఘకాలిక,వాటర్ షెడ్,పర్సనల్ లోన్స్,పెట్టి లోన్స్ 12 కోట్ల 19 లక్షలు ఉండగా,సభ్యుల డిపాజిట్లు రూ.13 లక్షల 72 వేలు,ఎరువులు,విత్తనాల వ్యాపారం ద్వారా 1 కోటి 56 లక్షల వ్యాపారం చేసి సంఘం ఏగ్రేడ్ లక్ష్యానికి చేరువలో ఉందన్నారు. సంఘ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,వ్యవ సాయశాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి,నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు,వ్యవసాయ శాఖ కమిషనర్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్,సంఘ సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సంఘ అభివృద్ధి చేస్తామన్నారు. సంఘ అభివృద్ధిలో సంఘ పాలకవర్గం,సిబ్బంది,సభ్యులు,రైతుల పాత్ర మరువ లేనిదని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటి సారిగా సంఘానికి వచ్చిన ఎక్కటి అనంతరెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది ప్రభాకర్ రెడ్డి,సంఘ ఉపాధ్యాయులు బెల్లంకొండ ప్రకాష్‌రెడ్డి,ఆకుల రాజబాపు,పెద్దిరాజు ప్రభాకర్,రావికంటి సతీష్‌కుమార్,సిరిమూర్తి ఓదేలు,లెక్కల కిషన్‌రెడ్డి,కొత్త శ్రీనివాస్,ఉడుత మాధవి పర్వతాల్,దేవల్ల విజయ్‌కుమార్,ఎంపీపీ కొండ శంకర్,జెడ్పిటిసి తగరం సుమలత,రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్,గౌతమేశ్వర దేవస్థానం చైర్మన్ మెడగొని రాజమౌళిగౌడ్,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు ఏగోలపు శంకర్‌గౌడ్,సమన్వయ సమితి నాయకులు గుండా పాపారావు, కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్,మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి బాణయ్య, కాయితి సమ్మయ్య, ప్రజాప్రతినిధులు,నాయకులు,సభ్యులు,రైతులు,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షల శిక్షణా తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం




సిరిసిల్ల టౌన్, మార్చి 25 (మనం న్యూస్): తెలంగాణ బిసి స్టడీ సర్కిల్ అధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల బిసి స్టడీ సర్కిల్‌లో మార్చి 29 నుండి మే 20వ తేదీ వరకు గ్రూప్ వన్ పరీక్ష లకు ప్రిలిమ్స్ శిక్షణ తరగతులు అభ్యర్థులు ఈ నెల 28 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ వెంకటస్వామి సూచించారు. గతంలో 50 శాతం విద్యార్థులు మెయిన్స్ అర్హత సాధించిన వారు, గతంలో కోచింగ్ పొందినవారు అన్హారులని ఇంటర్ డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు ఉండి, కోచింగ్ పొందడానికి అర్హులని తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు భోజన వసతి కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే గ్రూప్4 పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థులు కూడా ఉచిత శిక్షణ అందించేందుకు బీసీ స్టడీ సర్కిల్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెంకటస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు డిగ్రీలో ప్రథమ శ్రేణిలో ఉతీర్ణతతో పాటు రూపాయలు ఐదు లక్షల రూపాయల సంవత్సరాదాయం కలిగిన వారు ఏప్రిల్ 2 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 08723-223004, 93188 8746కు సంప్రదించాలనిసూచించారు.

## ఘనంగా వివేకానంద స్కూల్ వార్షికోత్సవం







సుల్తానాబాద్, మార్చి 25 మనం న్యూస్: సుల్తానాబాద్ వివేకానంద స్కూల్లో శనివారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి విచ్చేసి విద్యార్థులు రానున్న రోజులలో మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే సుల్తానాబాద్ ఎస్ఐ ఉపేందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు చాలామంది ఫోన్లకి అడిక్ట్ ఉన్నారని వారిని మార్చే బాధ్యత తల్లిదండ్రుల పైన ఉపాధ్యాయుల పైన ఉన్నదని అన్నారు. పాఠశాల ఫౌండర్ బాలకృష్ణ ప్రసాద్ పిల్లలను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవీందర్,సుజాత,పాఠశాల ప్రిన్సిపల్ మధుసూధన్‌రెడ్డి,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ చందు,డిగ్రీ కాలేజ్,ప్రిన్సిపల్ కిరణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కౌశిక్




వీణవంక, మార్చి 25, (మనం న్యూస్): మండలంలోని బేతిగల్, కనపర్తి, నరసింగాపూర్, లస్మక్కపల్లి, వల్భాపూర్ గ్రామాలలో 24మంది లబ్ధిదారులకు శనివారం ప్రభుత్వ విప్,శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి వారిని కలిసి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాలసాధవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయ్‌భాస్కర్‌రెడ్డి,ఎంపిటిసిలఫోరం జిల్లా అధ్యక్షుడునాగిడి సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రమేష్,రఘుపాల్‌రెడ్డి, సౌజన్య తిరుపతిరెడ్డి, నర్సయ్య, మధుసూదన్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వీణవంక, మార్చి 25, (మనం న్యూస్): మండలకేంద్రంలోని 108 వాహనం డ్రైవర్ ఎండి.రిజ్వాన్ ఇటీవల మృ తిచెందాడు.శనివారం వీణవంక గ్రామ సర్పంచ్ నీల కుమారస్వామి చొరవతో గ్రామంలోని మిత్రులు, సన్నిహితులు,ప్రజాప్రతినిధులు కలిసి ఒక లక్ష 22వేల 500 రూపాయలను ఆర్థిక సహాయంగా మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.

## ఇండ్ల స్థలాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



శంకరపట్నం, మార్చి 25 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాలకు కేటాయించిన సర్వేనంబరు 23లోని మూడు ఎకరాల 20 గుంటల స్థలాన్ని ట్రైనీ కలెక్టర్ నవీన్ నికోలస్ శనివారం పరిశీలించారు. గతంలో ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన స్థలాలకు ఈ సందర్భంగా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గూడూరి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

ఇల్లంతకుంట, మార్చి 25, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్ లో శనివారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని విడనాడాలని, అప్పుడే ఉత్తమ ఫలితాలను సాధిస్తారన్నారు. వాణీనికేతన్ పాఠశాలను ప్రారంభించి 36సంవత్సరాలు గడిచి పోయా యన్నారు. ఇక్కడే చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నతస్థాయిలో ఉన్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉత్తమ విద్యార్థులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు దిగువ తరగతి విద్యార్థులు పరీక్షల మెటీరియల్ ను అందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణ డీలర్‌గా అవకాశమివ్వండి



మెట్‌పల్లి, మార్చి 25, (మనం న్యూస్): జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వేంపేట గ్రామంలో విజయలక్ష్మి పేరిట ఉన్న రేషన్ షాపుకు డీలర్ పనిచేసేందుకు తమకు అవకాశ మివ్వాలని కోరుతూ గ్రామానికి చెందిన తులసి అనిల్ కుమార్‌తో పాటు పలువురు గ్రామస్తులు పత్రికాముఖంగా ఆర్డీవోకు విజ్ఞప్తి చేస్తున్నారు. గత నాలుగు నెలల క్రితం సదరు దుకాణ రేషన్ డీలర్ విజయలక్ష్మి మృతి చెందిందని, ఆమెకు సంతానం లేని కారణంగా ఆమె భర్తను తాత్కాలిక డీలర్‌గా కొనసాగిస్తున్నారని తెలిపారు. గ్రామంలోని మరొకరికి డీలర్‌గా పనిచేసే అవకాశం కల్పిస్తే, ఆ కుటుంబానికి కూడా ఆధారం దొరుకుతుందని, ఈ విషయమై ఆర్డీవో సానుకూలంగా స్పందించి, గ్రామంలోని మరొకరికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేసిన వారికి ధన్యవాదాలు



వీణవంక, మార్చి 25, (మనం న్యూస్): మండలంలోని శ్రీరాముల పేట గ్రామం జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ గ్రామ పంచా యతీగా ఎన్నికైంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్యబాపు రావు మాట్లాడుతూతమ గ్రామం ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నికైనందుకు ఎంతో ఆనందంగా ఉందని, గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన ఉపసర్పంచ్ దామోదర్‌రెడ్డి, కోఆప్షన్‌సభ్యులు ,వార్డుసభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది,అధికారులకు,గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డురావడం పట్ల తమ గ్రామ ఖ్యాతి రాష్ట్రస్థాయిలో ఇనుమడింపచేసిందని అన్నారు.

## గ్రామంలోకి వచ్చిన దుప్పిపై కుక్కల దాడి

- రక్షించిన గ్రామస్తులు



కోనరావుపేట, మార్చి 25 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ సమీపంలోకి వచ్చిన ఒక దుప్పిని కుక్కలు వెంబడించి దాడి చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. దుప్పిపై కుక్కలు దాడి చేస్తున్న ఘటనను గమనించిన గ్రామస్తులు వాటి బారి నుండి దుప్పిని సురక్షితంగా కాపాడి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. అటవీ ప్రాంతంలోని వన్యమృగాల కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేయకపోవడం వల్లనే జంతువులు దాహార్తి కోసం గ్రామ పరిసరాల్లోకి వస్తున్నాయని పలువురు స్థానికులు పేర్కొన్నారు. వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో అడవులలో జంతువుల దాహార్తిని తీర్చేందుకు అటవీశాఖ అధికారులు నీటి తొట్టెలను ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడవులలో నీటి తొట్టెలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## వైద్యులపై లాఠీచార్జ్ హేయమైన చర్య

- ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు రామ్ కిరణ్



కరీంనగర్, మార్చి 25 (మనం న్యూస్): ఎన్నో లోటు పాట్లతో కూడిన ఆరోగ్య హక్కు చట్టాన్ని అప్రజా స్వామికంగా ఆమోదింపజేసిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజస్థాన్‌లో శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తున్న వైద్యులపై పోలీసులు జరిపిన లాఠీ ఛార్జ్, వాటర్ కాన్ ప్రయోగాలతో జరిపిన దాడి హేయమైన చర్య అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్ కిరణ్ పొలాస ఖండించారు. ఈ ఘటనలో గాయపడిన వైద్యులకు పూర్తి సానుభూతి, సంఘీభావం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలో చేసిన ఆరోగ్య హక్కు చట్టంలో ఎన్నో లోటు పాట్లు ఉన్నాయని, ప్రస్తుత చట్టంలో అత్యవసర రోగుల చికిత్స విషయంలో ఎన్నో జవాబు లేని ప్రశ్నలు ఉన్నాయన్నారు. దీని వల్ల వైద్యులకు, చిన్న వైద్యశాలలకు ఆర్థిక భారంతో పాటు, రోగి బంధువులు నుండి రక్షణ కరువవుతుందని, దీని వల్ల రోగులకు సరైన సమయంలో సరైన వైద్యం అందక పోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి చట్టాల వల్ల రోగికి నష్టం, సమాజంలో అసహనం, శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. పూర్తి స్థాయిలో నిపుణులతో చర్చించిన తర్వాత మార్పులు చేర్పులతో ప్రజలకు ఉపయోగపడేలా చట్టాన్ని రూపొందించాలని, అపుడే అందరికి న్యాయం చేసే విధంగా ఉంటుందని తెలిపారు.

## సీపీఆర్‌పై అవగాహన



గంభీరావుపేట, మార్చి 25 (మనం న్యూస్): ఒత్తిడితో కూడిన జీవనంతో ఎక్కువమంది గుండెపోటుకు గురవుతున్నారని గుండెపోటు పై అవగాహన ఉంటే ప్రాణహాని నుండి తప్పించవచ్చునని వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిపిఆర్ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి అవగాహన కల్పించారు. సిపిఆర్ విధానం ద్వారా గుండెపోటు నుండి ప్రాణాన్ని రక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిహెచ్ఓ రమేష్, వైద్యాధికారి సృజన, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్, అంజయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ పెద్దపల్లి

## సీపీఆర్‌పై అవగాహన సదస్సు



తిమ్మాపూర్, మార్చి 25, (మనం న్యూస్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా బ్రాంచి ఆధ్వర్యంలో శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో సిపిఆర్ టెస్టు పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిసి చంద్రశేఖర్ గౌడ్, ఎంవిఐ ఆర్.నాగలక్ష్మి, ఏఎంవిఐ వి.రజిని దేవి, రెడ్ క్రాస్ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, సెక్రటరీ ఉట్కూరి రాధాక్రిష్ణారెడ్డి, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, సెక్రటరీ ఉట్కూరి రాధాక్రిష్ణారెడ్డి లు మాట్లాడుతూ సిపిఆర్ టెస్టు ఆవశ్యకత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. చిన్న వయస్సు నుంచే గుండె సంబంధిత వ్యాధులు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కార్డియో పల్మనరీ రిసుస్టేషన్ తో గుండె పోటు వచ్చిన వ్యక్తులకు ప్రాణం పోసే అవకాశముంటుందన్నారు. ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డా. రాజేంద్రప్రసాద్ సిపిఆర్ పై పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు సిపిఆర్ పై అనుమానాలను నివృత్తి చేశారు. రక్తదానంతో ప్రాణధానం చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చరణసాయి, ఎంవిఐ సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



ఇల్లందకుంట, మార్చి 25, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్‌లు శనివారం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని సిరిసేడు గ్రామంలో ఎనిమిది మందికి, మల్యాలలో ఆరుగురికి, లక్ష్మాజిపల్లిలో ఒకరికి, మండల కేంద్రంలో ఐదుగురికి చొప్పున మొత్తం 20 మందికి వారి ఇంటి వద్దకు వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు దంసాని విజయకుమార్, ఉప సర్పంచ్ తిరుపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్‌స్వరన్ రెడ్డి, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## కన్నవారి కలలను సాకారం చేయాలి

- పట్టుదలతో చదవి ఉన్నత స్థానంలో నిలువాలి
- వైస్ ఎంపిపి శ్రీదేవి



రామగిరి, మార్చి 25 (మనం న్యూస్): కన్నవారి కలలకు సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి భాస్కర్ అన్నారు. మండలంలోని బేగంపేట హైస్కూల్‌లో పదోతరగతి పరీక్షలకు సిద్ధమైన 49 మంది విద్యార్థులకు శనివారం ఆమె పరీక్షా ప్యాడ్‌లు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదోతరగతి పరీక్షలు ఎంతో కీలకమైనవని,తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకునే సమయమన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో నిలువాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రయోజకులైతే ఇటు కన్నవారికి, అటు ఉపాధ్యాయులతో పాటు ఊరికి మంచి పేరు వస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించి జిల్లాలో ఆదర్శంగా నిలువాలని ఆమె ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు మాదరబోయిన శారధ కుమార్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ బుర్ర పద్మశంకర్,గాజుల ప్రశాంతి,కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం, విద్యాకమిటీ చైర్మన్ కట్ట శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు మహేందర్,నాయకులు కుమారస్వామి, కొలిపాక సత్తన్న, బుర్ర ముత్యాలు, కాపురబోయిన భాస్కర్, మెడ గొని రాజన్న, కాట అనిల్, లక్ష్మణ్, మల్లేష్, రాయమల్లు, సమ్మయ్య, స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులకు ముగిసిన యోగా శిక్షణ



రాజన్న సిరిసిల్ల, మార్చి 25 (మనం న్యూస్): జిల్లాలోని పిడి, పిఈటిలకు ఈ నెల 20 తేదీ నుంచి ప్రారంభించిన యోగా శిక్షణ తరగతులు శనివారం ముగిసాయి. అరుణ యోగ రీసెర్చ్ అకాడమీ నుండి శిక్షకులు యశ్వంత్, సాయిరత్నలు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు ధ్యానం, ప్రాణాయామం, యోగాసనాలు, సూర్య నమస్కారాలు మొదలైన అంశాలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ యోగ శిక్షణను పొందిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లోని విద్యార్థులకు ఏకాగ్రత, ఒత్తిడిని ఎదుర్కోవడం వంటి వాటిలో తర్ఫీదు ఇవ్వాలన్నారు. తద్వారా విద్యార్థులు వారి అభ్యసన స్థాయిలను మెరుగు పరచుకోవచ్చని సూచించారు. యోగ గురువు అరుణ మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. ఐదు రోజులపాటు జరిగిన శిక్షణలో మోడల్ స్కూల్, కేజీబీవీ, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు ఆయిల్‌పామ్ డైరీ అందజేసిన జడ్పీటీసీ

దమ్మపేట, మార్చి 25 (మనం న్యూస్) : ఈరోజు కొత్తగూడెంలో నూతన కలెక్టరేట్లో ఆయిల్ పామ్ డైరీని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి అందజేసిన దమ్మపేట జడ్పిటిసి శ్రీపైడి వెంకటేశ్వరావు హార్టికల్చర్ జెడి మరియన్న. వారితో తెలంగాణ ఆయిల్ ఫామ్ డైరెక్టర్ కొయ్యల అచ్యుత్ రావు దమ్మపేట ఎంపీపీ సోయం ప్రసాద్ నూతన డైరీని ఆవిష్కరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన డా.గడల



పాల్వంచ టౌన్, మార్చి 25 (మనంన్యూస్) : శనివారం పాల్వంచలోని బొల్లోరిగూడెం ప్రభుత్వ పాఠశాలలో 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యంతో కూడిన ఉత్తమమైన ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులు అన్నిటికంటే ముఖ్యంగా ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. తోటి జీవుల పట్ల కరుణ కల్గి ఉండాలన్నారు. డా.జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా.గడల శ్రీనివాసరావు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8,9,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి అంకిత భావంతో తమ లక్ష్యాలను నిర్దేశించుకొని, సాధించాలని పేర్కొన్నారు. అదేవిధంగా తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి స్థాయికి చేరానని విద్యార్థులందరు అదే విధంగా కృషి చేయాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. భగవంతుడు మనకిచ్చిన తెలివితేటలు తోటి వారిని ఇబ్బంది పెట్టకుండా అన్ని జాతులనూ ప్రేమించడం నేర్చుకోవాలని సూచించారు.

## నిరుద్యోగ మహాధర్నాకు తరలివెళ్ళిన బీజేపీ శ్రేణులు



తొర్రూరు, మార్చి 25 (మనం న్యూస్) : టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కు తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరిగింది.బీజేపి మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు గారు జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లిక్కర్ రాజ్యం, లీకేజీల రాజ్యం నడుస్తోందని ఆరోపించారు.లక్షలాది మంది నిరుద్యోగులు పగలనక,రాత్రనక, కష్టపడి హాస్టల్లో ఉండి చదువుకుంటే కేసీఆర్ సర్కారు అసమర్థ పాలన వల్ల నిరుద్యోగ యువత భవిష్యత్తు బుగ్గి పాలయింది అని తెలిపారు. స్వాక్షాత్తు ముఖ్యమంత్రి కొడుకు కేటీఆర్ పీఎ ఈ పేపర్ లీకేజీ కేసులో ఉండడంతో ఈపేపర్ లీకేజీ కేసులో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని తేలింది అని, నైతిక బాధ్యత వహించి కేటీఆర్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు.నిరుద్యోగుల ఉసురు తగిలి కేసీఆర్ సర్కారు పతనం తథ్యం అని తెలిపారు.పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా నాయకులు,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, బొమ్మనబోయిన కుమార్, రాయపురం రాజకుమార్,జలగం రవి,సింగారపు సతీష్, సిరికొండ సంపత్, పల్లె సందీప్, శివ, ధరావత్ సుమన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

- అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య



తొర్రూరు, మార్చి 25 (మనం న్యూస్) : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యమని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు ఎక్కువగా తీసుకోవాలని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. పోషక పక్వాడ వేడుకలలో భాగంగా శనివారం మండలంలోని అమ్మాపురం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీస్త్రీలు, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ కడెం యాకయ్య పాల్గొని ఆరు నెలల పిల్లలకు అన్న ప్రాసన మరియు మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆహారంలో చిరుధాన్యాలు అయిన కొర్రలు, సజ్జలు, జొన్నలు, సామలు, రాగులు వంటి వాడకం ఎక్కువగా తీసుకోవాలని, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు చిరుధాన్యాల భోజనం తీసుకుంటే వారిలో పెరుగుదల, ఆరోగ్యం బాగుంటుందని, దీనితో పాటు పాలు, గుడ్లు, తాజా ఆకుకూరలను క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ఇంటి వద్ద చిరుధాన్యాలతో వంటలు చేసుకోని తినాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో అంగన్వాడిలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె గౌస్యా, ఏఎన్ఎం కమల, శారద, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పద్మ, కవిత, సరోజన, అలివేలు, సరస్వతి, వసంత మరియు ఆయాలు మరియు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# 27 ఆదర్శ గ్రామ పంచాయతీలకు జిల్లా, జాతీయ స్థాయి అవార్డుల ప్రదానోత్సవం

- గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచులు, కార్యదర్శులు మరింత కృషి చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (మనం న్యూస్): గ్రామ స్వరాజ్య పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఐడిఓసి మీటింగ్ హాల్లో దీన దయల్ ఉపాధ్యాయ పంచాయితీ సతత వికాస్ పూర్ స్ కార్ అవార్డుల ప్రదానోత్సవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి వెలిగించి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అవార్డులలో 1వ స్థానం దక్కించుకున్నదని తెలిపారు. వనపర్తి జిల్లా అని రంగాలలో అభివృద్ధి సాధించడానికి అధికారులు కృషి చేయాలన్నారు. గత తొమ్మిది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని మంత్రి తెలిపారు చాలా రాష్ట్రాలలో కనీసం టాయిలెట్స్ కూడా లేని పరిస్థితి నెలకొంది అన్నారు. కోవిడ్ సమయంలో జిల్లా యంత్రాంగం పంచాయతీ సిబ్బంది వైద్య ఆరోగ్య శాఖ ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు. సర్పంచులు కార్యదర్శులు ప్రణాళిక అబద్ధంగా ముందుకు పోవాలని సూచించారు. కేంద్రం అవార్డులలో తెలంగాణాకు 19 అవార్డులు దక్కినవి మనం గర్వ పడాలి మనం ముందు ఉన్నాము జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు అవార్డులు పొందవచ్చు అని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా 27 మంది అవార్డులు పొందిన వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ గత సంవత్సంం చేసిన కృషికి ఫలితంగా 27 గ్రామపంచాయతీలో జాతీయస్థాయిలో అవార్డులు రావడం అభినందనలు. ఈ కార్యక్రమంలో పేదరిక నిర్మూలన ఆరోగ్యకరమైన పిల్లల స్నేహపూర్వక మహిళ స్నేహపూర్వక క్లీన్ అండ్ గ్రీన్ సూపర్ పాలన నీటి సమృద్ధి స్వయం సమృద్ధి సామాజిక భద్రతా వంటి 9 అంశాలలో ఎంపిక చేసిన గ్రామపంచాయతీలకు ప్రథమా ద్వితీయ తృతీయ బహుమతులను గ్రామ సర్పంచులు గ్రామ కార్యదర్శులకు షీల్డ్, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి,జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ఆర్డీవో పద్మావతి, జడ్పీ సీఈవో శ్రవణ్ కుమార్ డిపిఓ సురేష్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లి టౌన్, మార్చి 25 (మనం న్యూస్ ): టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ పిలుపు మేరకు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని అక్రమంగా రద్దు చేసి అనర్హత వేటు వెయటాన్ని నిరసిస్తూ ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను సత్తుపల్లి బోస్ బొమ్మ సెంటర్‌లో శనివారం ఉదయం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రావి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్ర పేరుతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరుకు మొత్తం నాలగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజాదరణ పొందితే తట్టుకోలేక కక్ష్య పూరితంగా నరేంద్రమోడి ప్రభుత్వం రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసిందన్నారు. మామూలు పరువు నష్టం దావా కేసులో క్రింది కోర్టు శిక్షవిధించంగనే అప్పీలు వెళ్ళి న్యాయం పొందే అవకాశం ఉన్నా పార్లమెంటు సెక్రెటరీ వెంటనే రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయటం దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అని నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో పెద్ద పెద్ద నేరాలు చేసిన వ్యక్తులు వివిధ కోర్టుల్లో శిక్షపడిన వ్యక్తిలు అప్పీలు కి వెళ్ళి యదేచ్ఛగా పార్లమెంట్‌కి హాజరవుతుంటే వారి పైన బిజెపి ప్రభుత్వం ఎటువంటి అనర్హత వేటు వేయలేదని రాహుల్ గాంధీ పైన కక్ష్య పూరితంగా వేటు వేయటం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. రాహుల్ పై వేసిన అనర్హత వేటును ఎత్తివేయకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ,సత్తుపల్లి మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఫజల్ రహ్మాన్ బాబ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంభంపాటి కాంతారావు, సత్తుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా సహ కన్వీనర్ ఎండి సమద్,జాతీయ బిసి సంఘం ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి డాక్టర్ రాజ బోయిన ప్రసాదరావు, సత్తుపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు మోరుబోయిన ప్రసాద్ యాదవ్, ముద్దు కృష్ణా రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గల్లాతో నాకు ప్రాణహాని

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కట్టెల అక్రమ రవాణా పై దర్యాప్తు జరపాలి
- బాధితుడు గాడి కొయ్య హనుమంతరావు




ఖమ్మం, మార్చి 25 (మనం బ్యూరో) : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ వల్ల తనకు ప్రాణహాని ఉందని జిల్లాలోని వైరా మండలం పాలడుగు గ్రామనివాసి గాడికోయ హనుమంతరావు ఆరోపించారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో హనుమంతరావు మాట్లాడారు. గత పది సంవత్సరాల నుండి తనకు గల్లాతో పరిచయం ఉందని, తాను గల్లాకు వరుసకు సోదరుడు అయినటువంటి రవి దగ్గర డ్రైవర్గా పనిచేశానని వెల్లడించారు. కొన్ని వ్యక్తిగత కారణవల్ల తనపై గల్లా కక్ష కట్టారని విమర్శించారు. ఆనాటి నుండి తననీ గల్లా వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, ఆయన కారణంగా తాను ఒకసారి ఆత్మహత్య ప్రయత్నం చేశానని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల క్రితం బండి లక్ష్మణ్ అనే కట్టెల వ్యాపారి బోనకల్, మధిర పరిధిలో వ్యాపారం నిర్వహిస్తుంటాడని, నాలుగు రోజుల క్రితం సీతానగరంలో అక్రమంగా నరికి రవాణా సిద్ధమైన టేకు మొద్దులను లారీలతో రవాణా చేస్తుండగా తాను అడ్డుకొని, ఫారెస్ట్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం చేరవేయడంతో వారు టేకు మొద్దుల రవాణాకు సిద్ధమైన లారీని స్వాధీనం చేసుకొని, నిఘా పెట్టారని వెల్లడించారు. ఈ కారణంగా ఆ రాత్రి తనను లక్ష్మణ్ మనుషులు కర్రలతో దాడి చేయడానికి వెంబడించగా, తన స్నేహితుల కారణంగా తప్పించుకున్న నని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మరియు కట్టెల వ్యాపారి లక్ష్మణులు అక్రమంగా బినామీ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. గల్లా తో పాటు లక్ష్మణుల కారణంగా తనకే కాకుండా తన స్నేహితులను కూడా టార్గెట్ చేశారని, అక్రమంగా కేసులు నమో చేయడంతో పాటు బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పుడే కాక భవిష్యత్తులో సైతం తనకు గల్లా సత్యనారాయణతో ప్రాణహాని ఉందని వెంటనే నిందితులైన గల్లా సత్యనారాయణ, లక్ష్మణులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తనకేదైనా అయితే దానికిగల్లా సత్యనారాయణ మాత్రమేనని స్పష్టం చేశారు. ఫారెస్ట్ అధికారులు అక్రమ రవాణా టేకు మోద్దుల కేసు విషయంలో కేసును నీరు గాడ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయపై దృష్టి సారించి తనకు న్యాయం చేయాలని బాధితుడు హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాగరాజు, జానీ పాష తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికి కర్త కర్మ క్రియ మహిళలే

- ఏపిఎం నరేంద్ర కుమార్



పెద్దవంగర, మార్చి 25 (మనం న్యూస్) : సృష్టికి కర్త కర్మక్రియ మహిళలే అని ఏపిఎం నరేంద్ర కుమార్ అన్నారు, సోమవారం మండలంలోని, చిట్యాల గ్రామ రైతు వేదికలో నిర్వహించినటువంటి కుట్టుమిషన్ల శిక్షణ ముగియడంతో, శిక్షణ తీసుకున్న మహిళలందరికీ ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. శిక్షణ ముగించుకున్న అనంతరం వీరికీ ఉచితంగా కుట్టు మిషన్ అందించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాయ సహకా రంతో నిర్వహిస్తున్న ఈ కుట్టు మిషన్ల శిక్షణ గ్రూప్‌కి 50 మంది చొప్పున శిక్షణను ఇస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏపిఎం నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఎగ్జామ్ రాసిన వారందరికీ సోమవారం రోజున మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. తర్వాత వీరికి ఇంచార్జిగా ఉన్నటువంటి సిసి సుధా కర్ మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ పొంది భవిష్యత్తులో ఎవరిపైన ఆధారపడకుండా తనే కొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా ఈ శిక్షణ నిర్వహించామని తెలిపారు. ఈ ఎగ్జా మ్ నిర్వహించిన తర్వాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ఎంతో విలువైన సర్టిఫికెట్‌ని అందజేస్తామని తెలియజేశారు.మహిళల పేదరికాన్ని తగ్గించడానికి నిరూపితమైన మార్గం, కుట్టు మిషన్ శిక్షణ 50 మంది పేద మహిళలకు వ్యాపార మూలధనాన్ని అందించడానికి వీలు కల్పించి, ఉపాధి కల్పించే విధంగా, వరంగల్ లో ఉన్నటువంటి టెక్స్టైల్స్ పార్కును కూడా సందర్శించడం జరిగిందని తెలియజేశారు. ట్రైనర్ తగరు శ్రీలత, శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ, మాకు ఈ అవకాశం ఇచ్చిన మంత్రికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఎక్కడ లేని విధంగా మా ఈ పాలకుర్తి నియోజకవర్గంలో మాకు ఈ అవకాశం ఇవ్వడం అదేవిధంగా మా శిక్షకులు మాకు అన్ని విధాలుగా సహాయం చేస్తూ మా కాళ్ళపై మేమే నిలబడే విధంగా మరియు ఈ శిక్షణ తర్వాత మేము ఇంకొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగామని మాకు ఎంతో ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సపోర్టు ట్రైనర్ మమత, స్వాతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాము తండా గ్రామ పంచాయతీకి జాతీయ అవార్డు



డోర్నకల్, మార్చి 25 (మనం న్యూస్) : డోర్నకల్ మండలంలోని రాము తండా గ్రామపంచాయతీకిగాను జాతీయస్థాయిలో జాతీయ అవార్డు దక్కినందుకు రాము తండ గ్రామ సర్పంచ్ బద్రు నాయక్ మాట్లాడుతూ తమ గ్రామానికి జాతీయస్థాయిలో జాతీయ అవార్డు దక్కినందుకు ఎంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం డోర్నకల్ నియోజకవర్గం కొరివి మండలంలో ఎంపీడీవో ఆఫీస్‌లో జరగగా ముఖ్యఅతిథిగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్ పాల్గొని అవార్డు అందజేశారు. అహర్నిశలు శ్రమించి గ్రామాన్ని ముందుండి నడిపించిన గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్ కు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బద్రు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు దక్కడం తన ఒకరి కృషి వల్ల సాధ్యం కాలేదని గ్రామ కార్యదర్శి, గ్రామ సిబ్బంది వారి కృషి ఎనలేనిదని గ్రామ వార్డుమెంబర్లు గ్రామప్రజల సహకారంతో జాతీయ గ్రామపంచాయతీ అవార్డు దక్కిందని వ్యక్తపరిచారు. ఈ అవార్డును గ్రామ ప్రజలందరికీ అంకితం ఇస్తున్నట్టు గ్రామసర్పంచ్ ఆనందం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి జాతీయ అవార్డు దక్కడంపై రాముతండా గ్రామ టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నునావత్ శ్రీనివాస్ నాయక్ నునావత్ రాంబాబు (కరోబారి) గ్రామ సర్పంచ్ బద్రు నాయక్ కు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.



## చిరుధాన్యాల వల్ల మనిషికి ఎంతో ఆరోగ్యం

- జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత

దమ్మపేట, మార్చి 25 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామంలో రైతు వేదిక నందు జరిగిన కార్యక్రమంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో మిల్లెట్ మాల్స్‌తో చేసిన వివిధ రకాల పదార్థాలను ప్రదర్శించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు పండ్లు పాలు గుడ్లతో పాటు చిరుధాన్యాలు ఆహారంలో చేర్చుకొనడం ద్వారా చాలా ఆరోగ్యంగా జీవిస్తారని ఆమె తెలియజేశారు అలాగే అంగన్వాడి సేవలను మరింత మెరుగుపరచాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచనలు చేయడం జరిగింది తదనంతరం స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీ జ్యోతి ఎంపీపీ సోయం ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు ఉప సర్పంచ్ రెడ్డి మల్ల నాగయ్య దొడ్డకుల రాజేశ్వరరావు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా చిల్లపల్లి



సత్తుపల్లి టౌన్, మార్చి 25 (మనం న్యూస్): శనివారం సత్తుపల్లి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. దానిలో భాగంగానే సత్తుపల్లి పట్టణానికి చెందిన చిల్లపల్లి మాధవరావుని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని శ్రీనివాస్ అందజేశారు చిల్లపల్లి మాధవ గౌడ సంఘ నాయకులుగా ప్రస్తుతం లారీ డ్రైవర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఉన్నారని, గత ఐదు సంవత్సరాలుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తున్నారని శ్రీనివాస్ తెలిపారు అనంతరం సత్తుపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాయల కోటేశ్వరరావు ఖమ్మం జిల్లా కార్యదర్శిగా గుడిదా రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా వీరివాడ నాగభూషణం, సత్తుపల్లి మండల కార్యదర్శిగా పరాంకుశం భాస్కరరావు లకు నియామక పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిన్నవల్లి రంగారావు, ఉపాధ్యక్షులు పల్లె రామకృష్ణ, నియోజకవర్గ గౌరవ సలహాదారులు మార్బుల్ రామకృష్ణ, వెంకటేశ్వరరావు, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెజవాడ సాయి శేషు,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, నంగునురి వసంత్ కుమార్, బీసీ యూత్ సత్తుపల్లి ప్రధానకార్యదర్శి వంగా సుభాష్ గౌడ్,బీసీ యూత్ పెనుబల్లి మండల అధ్యక్షులు బజ్జురి గోపి, బీసీ యూత్ సత్తుపల్లి ఉపాధ్యక్షులు చెక్కిలాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల చిట్టమ్మ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే సండ్ర




సత్తుపల్లి టౌన్, మార్చి 25 (మనం న్యూస్): సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామానికి చెందిన కంచర్ల నాగయ్య మాతృమూర్తి కంచర్ల చిట్టమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై చిట్టిమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా గెలిపించండి

- మీ నమ్మకాన్ని వమ్ము చేయను
- ప్రజా సేవకుడిగా అహర్నిశలు కృషి చేస్తున్న
- ఆర్యవైశ్య కుల సంఘా అభివృద్ధి చేయడం నా ప్రధాన లక్ష్యం
- సమస్యలు పరిష్కరించడానికి మీతో ఉంటా
- జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష అభ్యర్థి బచ్చు పురుషోత్తం

నిజామాబాద్ మార్చి 25 (మనం న్యూస్): జిల్లా ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య అనుబంధ సంస్థ ఎన్నికలు జరుగుతున్నందుకు ఆనందంగా ఉంది. గత 16 సంవత్సరాలుగా జరగని ఈ సంవత్సరం నుంచి జరగని ఈ ఎన్నికలు నేను ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహాయ సహకారాలతో ఎలాగైన. అందులో భాగంగానే ఈ 2023-2024 గాను వచ్చే నెల (ఏప్రిల్) 2 ఆర్యవైశ్య అనుబంధ సంస్థల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా ఆర్యవైశ్య అనుబంధ సంస్థల ఎన్నికల్లో నేను బచ్చు పురుషోత్తం అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. జిల్లా ఆర్యవైశ్య సంఘంలో కోశాధికారిగా ఉంటూ నా హయాంలో కల్యాణ మండపం, కిషన్ గంజ్ లో ఉన్న అనుబంధ సంఘానికి కన్వీనర్ గా ఉంటూ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్త సహాయ సహకారాలతో ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులను సమకూర్చుకొని నూతన భవన నిర్మాణం చేయడం జరిగింది. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా మార్చంట్ అసోసియేషన్ కోశాధికారుగా ఉంటూ ఎక్కడలేని విధంగా అతిపెద్ద భవనం నిర్మాణం చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా మార్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి మౌలిక వసతులు అందరు సహాయ సహకారాలతో చేయడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య సంఘాలకు అధికంగా వివాహ శుభకార్యాలు, చదువులో వెనుకబడ్డ ఆర్యవైశ్యులకు ఫీజు రూపంలో ఆర్థిక సాయం అందజేయడం



జరిగిందన్నారు. అంతేకాకుండా గుడి గోపురాలకు, సంఘాలకు తన వంతు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరిగింది అన్నారు. గతంలో కూడా ఆర్యవైశ్య సంస్థ సభ్యుల కీర్తిని సమాజానికి తెలిసే విధంగా రెండు ప్రయాణికుల ప్రాంగణం, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు లాప్టాప్లు, పేద ప్రజలకు మంచినీటి సౌకర్యం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఆర్యవైశ్య సంఘం సభ్యులకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా తనను గెలిపిస్తే ప్రతి మూడు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి సంఘం సభ్యులైన ఏ ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన కష్టసుఖాలు పంచుకునేందుకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని భరోసా ఇస్తున్న. ఆర్యవైశ్య సంఘంలోని ప్రతి సభ్యుడు జరుగుతున్న ఎన్నికల్లో నాకు అధ్యక్షుడి. తో పాటు నా పానల్ సభ్యులకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నా యొక్క మనవి. ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడు అభ్యర్థి బచ్చు పురుషోత్తం.

## జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు కేటాయించాలి

మాడుగులపల్లి, మార్చి 25 (మనం న్యూస్): మండల పరిధిలోని ఆగమొత్కూర్ గ్రామంలో, శనివారం జరిగినటువంటి మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభకు హాజరైన మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావుకు మాడుగుల పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుకు మండల జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు వల్లపు దాస్ రమేష్,దర్శనం శీను, దర్శనం రాంబాబు, షేక్ రసూల్, గంట రవి, చిట్యాల సైదులు , పొదిల్ల నాగరాజు, బొంగర్ల చక్రపాణి , సైదులు, పందిరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డు-2023

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 25 (మనం న్యూస్): పి.ఏ.పల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున 'దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్' సతత్ వికాస్ పురస్కార్-2023 లో భాగంగా కొన్ని కేటగిరీలలో ఉత్తమ పంచాయతీలకు అవార్డులు రావడం జరిగింది.పోల్కంపల్లి గ్రామ పంచాయతీకి రెండు కేటగిరీలలో ప్రథమ అవార్డు మరియు ద్వితీయ అవార్డులు సర్పంచ్ కడారి శ్రీనివాస్ యాదవ్ కి మండల యంపీపీ గారి చేతులమీదుగా ఈ అవార్డ్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి ప్రతాప్ రెడ్డి, యంపీడివో మోహన్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం పాల్గొనడం జరిగింది.సర్పంచ్ గారు మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీకి ఈ అవార్డు రావడానికి సహకరించిన పాలక వర్గం సభ్యులకు, కార్యదర్శి శ్రీశైలం గారికి గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం

భువనగిరి, మార్చి 25 (మనం న్యూస్): భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో నీరు పేద కుటుంబానికి చెందిన గుమ్మడి లక్ష్మి శనివారంరోజు ఉదయం రైలుపట్టాలు అటువైపు దాటుతుండగ రైలు ఢీకొని చనిపోవడం జరిగింది. ఆమె దహన సంస్కారాలకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు మాజీ కౌన్సిలర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ మృతురాలి కుమారుడు గుమ్మడి వెంకటేష్ కు అందజేశారు. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది. ఆయనతోపాటు కాలనీ వాసులు సతీష్, శ్రీధర్, గౌస్, సుధీర్, సాయి, ఎల్లేష్, అభినయ్, మహేందర్, మహిళలు ఉన్నారు.

## రాహుల్‌పై అనర్హత వేటు ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపే

పాల్వంచ టౌన్, మార్చి 25 (మనం న్యూస్): రాహుల్ గాంధీ పై పార్లమెంటు నుంచి బహిష్కరణ వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ తీవ్రంగా ఖండించారు ఈ సంధర్భంగా ఆయన శనివారం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నందు వజ్ర హోటల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటి రోజు, ఇది మోడీ దూరాహంకారనికి,నియంతృత్వానికి పరాకాష్ట గా మోడీ పాలన ఎమర్జెన్సీని మించిపోయింది.దగాకోరుల కోసం ప్రతిపక్ష నేతలపై అనర్హత వేటువేసి మోడీ పతనానికి కొనితెచ్చుకుంటున్నారని అన్నారు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం,బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం పెరికిపంద చర్యని స్వాతంత్రం తెచ్చిన కుటుంబంలోని రాహుల్ గాంధీకే రెండు ఏళ్ల శిక్ష విధిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని రాజ్యాంగబద్ధ సంస్థలను దురుపయోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును సైతం తమ హేయమైన చర్యలకోసం మోదీ ప్రభుత్వం వినియోగించుకోవడం అవమానకరం అని ప్రతిపక్ష నాయకులను వేధించడం పరిపాటిగా మారిపోయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కాపా శ్రీను,సోషల్ మీడియా కోఆర్డినేటర్ షఫీ, పట్టణ మండల యూత్ నాయకులు హెచ్ మధు,భూక్య గిరి ప్రసాద్,జిల్లా నాయకులు గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమానికి నిత్యావసర సరుకుల వితరణ

మధిర, మార్చి 25 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు పి రామచంద్రరావు సారథ్యంలో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి 12 వేల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను తెలంగాణ రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు చేతులమీదుగా అందజేసి అనాధ ఆశ్రమంలో అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఏవి రమణారావు , పెద్దలు ఇరుకుల్ల లక్ష్మీనరసింహారావు , పద్మావతి ,బాబ్ల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నిత్యవసర సరుకులను వితరణగా అందజేసిన తెలంగాణ రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి రామచంద్రరావుకి , సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్ కె కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు నాందేడ్ జిల్లాలో కేసీఆర్ బహిరంగ సభ

నిజామాబాద్, మార్చి 25 (మనం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బహిరంగ సభ పనులను ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆదివారం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా 'లోహ 'పట్టణంలోని భైల్ మైదానంలో సాయంత్రం 5:00 గంటలకు నిర్వహించే బహిరంగ సభకు బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సభ కు హాజరవుతున్నారని నిర్వాహకులు నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు , ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమేర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో గత ఫిబ్రవరి 5న జరిగిన బహిరంగ సమ్మెల సభ విజయవంతమైన విషయం తెలిసిందే. ఆదివారం జరిగే బహిరంగ సభలో మహారాష్ట్రలోని వివిధ పార్టీలకు సంబంధించిన మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు సర్పంచులు వివిధ సొసైటీలకు సంబంధించిన చైర్మన్లు ,డైరెక్టర్లు , కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు సూచించారు. ఈ బహిరంగ సభలో సుమారు లక్షన్నరపైగా కార్యకర్తలు, ప్రజలు హాజరవుతున్నారని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకర్షితులై మహారాష్ట్రలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని వారు సూచించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్రలో అత్యధికంగా ఎంపీ ఎమ్మెల్యే, సీట్లు సాధించడం ఖాయమని వారు స్పష్టం చేశారు. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించడం లేదని, ప్రజలకు సరైన సంక్షేమ పథకాలు అందించే నాయకుడు కేవలం కేసీఆర్ మాత్రమేనని భావించి ఎంతో ఉత్సాహంగా బహిరంగ సభలో చేరేందుకు ఇక్కడి ముఖ్య నాయకులు ప్రజలు కార్యకర్తలు ఆసక్తి చూపుతున్నారని వారు సూచించారు. ఈ బహిరంగ సభ సుమారు 28 ఎకరాల్లో మైదానంలో నిర్వహించుకోవడం జరుగుతుందని వారు అన్నారు. నాందేడ్ జిల్లాలో జరగనున్న బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన మరియు సభ ఏర్పాట్లను పరిశీలించిన జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ , ప్రభుత్వ విప్ బాల్క సుమన్ , ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి , షకీల్ అమేర్‌లు ఉన్నారు.



# జిల్లా పోలీస్ కమిషనర్‌కు ఘన సన్మానం

నిజామాబాద్ క్రైమ్, మార్చి 25 (మనం న్యూస్): నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజుకు ఘన సన్మానం జరిగింది . శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజును నిజామాబాద్ ట్రాఫిక్ కానిస్టేబుల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి బహుమతిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుళ్లు మాట్లాడుతూ.. నీతికి నిజాయితీకి మారుపేరుగా ఒక సంవత్సరం మూడు నెలల్లో నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా పనిచేసే మంచి పేరును సంపాదించిన కె ఆర్ నాగరాజు కు వెలవెల్ల రుణపడి ఉంటామని అలాగే ఆయన అడుగుజాడల్లో ఆయన సూచనల మేరకు నడుచుకుంటామని ఈ సందర్భంగా వారు వివరించారు.

మార్చు 31న పదవి విరమణ పొందుతున్న సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ నాగరాజును కలిసినందుకు సంతోషంగా ఉందన్నారు. మరోవైపు వెళ్తున్నందుకు బాధగా



కూడా ఉందన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ నాగరాజు ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తామన్నారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని అందులో భాగంగానే నిజాంబాద్ పోలీస్ కమిషనర్ గా పనిచేసి పదవి విరమణ పొందుతున్న కేఆర్ నాగరాజు కు ట్రాఫిక్ కానిస్టేబుళ్లు నర్సింగ్, ప్రమోద్, సాయన్న, ఉదయ్, లక్ష్మణ్ అబ్బులు, రవి, సుభాష్లు, కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికే ప్రమాదం

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్, మార్చి 25 (మనం ప్రతినిధి): రాహుల్ గాంధీ వేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదం కారమని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో, దేశాన్ని అభివృద్ధి చేయడంలో రాహుల్ గాంధీ కుటుంబం పాత్ర ఎంతో ఉందని, దేశం కోసం రాహుల్ గాంధీ కుటుంబంలో ఇందిరా గాంధీ ,రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించారని,నీరవ్ మోడీ ,లలిత్ మోడీ భారతదేశ సంపదను దోచుకుని విదేశాలకు వెళితే దానిని ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీ పై కేసు పెట్టడం సరైనది కాదని, బిజెపి నాయకులు రాహుల్ గాంధీ ని పప్పు అని, సోనియా గాంధీ ని దేశ వాసి కాదని మాట్లాడితే తప్పులేదు కానీ దేశాన్ని దోచుకున్న వారి గురించి మాట్లాడితే కేసులు పెడతారా అని సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. అదానికి 12 లక్షల కోట్ల ప్రజలదనాన్ని నరేంద్ర మోడీ కట్టబెట్టాడని ,పార్లమెంటులో మోడీకి అదానికి ఉన్న సంబంధం గురించి రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే దానికి సమాధానం ఇవ్వలేదని ,పార్లమెంటులో రాహుల్ గాంధీ గారిపై అనర్హత వేయడం చాలా బాధాకరమని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. ఎన్నికల సమయంలో జీరో అకౌంట్ ఉన్న ప్రతి ఖాతాలో 15 లక్షలు ఇస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి గెలిచారని ఇలాంటి తప్పుడు హామీలపై ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని, రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తే దానిని ఆపడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో పాదయాత్ర చేశారని ,భారత్ జోడొ పాదయాత్రతో రాహుల్ గాంధీ కి వస్తున్న ప్రజల మద్దతును స్పందనను చూసి ఓర్వలేక ఇలాంటి చర్యలకు బిజెపి పూనుకుందని ఆయన అన్నారు. దేశాన్ని దోచుకున్న వారిని దొంగలు అంటే కేసులు పెట్టడం సరైనది కాదని ఆయన అన్నారు.రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం అంటే బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని,రాహుల్ గాంధి పై మోదీ ప్రభుత్వం కక్ష సాధింపుకు పాల్పడుతోందని,దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి పోరాడుతున్నారని,అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా రాహుల్ గాంధీ పోరాటం చేయడం ప్రధాని మోదీకి కంటి మీద కునుకులేకుండా చేసిందని,ఆదానీ వ్యవహారాన్ని పార్లమెంటులో ఎండగడుతున్నందుకే బీజేపీ రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని,అదానీ వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే.. రాహుల్ గాంధీని బీజేపీ టార్గెట్ చేసిందని,రాహుల్ గాంధీ పై లోక్సభ సెక్రెటరీ అనర్హత వేటు వేయడం దుర్మార్గం అని, కోర్టు కూడా 30 రోజులు అప్పీల్‌కు టైం ఇచ్చింది.. అయినా హడావుడిగా రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమే అని,ఈ కుట్రను న్యాయపోరాటం ద్వారా కాంగ్రెస్ ఛేదిస్తుందని సుదర్శన్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హంధన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరికొండ గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం కొత్తగూడెం

## సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన స్పీకర్, జిల్లా కలెక్టర్



నిజామాబాద్, మార్చి 25 (మనం ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద సుమారు రూ.120 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న రిజర్వాయర్, కాలువల నిర్మాణ పనులను శనివారం రాష్ట్ర శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్న పనులు కావడంతో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తన ప్రత్యేక టాప్ లెస్ వాహనం లో కలెక్టర్ తో కలిసి రిజర్వాయర్ పనులను క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. దట్టమైన అటవీ ప్రాంతంలో గుట్టల మధ్యన నిర్మాణం అవుతున్న సిద్ధాపూర్ రిజర్వాయర్ వల్ల చేకూరే ప్రయోజనాల గురించి, దీని ఆవశ్యకతను స్పీకర్ పోచారం కలెక్టర్ కు తెలియజేశారు. ఎలాంటి సాగునీటి వసతి లేని తండాలు, అంతకుముందు సంబంధిత అధికారులతో రిజర్వాయర్ పనుల ప్రగతిపై స్పీకర్, కలెక్టర్ రిజర్వాయర్ నిర్మాణ ప్రదేశంలోనే సమీక్ష జరిపారు. పనులను వేగవంతంగా చేపడుతూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పీకర్ దిశానిర్దేశం చేశారు. వీరి వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, ఆర్ అండ్ బీ ఎస్.ఈ రాజేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో డీసీసీబీ చైర్మన్

- ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు



వర్ని, మార్చి 25 (మనం న్యూస్): ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ మాసం ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారంవర్ని మండలం జలాల్ పూర్ గ్రామంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఇఫ్తార్ విందుకు హాజరై మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీ మణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలలో ముస్లింల పవిత్ర మాత్రమే రంజాన్ రోజులలో హిందూ ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు ప్రేమ భావంతో ఇలాంటి విందులను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈ ఇఫ్తార్ విందులో వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## సర్పంచ్‌లు, కార్యదర్శులను సన్మానించిన మంత్రి పువ్వాడ



సత్తుపల్లి టౌన్, మార్చి 25 (మనం న్యూస్): ఖమ్మంలోని కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేదరికం లేని గ్రామం, మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యవంతమైన, చైల్ ఫ్రెండ్లీ విలేజ్, నీరు సరిపోయే గ్రామం, క్లీన్ అండ్ గ్రీన్, స్వయం సమృద్ధితో కూడిన గ్రామం, సామాజికంగా, న్యాయంగా సురక్షితం, గుడ్ గవర్నెన్స్, మహిళా స్నేహపూర్వక గ్రామం వంటి 9 అంశాలపై గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్పంచులు, కార్యదర్శులకు ప్రశంసాపత్రాలను అందజేసి శాలువాలతో సత్కరించిన జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , కలెక్టరు గౌతమ్ , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, సత్తుపల్లిశాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య . తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన హోం శాఖ మంత్రి, ఎమ్మెల్యే, డీజీపీ




మొగుళ్లపల్లి, మార్చ్ 25, మనం న్యూస్ :భూపాలపల్లి నియోజకవర్గంలోనీ మొగుళ్ళపల్లి మండలంలో దాదాపు 5 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి వర్యులు మహమూద్ అలీ, ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిణి,వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా భారాస పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి రెడ్డి, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్, డీజీపీ అంజనీ కుమార్, ఐజి చంద్ర శేఖర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ దివాకర్, ఎస్పీ సురేందర్ రెడ్డి,గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్,రైతు బంధు కో ఆర్డినేటర్ హింగే మహేందర్ ప్రారంభించారు. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో హోమ్ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు దేశం లోనే నెంబర్ వన్ గా నిలవటం గర్వకారణని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీసుల పనితీరు మారిందని, అర్బన్ ఏరియా లో 75 వేల రూపాయలు నెలకు ఒక్కో పో లిస్టేషన్ కు ,రూరల్ లో 15 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని, ఇది దేశం లో ఎక్కడ లేదనిఅన్నారు. ముఖ్యమంత్రి విజన్ చాలా గొప్పదని, 33 జిల్లాల ఏర్పాటు ద్వారా పారదర్శక పాలన కు శ్రీకారం చుట్టారని అన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమం, అభివృద్ధి లో తెలంగాణ మార్గ నిర్దేశం గా నిలుస్తుంది. ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ కు వచ్చేవారు ఇక్కడి అభివృద్ధిని చూసి ఆశ్చర్య పోతున్నారని తెలిపారు. ,ప్రజాస్వామ్య యుతంగా తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని,హింసాత్మక ఘటనల వైపు వెళ్లకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్య పక్షాన పోరాటం చేయటం వల్ల ఈరోజు ఈ ఔన్నత్యం దక్కిందని అన్నారు. ముఖ్యమంత్రి గా కేసీఆర్ వచ్చాక పోలీస్ వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయని, పోలీసులపైసమాజంలో గౌరవం పెరిగిందని అన్నారు.పోలీసులు,సర్పం చులు, ఎంపీటీసీలు,మండలఅధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని గద్దె దించడమే లక్ష్యం

**- దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేఖ శక్తులన్నింటిని ఏకం చేస్తాం**

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



హుజూర్‌నగర్,మార్చి25, మనంన్యూస్: దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగాన్ని కూని చేసే విధంగా బీజేపీ పాలన సాగుతుందని బీజేపీ గద్దె దించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేఖ శక్తులన్నింటిని ఏకం చేసే బాధ్యత సీపీఎం, సీపీఐ పార్టీలు తీసుకున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మతసామరస్యం, ప్రజాస్వామ్య సామాజిక న్యాయం కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జనచైతన్య యాత్ర శనివారం హుజూర్‌నగర్‌కు చేరుకుంది. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పట్టణ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రకు భారీ స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ.... బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం అస్తవ్యస్తంగా మారిందని ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేఖ విధానాలను అవలంభిస్తూ ఆధాని లాంటి కార్పొరేట్ వ్యక్తులకు దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. ఎన్నికల సమయంలో నల్ల ధనాన్ని భయటకు తెచ్చి దేశ ప్రజలందరికి పంచుతామని జన్‌దన్ ఖాతాలు తెరిపించి అధికారంలోకి వచ్చి 8సంవత్సరాలు దాటిన హమీలు అమలు కావడం లేదన్నారు. మతం కులం పేరుతో రాక్షస పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని 8రాష్ట్రాల్లో దొడ్డిదారిన అధికారాన్ని చేజికిచ్చుకున్న బీజేపీ రాక్షస పాలనకు చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టిన నీరవ్, లలిత్‌మోడీ లాంటి వాళ్ళు కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని అవి చెల్లించకుండా విదేశాలకు పారిపోయారని వారి దుర్మార్గాలను ప్రశ్నించిన కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం దుర్మార్గమన్నారు. రాహుల్‌గాంధీకి సీపీఎం పార్టీ మద్దతు ఉంటుందన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ పాలనను, విధానాలను వ్యతిరేఖించే శక్తులన్నింటిని ఏకం చేసే విధంగా సీపీఎం, సీపీఐ పార్టీలు కలిసి పనిచేస్తాయన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీ వ్యతిరేఖంగా పోరాడుతున్నారని బీఆర్ఎస్‌కు మా మద్దతు ఉంటుందని మునుగోడు ఎన్నికల్లో బీజేపీ ఒడించడం కోసమే బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజావ్యతిరేఖ విధానాలు అవలంభిస్తే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య యాత్ర రధసారధి పోతినేని సూధర్శన్‌రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, ఐద్వా అధ్యక్షురాలు మల్లు లక్ష్మీ, సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు నాగారపు పాండు, దుగ్గి బ్రహ్మం, పల్లా వెంకట్‌రెడ్డి, నాయకులు శీలం శ్రీను, పోషనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, వట్టేపు సైదులు, పాండునాయక్, ఎస్‌కే. యాకూబ్, కౌన్సిలర్ త్రివేణివెంకటేష్, సీపీఐ జిల్లా రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్-వనపర్తికి మధ్య

# ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సుల ఏర్పాటు

- సురక్షితమైన ప్రయాణం కొరకు ప్రజలు ఆర్టీసీని ఆశ్రయించాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి మార్చ్ 25 మనం ప్రతినిధి: జిల్లా ప్రజల అవసరాల దృష్ట్యా ఆర్టీసీ వనపర్తి డిపో నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేందుకు నూతనంగా రెండు సూపర్ లగ్జరీ బస్సులను శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తో కలిసి ప్రారంభించారు.తొలి బస్ టికెట్ కొని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక మంది ప్రజలకు సేవలు అందిస్తున్నది ఆర్టీసి సంస్థనేనని గుర్తు చేశారు.బస్సులను ఏర్పాటు చేసిన వనపర్తి డిపో మేనేజర్ పరమేశ్వరుని మంత్రి అభినందించారు. అంతకుముందు ప్రజల సౌకర్యార్థం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జిల్లా ఆసుపత్రి ఆర్టీసీ బస్టాండ్ గాంధీ చౌక్ ఇంద్ర పార్క్ ల వద్ద కీ ష సింగిరెడ్డి తారకమ్మ జ్ఞాపకార్థం సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాలను జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.వేసవి తాపం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకే అంబలికేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామాల నుండి వివిధ పనుల మీద జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు, ఆసుపత్రుల్లో చికిత్స నిమిత్తం వచ్చే రోగులు, వారి బంధువులు అంబలికేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. జిల్లా భిఅరెస్ అధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ ,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నాయకులు ప్రేమ్ నాథ్‌రెడ్డి,సునీల్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.




# సీపీఆర్ నిర్వాహణతో మరణాలు తగ్గుదల

- -అకస్మికంగా గుండెపోటు వచ్చిన వారిని రక్షించవచ్చు
- -రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- -సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించిన మంత్రి





ఖమ్మం, మార్చి 25(మనం బ్యూరో): ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్న వారిని సిపిఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, స్వయంగా సీపీఆర్ ప్రక్రియ ఎలా చేపట్టాలో చూపి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జీవనశైలి, ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా సడన్ కార్డియాక్ అరెస్టులు, ఆకస్మిక గుండెపోటులు పెరిగాయని అన్నారు. గుండెపోటుకు గురైన వారికి వెంటనే కారియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్న వయసు వారికి కూడా గుండె పోటు వస్తున్నాయన్నారు. గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కోసం వేచి చూడకుండా వెంటనే సిపిఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రాణానికి మించి ఏదీ లేదని, మన చుట్టుప్రక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు. ఈ దిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. ఆకస్మికంగా కుప్పకూలిన వ్యక్తిని పలకరించి, నాడి, ఊపిరి తీసుకుంటున్నారో పరిశీలించాలని, సీపీఆర్ ఎవరికి చేయాలో మంత్రి అవగాహన కల్పించారు. సిపిఆర్ నిర్వహించే ముందు ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా లేదా అని గుర్తించాలని సూచించారు. ఇటీవల హైదరాబాద్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్ సిపిఆర్ నిర్వహించడం ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని, ఆ స్ఫూర్తితో ఫ్రంట్ లైనర్స్ కు శిక్షణ ఇవ్వడం ద్వారా కొందరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. కార్యక్రమంలో సీపీఆర్ దశలపై కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖచే రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం - చెరువుమాధవరం మధ్య మూడవ రైల్వే లైన్ ప్రారంభం

**విద్యుదీకరణతో పాటు పూర్తి చేసిన దక్షిణ మధ్య రైల్వే**

**ప్రయాణీకుల, సరుకు రవాణా ప్యాసింజర్ రైళ్లకు తగ్గనున్న రద్దీ**



ఖమ్మం, మార్చి 25(మనం బ్యూరో): ఎర్రుపాలెం - చెరువుమాధవరం రైల్వే స్టేషన్ల మధ్య 16.6 కిలోమీటర్ల పొడవునా విద్యుద్దీకరణతో పాటు మూడవ లైన్‌ను పూర్తి చేసి దక్షిణ మధ్య రైల్వే శాఖప్రారంభించింది. ఈ విభాగం గ్రాండ్ ట్రంక్ రూట్లోని ముఖ్యమైన మూడవ లైన్ ప్రాజెక్ట్ విజయవాడ - కాజీపేట ట్రిప్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్ట్ లో భాగంగా పూర్తి చేయబడింది . విజయవాడ - కాజీపేట మధ్య విభాగం దేశంలోని దక్షిణ ప్రాంతంతో ఉత్తర భాగాలను కలిపే గ్రాండ్ ట్రంక్ మార్గం వెంట ఉన్న అత్యంత కీలకమైన రైలు మార్గం. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో విజయవాడ - కాజీపేట విభాగం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి వుంది . ఇది అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఒకటి. అన్ని దిశల నుండి దేశంలోని తూర్పు భాగాలు దక్షిణ ప్రాంతాల వైపు నిరంతరం ప్రయాణీకుల, సరుకు రవాణాకు సాక్షిగా నిలుస్తుంది. ఈ కీలక, అధిక రద్దీ విభాగంలో రద్దీని తగ్గించడానికి, విజయవాడ - కాజీపేట ట్రిప్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్ట్ 219 కి.మీ (ఆంధ్రప్రదేశ్ - 35 కి.మీ.




తెలంగాణ - 184 కి.మీ) దూరం మేర పనులు చేపట్టేందుకు రూ. 1,952 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడింది. విజయవాడ న్యూ వెస్ట్ క్యాబిన్ - చెరువుమాధవరం క్యాబిన్ మధ్య 16.7 కిలోమీటర్ల దూరం విద్యుదీకరణతో పాటు సెక్షన్ సెప్టెంబర్, 2022లో పూర్తి చేసి ప్రారంభించింది. ఇప్పుడు ఎర్రుపాలెం-చెరువుమాధవరం మధ్య 16.6 కిలోమీటర్ల మేర మూడో లైను విద్యుదీకరణతో పాటు ప్రారంభమైంది. ఈ 16.6 కి.మీల విస్తీర్ణంలో 5.5 కి.మీలు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి, మిగిలింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో ఉన్నాయి. వీటి మధ్య విస్తరించి వున్నా మార్గంలో మూడో లైన్‌ను ప్రారంభించడం వల్ల సరుకు రవాణా, ప్యాసింజర్ రైళ్లకు రద్దీ తగ్గుతుంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ చెరువుమాధవరం - ఎర్రుపాలెం మధ్య ట్రిపుల్ లైన్ పనులను విద్యుద్దీకరణతో పాటు విజయవంతంగా ప్రారంభించినందుకు విజయవాడ డివిజన్, నిర్మాణ సంస్థ మొత్తం సిబ్బందిని అభినందించారు. కాజీపేట-విజయవాడ ట్రిప్లింగ్ ప్రాజెక్టును పూర్తి చేయడం వల్ల అధిక రాకపోకలు సాగించే ఈ మార్గంలో రద్దీ తగ్గడంతో పాటు అధిక సంఖ్యలో రైళ్లను సమర్థవంతంగా నిర్వహించడం సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాల పనుల పురోగతి వేగంగా, సంతృప్తికరమైన స్థాయికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు.



## రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వ రద్దుపై కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన



హుజూర్‌నగర్,మార్చి25,మనంన్యూస్: నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఇందిరా చౌరస్తా సెంటర్‌లో శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ అధ్యక్షతన ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి భారీ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు మాట్లాడుతూ.... అధికారం కోసం కులాల పేరిట మతాల పేరిట చీల్చాలని బీజేపీ పార్టీ ప్రయత్నం చేస్తుంటే రాహుల్‌గాంధీ భారత జాతిని ఏకం చేసేందుకు భారత జోడో యాత్ర చేపట్టారన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టిన నీరవ్‌మోడీ, లలిత్‌మోడీని విదేశాల నుండి వెనిక్కి రప్పించడంలో నరేంద్రమోడీ ప్రభుత్వం విఫలమైందని, పార్లమెంట్‌లో ప్రశ్నించినందుకే రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసిందన్నారు. ఈ సంఘటను త్రీవంగా ఖండిస్తున్నామని, కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై వ్యక్తిగత కక్షలతో ఏ విధంగా ఇబ్బందులకు గురిచేస్తారో చెప్పడానికి రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు నిదర్శమని, వేల కోట్ల రూపాయల కుంభకోణంలో నిందితులు నీరుపమోడీ, లలిత్‌మోడీలను వెనిక్కి రప్పించడంలో కేంద్రప్రభుత్వం వైఫల్యం చెందడంతో పాటు అండగా నిలుస్తున్నారనే భావన వచ్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీకి 2సంవత్సరాల జైలు శిక్ష విధించడంతో పాటు పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో చీకటి రోజు అన్నారు. యూపీఏ పాలనలో నిరుపేదలకు పట్టడన్నం పెట్టి కడుపు నింపేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు అమలు చేసేందుకు ఎఫ్‌సీఐకి అండగా నిలిచేలా బలోపేతం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు సాముల శివారెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, యరగాని నాగన్న, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్,చక్రా వీరారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, జక్కుల మల్లయ్య, ముశం వెంకటేశ్వర్లు, సులువ చంద్రశేఖర్, రామూర్తి, వెంకటేశ్వర్లు, జుట్టుకొండ సత్యానారాయణ, ఐఎన్‌టీయూసీ నాయకులు బెల్లంకొండ గుర్వయ్య, ముక్కంటి, బూత్ అధ్యక్షులు వెలిదండ వీరారెడ్డి, కోలపూడి యోహాన్ సమ్మెట సుబ్బరాజు, అజ్మతుల్లా, నందిగామ శ్రీనివాస్, కార్తీక్, జగన్, ఉద్దండు, కోటేశ్వర్‌రావు, పులిచింతల అంజిరెడ్డి, గోవింద్, శ్రీనివాస్‌రెడ్డి, వీరబాబు యూత్ కాంగ్రెస్ శ్రేణులు కుక్కడపు మహేష్, కందుల వినయ్, బాలకృష్ణ,రవీందర్, రాము, కృష్ణ, సంజయ్‌నాయక్, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మహానుభావుడు కేసీఆర్...







మహబూబాబాద్, మార్చి 25 (మనం ప్రతినిధి): నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి సొంతింటి కల ను నెరవేర్చిన మహానుభావుడు కేసీఆర్ అని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ కొనియాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో మహబూబాబాద్ తాసిల్దార్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో 58 , 59 ప్రభుత్వ ఉత్తర్వుల నిబంధనలతో ప్రభుత్వ భూమిలోని ఇళ్లకు క్రమబద్ధీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి సొంతింటి కల ను నెరవేర్చిన మహానుభావుడు కేసీఆర్ అని మంత్రి సత్యవతి రాథోడ్ తెలి పారు. పట్టాలు రానివారు ఆందోళన చెంద రాదని అన్నారు. పన్నుల చెల్లింపులుతో అభివృద్ధి వేగవంతంగా ఉంటుందని రోడ్లు త్రాగునీరు విద్యుత్ సౌకర్యాలు తప్పనిసరిగా కల్పిస్తామన్నారు. అర్హులైన నిరుపేదల అందరికీ పట్టాలందుతాయని వలస వచ్చిన వారిని ప్రోత్సహించ రాదన్నారు. త్వరలోనే సమగ్ర సర్వే చేపడతామని అందరికీ మేలు జరుగుతుందన్నారు పట్టణం నాలుగు వైపులా జాతీయ రహదారులు వస్తున్నాయని పట్టణ అభివృద్ధి వేగవంతంగా జరుగుతున్నదని ప్రభుత్వ అవసరాలకు కూడా ప్రభుత్వ భూమి అవసరం ఉందని ప్రజలు గుర్తించుకోవాలన్నారు.350 పడకల ఆసుపత్రిగా ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసుకున్నామని త్వరలో మెడికల్ కళాశాల పూర్తిస్థాయిలో రూపుదిద్దుకొని నిరుపేద ప్రజలకు ఆధునిక వైద్య సౌకర్యాలతో అందుబాటులోకి రానున్నది అన్నారు .జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... జీవో 58 నిబంధనల మేరకు125 గజాల వరకు నిరుపేదలకు ఉచితంగా క్రమబద్ధీకరణ జరుగుతుందన్నారు. 59 ప్రభుత్వ ఉత్తర్వు కింద 9 మందికి పట్టాలు చేయడం జరిగి ందన్నారు ఈ పట్టాలు ప్రైవేట్ పట్టాకు సమానంగా అర్హత కల్పిస్తాయన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులుబానోతు శంకర్‌నాయక్ మాట్లాడు తూ...నిరుపేదలు కడు బీదరికంతో ఎంతోకా లంగా స్థిర నివాసం ఉంటూ తాము ఉన్న ఇంటికే అనుమతి లేకపోవడంతమ ప్రభు త్వం పేదింటి కలను సాకారం చేయాలని దృడ సంకల్పంతో 58 59 ప్రభుత్వ ఉత్తర్వుల క్రింద నిబంధనలతో అర్హులకు న్యాయం చేయ డం జరుగుతున్నది అన్నారు. మున్సిపాలిటీలో ప్రతి వార్డుకు నిధుల కేటాయింపు జరుగుతున్నది అన్నారు 50 కోట్లతో మునిసిపాలిటీ లో అత్యవస రమైన పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పి స్తామన్నారు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి పరచా మని మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగవం తంగా జరుగుతున్నాయనిదానితో పాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరైనట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఆర్ డి ఓ కొమరయ్య మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తాసిల్దార్‌నాగ భవాని కౌన్సిలర్లు మార్నేని వెంకన్న,పుష్పలత,శ్రీదేవి , ఫరీదా జిల్లా అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి పనులతో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు

**మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా**





వికారాబాద్, మార్చి 25, మనం ప్రతినిధి :వికారాబాద్ డిపిఆర్సి భవన్ లో శనివారం జరిగిన జాతీయ పంచాయతీ అవార్డులు 2023, జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు.అవార్డులు సాధించిన గ్రామాలను మిగతా సర్పంచ్లు ఆదర్శంగా తీసుకోవాలని, భవిష్యత్తులో రాష్ట్ర, దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఉత్తమ గ్రామలుగా ఎంపికైన 27 గ్రామ పంచాయతీలకు అభివృద్ధి పనులకు రూ .10 లక్షల చొప్పున నిధులను మంత్రి ఈ సందర్భంగా మంజూరు చేసారు.పల్లె ప్రగతితో పల్లెల్లో ప్రకృతి వనాలు, నర్సరీలు,మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీరు,24 గంటల విద్యుత్, వైకుంఠ దామలు,హరితహారం తదితర సౌకర్యాల కల్పనతో ప్రజలు పట్టణాల నుండి పల్లెలకు వలసలు వస్తున్నారు. దేశ వ్యాప్తంగా టాప్ 20 ఉత్తమ గ్రామాల్లో 19 తెలంగాణ నుండే ఎంపిక అవ్వటం యావత్ తెలంగాణ సర్పంచ్ల విజయం అని మంత్రి పేర్కొన్నారు.గతంలో గ్రామాలకు వెళ్తే చెత్త స్వాగతం పలికేదని ఒక ప్రత్యేక విజన్ తో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పల్లె ప్రగతితో చెత్త రహిత గ్రామాలుగా, స్వచ్ఛ గ్రామాలుగా మారిపోయాయన్నారు.అందరూ సర్పంచ్లు బాగా పనిచేస్తున్నారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి ,ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్ ,కొప్పుల మహేశ్వర్ రెడ్డి గారు,కాలే యాదయ్య ,కలెక్టర్ నారాయణ్ రెడ్డి ,అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ గారు, జడ్పీ సిఈఓ జానకి రెడ్డి ,డిప్యూటీ సిఈఓ సుభాషిణి గారు,డీసీసీబీ,డీసీఎంఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు మనోహర్ రెడ్డి ,కృష్ణారెడ్డి ,సుశీల్ కుమార్ గౌడ్ ,డిపిఓ,ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# నిజామాబాద్

## గోదావరి జలాలు ఆదివాసీ గుడాలకు చేరేది ఎప్పుడు?

మణుగూరు, మార్చి 25 (మనం న్యూస్): ఏజెన్సీ ప్రాంతంలో గల వనరులను , నది , జలాలనూ ఆదివాసుల , ఏజెన్సీ ప్రాంత వినియోగం, అభివృద్ధి కొరకు వినియోగించకుండా, గత 75 సంవత్సరాలుగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో గల వనరులునూ దోచుకోవడం తో పాటు, స్థానిక ఆదివాసీల అభిప్రాయాలను సరైన విధంగా పరిగణలోకి తీసుకోకుండా , బాధితుల నిర్వాసితుల యొక్క గోడు ఏ మాత్రం పట్టించుకోకుండా అశ్వాపురం , దుమ్ముగూడెం మండలాలలో సీతమ్మ సాగర్ బ్యారేజ్ పనులను రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తున్నారని, ఈ యొక్క నిర్మాణ పనులకు కనీసం పర్యావరణ అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికీ అనుమతులు పొందకుండా, కేవలం ప్రాజెక్టుకు సంబంధించిన డి పి ఆర్ ను కేంద్రం , కమిషన్ లకు సమర్పించి, ఆ యొక్క సమర్పించిన నివేదిక ఆధారంగా జలవనరుల కమిషన్, కేంద్రం అనుమతులు ఇచ్చిన తర్వాత పనులు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ , అవేమీ పట్టించుకోకుండా.. అనుమతులు వస్తాయన్న భ్రమలో సీతమ్మ సాగర్ బ్యారేజ్ పనులను ప్రభుత్వం చేపడుతుందని ఆదివాసీ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో కన్వీనర్ వజ్జా జ్యోతి బస్ అన్నారు. వారు మాట్లాడుతూ ఇప్పటివరకు చేసిన, చేస్తున్న పనులకు కేంద్ర పర్యావరణ శాఖ, జల వనరుల కమిషన్ ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదని వారు అన్నారు. ఈ యొక్క ప్రాజెక్ట్ పనులు.. రాష్ట్ర పునర్విభజన చట్టం కి, షెడ్యూల్ ప్రాంత చట్టాలకు, గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులకు విరుద్ధంగా జరుగుతున్నాయని అన్నారు. గోదావరి జలాల పైన నిర్మిస్తున్నటువంటి ఈ బ్యారేజ్ కి ప్రత్యేకంగా అనుమతులు పొందాల్సిన అవసరం ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వాన్ని మరియు కమిషన్లనూ తప్పుదోవ పట్టిస్తూ , రాష్ట్ర ప్రభుత్వం పనులనూ వారి యొక్క గుత్తే దారుల లబ్ధికోసం, అక్రమ సంపాదన కోసం చేస్తుందని అన్నారు. ఈ విషయంలో అధికారులు సైతం కనీసం పట్టించుకోక పోవడం, షెడ్యూల్ ప్రాంత దోపిడీలో అధికారుల – పాలకుల మధ్య గల దొంగ స్నేహం అర్థం అవుతోందని అన్నారు.ఇప్పటిదాకా జరిగిన పనుల పైన, నాణ్యత మరియు అనుమతులు విషయంలో ప్రత్యేక విచారణ జరపాలని, అంతేకాకుండా పర్యావరణ అనుమతులు లేకుండా చేపడుతున్నట్టు వంటి పనులనూ తక్షణమే నిలుపుదల చేయాలని ,ఇట్టి విషయంలో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ నూ ఆశ్రయించడం జరిగిందని ఆయన తెలిపారు. గోదావరి జలాలు ఏజెన్సీ ప్రాంతం నూ సస్యశ్యామలం చేసే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వాలు వ్యవహరించాలని లేనియెడల వారు చేస్తున్న చర్యల వలన రానున్న కాలంలో గుక్కెడు నీళ్ళ కోసం కొట్లాడుకునే పరిస్థితి కి రాబోతుందని అన్నారు, షెడ్యూల్ ప్రాంతంలో నిర్మాణం చేస్తున్న విషయంలో గిరిజన సలహా మండలిలో కనీసం చర్చ చేయకపోవడం, మెరుగైన, గిరిజనులకు అనుకూలమైన పరిహారం పొందటానికి ఎట్లాంటి చర్యలు కానీ కనీసం ఆలోచన కూడా చేయకపోవడం దారుణం అని, ఆదివాసులు తెలంగాణ రాష్ట్రం లో లేరా.. లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆదివాసులను బలి పశువు నూ చేస్తూ ప్రణాళికలు చేస్తున్నాయా.. అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సోడే రవి, ముత్తయ్య, నాగరాజు, నాగేశ్వరరావు, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం


సింగరేణి/కొత్తగూడెం, మార్చి 25 (మనం న్యూస్): కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది .అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగులు అర్జున్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు గారి సూచన మేరకు ఈ కార్యక్రమం చేయడం జరిగింది .అని అన్నారు. 4 సంవత్సరాల క్రితం కర్ణాటక ఎన్నికల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ ఈ దేశంలో ఉన్న అనేకమంది కార్పొరేట్ శక్తులు విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని భారతదేశానికి తీసుకువచ్చి ప్రతి ఒక్క జీరో అకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేస్తానన్న నరేంద్ర మోడీ ఎందుకు వేయలేదు అని ప్రశ్నిస్తూ నిరోవ్ మోడీ,లలిత్ మోడీ, మోహన్ చోకిస్, విజయ్ మాల్యా లాంటి కార్పొరేట్ శక్తులు ఈ భారతదేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ బ్యాంకులో సంబంధించిన లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతుంటే చూస్తూ కూర్చున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన రాహుల్ గాంధీ మీద కోర్టులకు తప్పులు సమాచార అందించి మిస్టర్ క్లీన్ అయిన రాహుల్ గాంధీనీ దోషిగా తెల్చి ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం చాలా శోచనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్, టిపిసిసి సభ్యులు జేబి శౌరీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, చుంచుపల్లి మండల అధ్యక్షులు పేగడ బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి నరసింహారావు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, మహమ్మద్ ఉస్మాన్ ఆలీ, బట్టు వెంకట్, బట్టు పవన్,కాంగ్రెస్స్ పార్టీ నాయకులు సంగు యాలాద్రి, దుర్గారావు,కొమరయ్య, ఏలూరి రాందాస్, ఎలక పెళ్లి లక్ష్మయ్య,శంకర్, హరి సింగ్, గాండ్ల సురేష్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దహనం

మణుగూరు, మార్చి 25 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ ఇది పూర్తిగా బిజెపి పిరికిపంద చర్య అని ఏఐసీసీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం పై తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు అంబేద్కర్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ తగలబెట్టరు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా ప్రతి పేద, మధ్యతరగతి,సామాన్యుడి కష్టనష్టాలను తెలుసుకొని మరో యాత్రకు సిద్ధమవుతున్న తరుణంలో బిజెపి ప్రభుత్వం అక్కస్సుతో కావాలని ఇలాంటి దారుణాలకు తెరలేపుతుందని ఎన్నికల్లో నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి దేశంలోని ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని గద్దెనెక్కిన మీరు ఇప్పటివరకు ఎంత మెరకు నల్లదనాన్ని విదేశాల నుంచి తిరిగి తెచ్చారు, ఎంతమంది నిరుపేదల ఎకౌంట్లో జమ చేశారు అని పార్లమెంట్లో ప్రశ్నిస్తూ మిమ్మల్ని మీ అవినీతినీ పార్లమెంట్ లో ఎండ గడుతున్నారని అనర్హత వేటు వేశారు అని ప్రజల కు అర్థం అవుతుంది రాహుల్ గాంధీ ఎప్పుడూ సత్యం, ధర్మం, వైపు ఉంటారని దేశం కోసం తండ్రిని, నానమ్మను, పోగొట్టుకున్న రాహుల్ గాంధీ నీచపు రాజకీయాలతో ఎన్ని కుట్రలు చేసిన భయపడే వ్యక్తి కాదని మా నాయకుడికి భారతదేశ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అండదండలు ఎప్పటికి ఉంటా యని మీ నీచపు రాజకీయాలకు త్వరలో చమర గీతం పాడుతారని తెలిసే ఇలాంటి కుయుక్తులకు పాల్పడుతున్నారని అర్థమవుతుంది మీ తప్పును తె లుసుకొని అనర్హత వేటు ను తొలగించాలని డిమాండ్ చేసారు.మహిళా కార్మిక శాఖ అధ్యక్షురాలు వరలక్ష్మి, ఓబీసీ జిల్లా కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, ఓబిసి మండల అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కొమరం రామ్మూర్తి,యువజన నాయకులు మల్లేష్,భరత్, సందీప్, నాగరాజు, గుండాల శివ తదితరులు పాల్గొన్నారు

# 19 అవార్డులు రావడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం

- పల్లెల్లో అభివృద్ధి పరుగులు
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- ఉత్తమ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సన్మానం



ఖమ్మం, మార్చి 25(మనం బ్యూరో): జాతీయ పంచాయతీ అవార్డులు 20 లో రాష్ట్రానికి 19 అవార్డులు దక్కడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు పొందిన గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు జరిగిన అభినందన, సత్కార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత 9 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెంది, రూపురేఖలు మారినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దానికి మ్యాచింగ్ గ్రాంట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి కప్పుడు విడుదల చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎస్డీఎఫ్ క్రింద ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షల చొప్పున 58.90 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10 కోట్ల చొప్పున నిధులు మంజూరు అయినట్లు ఆయన అన్నారు. మంజూరు నిధులతో గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం కింద ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్యాంకర్, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికల నిర్మాణాలు చేసుకున్నట్లు ఆయన అన్నారు. పల్లె ప్రగతి అమలులో జిల్లా టాప్ 3లో ఉన్నట్లు, గ్రామాలు బాగున్నాయని, అందుకే వ్యాధులు తగ్గుముఖం పెట్టినట్లు మంత్రి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశంలోనే మన రాష్ట్రం, మన జిల్లాకే అవార్డులు వచ్చాయన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో మన జిల్లా నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. అవార్డులు రాని వారు, వచ్చిన వారి నుండి స్ఫూర్తి పొంది ఇంకా మెరుగ్గా పనిచేయాలని ఆయన అన్నారు. జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ఇప్పుడు గ్రామాలు చాలా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సిబ్బందికి వేతనాలకు కష్టంగా ఉండేదని, ఇప్పుడు ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్, ట్యాంకర్, అన్ని మౌళిక సదుపాయాలతో పరిపుష్టంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ పల్లెలు గర్వించే విధంగా అభివృద్ధి చెందాయని, అవార్డులు రానివారు స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని, ఇంకా బాగా పనిచేయాలని అన్నారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు చేసిన అత్యుత్తమ పనిని గుర్తించడానికి, పనిని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వంలోని పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లు తెలిపారు. గతం కంటే గ్రామాల్లో చైతన్యం పెరిగిందని, పల్లె ప్రగతితో చాలా మార్పు వచ్చిందని ఆయన అన్నారు. అవార్డు రానివారు, వచ్చిన వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తు లో మెరుగ్గా రాణించాలని అన్నారు. 9 విభాగాల్లో జిల్లాకు చెందిన గ్రామ పంచాయతీలు నెంబర్ 1 స్థానంలో నిలవాలన్నారు.


సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, గతంలో సర్పంచులు ప్రజలతో ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు సర్పంచులు పొగడబడుతున్నారని అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు తదితర అన్ని సదుపాయాల కల్పన జరిగిందని అన్నారు. ప్రజల సహకారం తో గ్రామాలు ప్లాస్టిక్ ఫ్రీ గ్రామాలుగా రూపుదిద్దుకుంటు న్నాయని ఆయన తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీతలను అభినందించి, ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అనర్హత వేటు ఎత్తివేయాలి



సింగరేణి/కొత్తగూడెం,మార్చి 25(మనం న్యూస్): కొత్తగూడెం లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అనర్హత వేటు దుర్మార్గమైన చర్యను నిరసిస్తూ మోడీ నియంతృత్వ పాలనకు ఈ ఘటన నిదర్శనం అని, రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని,మోడీ భావ ప్రకటన హక్కును కాలరాస్తున్నడని,రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ను చూసి మోడీ కి భయం పట్టుకుందని,అందుకే ఇంతటి నీచమైన చర్యకు పాల్పడ్డారని,గతంలో ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి సోనియాగాంధీ ,రాహుల్ గాంధీ కుటుంబల మీద చేసిన వాక్యాలు మోడీ కి గుర్తుకు రాలేదా అని, ఇలా అనర్హత వేటు వేసుకుంటూ పోతే ముందుగా బీజేపీ వారిపైన వేయాల్సి వస్తుందన్నారు.భారత్ జోడో ద్వారా ప్రజల్లో రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదారణ చూసి,యాత్రలో ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను పార్లమెంట్లో రాహుల్ గాంధీ మోడీని ఎండకడతారని భావించి ఇటువంటి హేయమైన చర్య పాల్పడ్డారని ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీ మోడీ అదాని చీకటి ఒప్పందం పై మాట్లాడి పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేయడం మోడీకి కంటిమీద కునుకు లేకుండా చేశాయని, రాజకీయ ప్రసంగాలపై కేసులు పెట్టి అనర్హత వేటు వేయడం సరియైనది కాదని అన్నారు.దేశంలో అనేకమంది ప్రజాప్రతినిధులు అసభ్యపదజాలంతో మాట్లాడుతున్నారని,వారందరి పై అనర్హత వేటు వేసే దమ్ము బీజేపీ ప్రభుత్వానికి మోడీ కి ఉందా అని ప్రశ్నించారు. కాం గ్రెస్ నాయకులు. కార్యకర్తలు అభిమానులు దేశం మొత్తం కూడా ఒక్కటై పోరాడాలి కేవలం రాజకీ య కక్ష సాధింపు ప్రసంగాలు చేస్తే అనర్హులు గా చేస్తారా.మోడీ కి బి.జే.పి ప్రభుత్వానికి భయపడేది లేదు దేశ ప్రజల అండదండలు మా నాయకుడు రాహుల్ గాంధీ కి మెండుగా ఉన్నా యి తక్షణం అనర్హత వేటు ఎత్తివేయాలి ఇట్టి వి షయంలో మా రాహుల్ గాంధీ ఉరుకున్న దేశ ప్రజలు సహించరు అని హెచ్చరించారు ఏడవల్లి.కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,లక్ష్మీదేవిపల్లి మండల అ ధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు,చుంచుపల్లి మ ండల అధ్యక్షులు అంతోటి పాల్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజా, ఐఎన్‌టీయూసీ నాయకులు జిలిల్,లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు సైమన్,కాంగ్రెస్ నాయకులు కలిపాక సత్యనారాయణ,చుంచుపల్లి మండల మైనార్టీ నాయకులు పక్రొద్దిన్, బట్టు గణేష్, మొద్దు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ



కూసుమంచి, మార్చి 25(మనం న్యూస్)ః నేరాల నియంత్రణకు పోలీస్ గస్తీ మరింత ముమ్మరం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శనివారం కూసుమంచి పోలీస్ స్టేషన్ పోలీస్ కమిషనర్ సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. రిసెప్షన్ సిబ్బంది విధులు ఏవిధంగా నిర్వర్తిస్తున్నారో వివరాలు తెలుసుకున్నారు. రిసెప్షన్ రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న ఫంక్షనల్ వర్టికల్స్ ను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. అత్యవసర సమయాలలో వేగంగా స్పందించి విధులకు హాజరైయ్యే విధంగా నిరంతరం సిద్ధంగా వుండాలన్నారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు,వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన ,ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. అప్పగించిన భాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, యూనిఫాం, రెగ్యులర్ రోల్ కాల్, వీక్లీ పరేడ్ గురించి సిబ్బంది అధికారులు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? బీట్ డ్యూటీ సిబ్బంది ట్యాబ్ ద్వారా క్రైమ్ ప్రొ ఏరియాను ఏవిధంగా గుర్తిస్తున్నారు? జియో ట్యాగ్ ద్వారా పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో ట్యాబ్ ద్వారా చూపించాలని ఆదేశించారు. స్టేషన్ ఆవరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

## భద్రాచలాన్ని అభివృద్ధికి దూరం చేశారు

భద్రాచలం ,మార్చి 25( మనం న్యూస్)ః భద్రాచలం పట్టణాన్ని అభివృద్ధికి ఆమడదూరంగా ప్రభుత్వం ఉంచిందని, గడిచిన ఎనిమిదేళ్లలో ఒక్క గిరిజనుడికీ పోడు భూమి హక్కు పత్రం ఇవ్వలేదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. భద్రాచలం పట్టణంలో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. నిధులు, నియామకాలు, నీళ్ల అనే నినాదం తో తెలంగాణ కోసం ఎందరో బలిదానాలు చేస్తే వచ్చిన తెలంగాణలో అవన్నీ కల్వకుంట్ల కుటుంబానికే దక్కాయన్నారు. శ్రీరాముడు నడయాడిన దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం అభివృద్ధి పై కేసీఆర్ దృష్టి సారించలేదని, ఈ నియోజకవర్గాన్ని పూర్తిగా అభివృద్ధికి దూరం చేశారని ఆరోపించారు. ఒకప్పుడు రాష్ట్రంలో భద్రాచలం నియోజకవర్గం అంటే పేరు ప్రఖ్యాతలు ఉండేవని, నేడు భద్రాచలం పేరే కనుమరుగయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి వంద కోట్లు మంజూరు చేస్తున్నట్లు గత 8 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని, నేటికీ శ్రీరాములవారి హుండీలో 100 రూపాయలు కూడా వేయలేదని ఘాటుగా విమర్శించారు. ఏజెన్సీలో పోడు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చిన వైఎస్‌కే దక్కిందన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క గిరిజనుడికీ కేసిఆర్ హక్కు పత్రం ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో హామీలు మాత్రం ఇస్తుంటారని ఎద్దేవా చేశారు. 3వ సారీ కుర్చీ ఎక్కిందుకే ప్రజలపై కేసీఆర్ ప్రేమ చూపిస్తున్నారని, పోడుభూములకు హక్కు పత్రాలు అంటు హడావిడి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉప ఎన్నికలు, సాధారణ ఎన్నికలు వచ్చినప్పుడే హామీలు గుప్పిస్తుంటారని అన్నారు.

**టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సభ్యులను ఎందుకు భర్తరఫ్ చేయలేదు..**

టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీలో చైర్మన్‌ను, సభ్యులను ఎందుకు బర్తరఫ్ చేయలేదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ప్రశ్నించారు. లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడిన మంత్రులను, మంత్రుల పిఏ ల పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సిట్ దర్యాప్తు వలన ఎలాంటి ఉపయోగం లేదని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ లేదా హైకోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కక్షతోనే తన అనుచరులకు రక్షణను తొలగించారని, వారికి ఏదైనా జరగరానిది జరిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి వాజేడు, వెంకటాపురం, భద్రాచలం ,దుమ్ముగూడెం మండలాల నుంచి సుమారు 10 వేలమంది సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పిడపర్తి రవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కనకయ్య, తెల్లం వెంకట్రావు , తుళ్లూరి బ్రహ్మయ్య, విజయబాయి, భద్రాచలం పట్టణ చెందిన ప్రముఖ సంఘ సేవకులు పాకాల దుర్గాప్రసాద్, రత్నం రమాకాంత్, రజినీకాంత్ ,వివిధ మండలాల జడ్పీటీసీలు ,ఎంపీపీలు, ఎంపీటీసీలు ,సర్పంచులు తదితరులు హాజరయ్యారు.



# సిద్దిపేట

## ఏప్రిల్ 5న రైతు కార్మిక ఛలో ఢిల్లీ

ఖమ్మం, మార్చి 25 (మనం న్యూస్): వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవడం మొదలగు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏప్రియల్ 5 న ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక సంఘర్ష్ మహా ప్రదర్శన ఏప్రియల్ 5 న ఢిల్లీలో పది లక్షల మంది రైతులు. కార్మికులతో నిర్వహించటం జరుగుతుందని, ఛలో ఢిల్లీ కార్యక్రమం రైతులు జయప్రదం చేయాలని కోరారు. రాజ్యాంగ బద్ధంగా రాష్ట్రాలకు నిధులు కేటాయింపు చేసి రైతులకు యిచ్చే పరిహారం మాదే అని బిజెపి తప్పుడు ప్రచారం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల నిధి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వడగళ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేలు రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. గుజరాత్ రాష్ట్రంలో కేంద్ర పంటల బీమా పథకం ఫసల్ భీమా ఎందుకు అమలు చేయడం లేదు ఫసల్ భీమా పథకం రైతులకు కాకుండా కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు లాభాలు కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది అని అన్నారు. రైతు సమస్యలు పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా రైతు ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. తెలం గాణ రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, చింతనిప్పు చల పతిరావు, ఎస్కే మీరా, దుగ్గి కృష్ణ, శీలం పకీరమ్మ, శీలం సత్యనారాయ ణరెడ్డి, చెరకుమల్లి కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేసిన, సేవించినా చట్ట పరమైన చర్యలు

పాల్వంచ టౌన్, మార్చి 25 (మనం న్యూస్): శనివారం పాల్వంచ పట్టణ ఎస్ఐ కే నరేష్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కావద్దు అని సమాజంలో ముఖ్యంగా యువకులు చేడు వ్యసనాలకు బానిస కావొద్దని పాల్వంచ పోలీసులు హెచ్చరిస్తున్నారని అన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని అవగాహన కలిపిస్తున్నా కూడా యువత తప్పు ద్రోవ పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.చిన్న వయసునుండే గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు.మీ పై తల్లిదండ్రులు పెట్టుకొన్న ఆశలను వమ్ముచేయొద్దని మత్తు పదార్థాలకు బానిసలైతే మీపై ఆధారపడిన కుటుంబాలు వీధిన పడతాయని హెచ్చరించారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై శ్రద్ధ వహించాలని అన్నారు. గంజాయిపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారని.ఎవరైనా గంజాయి తాగినా లేక అమ్మ కాలు చేసిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి సేవించినట్టు అనుమానిస్తే ఈ క్రింది నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.సమాచరం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ఈ సందర్భంగా తెలిపారు.ఎస్ఐ నరేష్: 8712682050, ఎస్ఐ ప్రవీణ్ :8712682052,పోలీస్ స్టేషన్: 8712682051

## కిరణ జాగిర్ మర్చంట్ ఆధ్వర్యంలో అన్నదానం

కారేపల్లి రూరల్, మార్చి 25 (మనం న్యూస్): సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువైన కోట మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గత మూడు రోజుల నుంచి అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు శనివారం పూర్ణహవితితో బ్రహ్మోత్సవాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఇల్లందు కిరాణా జాగిర్ మర్చంట్ అసోసియేషన్ బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కిరాణా జాగిర్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అన్నదాన కార్యక్రమం కిషోర్ ఖండేల్వాల్, శ్యామ్సుందర్ గోయల్, తాటిపల్లి సుబ్బారావు, జగన్నాథం, వినోద్ లావోటి, రితేష గోయల్ సభ్యుల సహాయ సహకారాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన కోటమైసమ్మ బ్రహ్మోత్సవాలు

కారేపల్లి రూరల్, మార్చి 25 (మనం న్యూస్): సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న పవిత్ర బ్రహ్మోత్సవాలు శనివారం జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిశాయి. చివరి రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రాతఃకాల మంటప పూజలు, ప్రాతఃకాల హోమములు, సూక్త హోమములు, మూర్తి హోమము, జయాధిహోమము, మహాపూర్ణాహుతి, పవిత్రోద్వాసనము, పవిత్రారోపణము, అనబ్బధకలక మార్జనములు, ఆశీర్వచనములు, ఆచార్య సత్కారములు, స్వస్తి మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు. పూర్ణాహుతితో బ్రహ్మోత్సవాల కార్యక్రమం పూర్తి చేశారు. పూజా కార్యక్రమాలు పర్సా పట్టాభి రామారావు– విజయలక్ష్మి పుణ్య దంపతులు, పాండురంగారావు–ఉదయశ్రీ, అరవపల్లి రాధాకృష్ణ –విజయలక్ష్మి, తాటిపల్లి సుబ్బారావు–కల్పన, ఎలుగురి మధు– జయశ్రీ, గద్దె సురేష్– శ్రీలత, వ్యామసాని జనార్ధన్ –లక్ష్మి, పుల్లూరు రజనీకాంత్ –ఉమా పుణ్య దంపతుల చేతుల మీదుగా ఆలయ పూజారి కొత్తలంక కైలాస శర్మ, ఎలమంచిలి రాధాకృష్ణ బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# బుమ్రా గాయంపై వీడని సస్పెన్స్!


టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా 6 నెలలుగా క్రికెట్ కి దూరంగా ఉన్నాడు. ఆసియా కప్ 2022, టీ20వరల్ కప్ 2022, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2023 టోర్నీలు ఆడని జస్ప్రీత్ బుమ్రా.. ఐపీఎల్ 2023 సీజన్ తో పాటు ఐసీసీ వరల్ టెస్టు ఛాంపియన్ సిప్ ఫైనల్ కి కూడా దూరమయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా గాయం గురించి మొదటి నుంచి సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. బుమ్రా త్వరలోనే కోలుకుని, టీ20 వరల్ కప్ 2000 టోర్నీ ఆడతాడని భారత హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కామెంట్స్ చేశాడు. అయితే అలా జరగలేదు.. తాను ఫిట్ గా ఉన్నానని, ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని జస్ప్రీత్ బుమ్రా స్వయంగా ప్రకటించాడని వార్తలు కూడా వచ్చాయి. అయితే జాతీయ క్రికెట్ అకాడమీ పెద్దలు మాత్రం జస్ప్రీత్ బుమ్రాని ఆడించి రిస్క్ చేయడం ఇష్టం లేక ఆపేస్తున్నారట. దీనికి ప్రధాన కారణం దీపక్ చాహార్.. భారత ఆల్ రౌండర్ దీపక్ చాహార్ కూడా ఇదే విధంగా వెన్ను నొప్పితో బాధపడుతూ టీమ్ కి దూరమయ్యాడు. ఐపీఎల్ 2022 సీజన్ కి ముందు వెన్ను గాయంతో ఆటకు దూరమైన దీపక్ చాహార్, పూర్తిగా



కోలుకుని తిరిగి ఆడడానికి ఆరు నెలల దాకా సమయం తీసుకున్నాడు.. బుమ్రా గాయపడడంతో దీపక్ చాహార్ ని ఆసియా కప్ 2022 టోర్నీలో ఆడించాలని అనుకుంది టీమిండియా. అయితే అది కూడా వర్కవుట్ కాలేదు. బుమ్రా గాయపడిన కొన్ని రోజులకే దీపక్ చాహార్ కూడా గాయం మళ్లీ తిరగబెట్టింది. దీంతో అతను మళ్లీ ఆరు నెలల పాటు ఆటకు దూరమయ్యాడు. ఐపీఎల్ 2023 సీజన్ ద్వారా దీపక్ చాహార్ రీఎంట్రీ ఇస్తున్నాడు. జస్ప్రీత్ బుమ్రా గాయం దాదాపు ఒక్కటే రకం. అందుకే చాహార్ కి జరిగినట్టు, జస్ప్రీత్ బుమ్రా విషయంలో జరగకూడదని తెగ జాగ్రత్త పడుతుంది బీసీసీఐ. అందుకే జస్ప్రీత్ బుమ్రా ఫిటినెస్ గురించి ఎవ్వరికీ తెలియకుండా టాప్ సీక్రెట్ మెయింటైన్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది.

బీసీసీఐలో ఉన్న చాలామందిక కూడా జస్ప్రీత్ బుమ్రా గాయం స్టేటస్ గురించి తెలీదు. కేవలం ఎన్సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ మాత్రం బుమ్రాని స్పెషల్ గా పర్యవేక్షిస్తున్నాడు. బుమ్రాతో, ఫిజియోలతో మాట్లాడుతూ అతన్ని ట్రైయిన్ చేస్తున్నాడు. సెలక్షన్ కమిటీ సభ్యులకు కూడా బుమ్రా గాయం గురించి ఎలాంటి వివరాలు తెలీదు. టీమిండియా హెడ్ కోచ్ రాహెల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మలకు కూడా జస్ప్రీత్ బుమ్రా గురించి ఎలాంటి విషయాలు తెలియకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నిజానికి అతను గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడు.. అయితే వెంటనే ఆడిస్తే మళ్లీ గాయపడే అవకాశాలు ఉన్నాయని ఉద్దేశంతో అతన్ని దాచి పెట్టి బీసీసీఐ మానిటర్ చేస్తోంది. వన్డే వరల్ కప్ 2023 టోర్నీ గురించి కాకుండా, వచ్చే నాలుగైదు ఏళ్లు బుమ్రా భవిష్యత్ ని దృష్టిని పెట్టుకుని.. ఈ విధంగా చేస్తోందని ఓ బీసీసీఐ అధికారి వెల్లడించారు.

## చరిత్ర సృష్టించిన అఫ్ఘానిస్థాన్..



క్రికెట్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న అఫ్ఘానిస్థాన్.. తనకన్నా బలమైన పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చింది. ఇరుజట్ల మధ్య మూడు టీ20 మ్యాచ్ల సిరీస్లో భాగంగా శుక్రవారం షార్జా వేదికగా జరిగిన తొలి టీ20లో పాక్ని అఫ్గాన్ 6 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. టీ20 ఫార్మాట్లో పాకిస్థా అఫ్గానిస్థాన్కిదే తొలి విజయం కావడం విశేషం. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. అఫ్గాన్ బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 92 పరుగులకే పరిమితమైంది. ఈ లక్ష్యాన్ని అఫ్గానిస్థాన్ నాలుగు వికెట్లు కోల్పోయి 13 బంతులు మిగిలుండగానే ఛేదించింది. బాబర్ అజామ్, మహమ్మద్ రిజ్వాన్ లేకుండా బరిలోకి దిగిన పాక్.. అఫ్గాన్ బౌలర్ల ధాటికి విలవిల్లాడింది. 41 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన పాకిస్థాన్ను ఇమాద్ వసీమ్ (18) ఆదుకున్నాడు. లేకుంటే ఆ జట్టు టీ20ల్లో తన అత్యల్ప స్కోరు 74 (2012లో ఆస్ట్రేలియాపై) కంటే తక్కువకే ఆలౌటయ్యేది. లక్ష్యఛేదనలో 10 ఓవర్లకు 45/4 స్కోరుతో కష్టాల్లో ఉన్న అఫ్గానిస్థాన్ను మహమ్మద్ నబీ (38), నజీబుల్లా జద్రాన్ (17) నిలకడగా ఆడి గెలిపించారు. ''పాక్‌పై మేం చాలాసార్లు స్వల్ప తేడాతో ఓడిపోయాం. ఇప్పుడు ఆ జట్టుపై తొలి విజయం సాధించినందుకు సంతోషంగా ఉంది. మున్ముందు ఇదే జోరును కొనసాగించాలకుంటున్నాం. అఫ్గానిస్థాన్ తరపున ఆడుతున్నందుకు గర్వంగా ఉంది. షార్జాలో పిచ్ గురించి మాకు తెలియదు. ఇక్కడి పిచ్ పరిస్థితిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మేం టాప్ ఆర్డర్ను మెరుగుపర్చుకోవాలి'' అని మ్యాచ్ అనంతరం అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ అన్నాడు.

# నీతూ గంగాస్‌కు 'గోల్డ్ మెడల్'

మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్స్ లో భారత బాక్సర్ల పంచ్ అదురుతోంది. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్ ఫైనల్స్‌లో సావీటీ బూరా, నీతూ గంగాస్ ఈరోజు ఆడుతున్నారు. 48 కేజీల విభాగంలో బాక్సర్ నీతూ గంగాస్ ప్రపంచ ఛాంపియన్గా నిలిచింది. ఫైనల్లో మంగోలియా బాక్సర్ లుత్సాయిఖ్రా 5-0 తేడాతో నీతూ విజయం సాధించింది. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపి యన్షిప్స్ ఫైనల్స్‌లో సావీటీ బూరా , నీతూ గంగాస్ ఈరోజు ఆడుతున్నారు. సాయం త్రం 6 గంటల నుంచి మ్యాచ్లు ప్రారంభమయ్యాయి. 48 కేజీలులతో నీతూ.. మంగోలియాకు చెందిన ల్యుఖాన్ అల్టాన్సెట్సేగ్ తో తలపడింది. ఈ పోటీలో విజయం సాధించిన నీతూ గంగాస్ బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇక, 81 కేజీలలో సావీటీ బూరా..చైనాకు చెందిన లీనా వాంగ్ తలపడింది. గతంలో భారత్కు చెందిన మేరీకోమ్, సరితా దేవి, జెన్నీ ఆర్ఎల్, లేఖ కేసీ, నిఖత్ జరీన్ ఇప్పటి వరకు ప్రపంచ ఛాంపియన్లుగా అవతరించగా.. ఇప్పుడు ఆ జాబితాలో నీతూ సైతం చేరింది. కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాలు కొల్లగొట్టిన నీతు.. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్లోనూ తాజాగా తన సత్తా చాటింది.కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్ నీతు గంగాస్ (48 కేజీలు), 52 కేజీల ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ (50 కేజీలు), 69 కేజీల ఒలింపిక్ కాంస్య పతక విజేత లోవ్లినా బోర్గోహైన్ (75 కేజీలు) ఆసియా రికార్డు ఛాంపియన్ సావీటీ బూరా (75 కేజీలు) ప్రపంచ





మహిళల బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఫైనల్స్ కోసం పోటీ పడ్డారు. నీతూ, సావీటీ శనివారం బరిలో నిలిచారు. నిఖత్, లోవ్లినా ఆదివారం బరిలోకి దిగనున్నారు. 17 సంవత్సరాల క్రితం జరిగిన ఫైనల్స్లో ఐదుగురు భారతీయుల్లో నలుగురు అత్యుత్తమ గౌరవాన్ని పొందారు. రిఫరీ స్టాప్స్ కాంటెస్ట్ (ఖఖిఇ) విజయాల హ్యాట్రిక్ తర్వాత నీతు తన ఒత్తిడిని తగ్గించుకుంది. సెమీఫైనల్స్లో వరల్డ్స్ రజత పతక విజేత, ఆసియా ఛాంపియన్ అలువా బల్కిబెకోవాతో జరిగిన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. మంగోలియన్ రెండుసార్లు ఆసియా కాంస్య పతక విజేత అల్టాంట్సెట్సెగ్ లుత్సాయిఖాన్తో జరిగిన అత్యుత్తమ ప్రదర్శనను పునరావృతం చేసింది.తొమ్మిదేళ్ల క్రితం రజతం సాధించిన 30 ఏళ్ల సావీటీకి, ఇద్దరు గట్టి ప్రత్యర్థులను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించడం పెద్ద విజయం. చైనాకు చెందిన 2018 ప్రపంచ ఛాంపియన్ లీనా వాంగ్ ఆమె విజయం సాధించింది. తన రజత పతకాన్ని స్వర్ణంగా మార్చుకోవడానికి నాకు గోల్డెన్ ఛాన్స్ ఉంది అని సావీటీ చెప్పింది.

## ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబై ఇండియన్స్ ఢీ..

### రేపే ఫైనల్ పోరు..



మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) ఫైనల్ మ్యాచ్ రేపు జరగనుంది. తుదిపోరులో ఢిల్లీతో ముంబై అమీతుమీ తేల్చుకోనుంది. ఆదివారం ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ ముంబై ఇండియన్స్తో తలపడనుంది. ఆదివారం రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఢిల్లీ క్యాపిటల్స్ , ముంబై ఇండియన్స్ రెండూ లీగ్ దశను 12 పాయింట్లతో సాధించాయి. గ్కిఔ 2023 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ లో ఆది నుంచి నిలకడైన ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న ముంబై ఇండియన్స్.. కీలకమైన ఎలిమినేటర్ లో కూడా ఆల్ రౌండ్ షో తో దుమ్మురేపింది. స్కిప్పర్ హర్మన్ప్రీత్ కౌర్ ఫామ్ చాలా ఆందోళన కలిగిస్తుంది. శుక్రవారం యూపీ వారియర్స్తో జరిగిన ఎలిమినేటర్లో నాట్ స్కివర్-బ్రంట్ అజేయంగా 72 పరుగులు చేసి ఉండకపోతే, ముంబై ఫైనల్కు వచ్చేది కాదు. ఎలిమినేటర్లో హర్మన్ప్రీత్ కేవలం 14 పరుగులు చేసింది.సీజన్ ఆరంభం నుంచి చక్కటి ప్రదర్శనతో సత్తాచాటిన ముంబై.. శుక్రవారం జరిగిన ఎలిమినేటర్లో 72 పరుగుల తేడాతో యూపీ వారియర్స్ను చిత్తు చేసింది. ఆదివారం జరుగనున్న తుదిపోరులో ఢిల్లీ క్యాపిటల్స్తో ముంబై ట్రోఫీ కోసం తలపడనుంది. ఢిల్లీ, ముంబై గ్రూప్ దశలో ఒకదానితో ఒకటి భారీ విజయాలను నమోదు చేశాయి. ఒకే 12 పాయింట్లతో ముగించాయి. నికర రన్ రేట్ మాత్రమే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నాయి.గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించడం ద్వారా ముంబై ఇండియన్స్ తమ సత్తాను చాటుకుంది. బ్రబౌర్న్ స్టేడియంలో వారి రికార్డును పరిశీలిస్తే.., ముంబై ఇండియన్స్ పైచేయి సాధించింది. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్లోనూ రెండు గెలిచింది. ఒక మ్యాచ్లో ఓడిపోయింది. కాగా, ఢిల్లీ కెప్టెన్ మెగ్ లానింగ్.. ఎనిమిది మ్యాచ్లో మొత్తం 310 పరుగులు చేసి 2023 ఫైనల్లో టోర్నమెంట్లో అత్యధిక రన్-స్కోరర్గా నిలిచింది. ఇక ముంబైకి చెందిన నాట్ స్కివర్-బ్రంట్ తొమ్మిది ఇన్నింగ్స్లో 272 పరుగులతో రెండో స్థానంలో ఉంది. టోర్నమెంట్లో అత్యధిక వికెట్లు తీసిన టాప్-ఐదు ఆటగాళ్ల జాబితాలో కూడాముంబై ఆధిపత్యం చెలాయించింది. సైకా ఇషాక్ (15 వికెట్లు), అమేలియా కెర్ (13), హేలీ మాథ్యూస్ (13), ఇస్సీ వాంగ్ (12) టాప్-5 జాబితాలో ఉన్నారు.


## 2019 వరల్డ్ కప్ సమయంలో ఇదే సమస్య ఎదురైంది: జహీర్‌ఖాన్



ఈ ఏడాది అక్టోబర్- నవంబర్ మధ్య ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగా ఈవెంట్కు భారతే ఆతిథ్యం ఇవ్వనుండటం విశేషం. 2019 ప్రపంచకప్లో సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో పరాజయం పాలైన టీమ్ఇం డియా.. ఈ సారి ఎలాగైనా ఛాంపియన్గా నిలిచి మూడోసారి కప్పి ముద్దాడాలని ప్రణాళికలు రచిస్తోంది. అయితే, ప్రపంచకప్ సమీస్తున్న వేళ కీలక ఆటగాళ్లు గాయాల బారినపడుతుండటం టీమ్ఇండియాను కలవరపెడుతోంది. దీనికితోడు బ్యాటింగ్ ఆర్డర్లో ఇప్పటికీ కొన్ని లోపాలున్నాయి. ముఖ్యంగా నాలుగో స్థానంలో ఆడించడానికి పర్మినెంట్ ప్లేయర్ని గుర్తించలేకపోతోంది. ఈ స్థానంలో శ్రేయస్ అయ్యర్ నిలకడగా ఆడినా అతడు గాయాల బారినపడుతూ జట్టుకు దూరమవు తున్నాడు. ఈ నేపథ్యంలో భారత్ మాజీ పేసర్ జహీర్ఖాన్ కీలక సూచనలు చేశాడు. 2019 ప్రపంచకప్ సమయంలో టీమ్ఇండియా ఇలాంటి సమస్యనే ఎదుర్కొందని, వీలైనంత త్వరగా నాలుగో స్థానంలో ఆడేం దుకు బ్యాటర్ని గుర్తించాలని సూచించాడు. ''బ్యాటింగ్ ఆర్డర్‌పై కచ్చితంగా మరోసారి సమీక్షించుకోవాలి. మళ్లీ నాలుగో స్థానంలో ఆడే బ్యాటర్ని గుర్తించాలి. ఇదే సమస్య 2019 ప్రపంచ కప్ సమయంలో కూడా ఎదురైంది. నాలుగు సంవత్సరాల తర్వాత కూడా మనం అదే సమస్య గురించి మాట్లాడుకుంటున్నాం. నాలుగో స్థానంలో ఆడించేందుకు శ్రేయస్ అయ్యర్ని గుర్తించారని నాకు తెలుసు. అతడు తన బాధ్యతను చక్కగా నిర్వర్తించాడు. కానీ, శ్రేయస్ ఇప్పుడు గాయపడ్డాడు. అతడు దీర్ఘకాలం గాయం నుంచి కోలుకోకపోతే ఈ సమస్య నుంచి బయటపడటానికి పరిష్కార మార్గాలను వెతకాల్సి ఉంటుంది'' అని జహీర్‌ఖాన్ అన్నాడు.

# 'నాటు నాటు' కేవలం ఫాస్ట్ బీట్ మాత్రమే..

## అవార్డు వస్తుందనుకోలేదు: కీరవాణి



భారతీయ సినీ ప్రేక్షకులతో పాటు, హాలీవుడ్ను సైతం ఉర్రూతలూగించిన పాట 'నాటు నాటు'. అశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న ఈ పాటకు ఆస్కార్ సైతం ఫిదా అయింది. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో సంగీత దర్శకులు ఎం.ఎం.కీరవాణి (ఝుఝు జ్ఝుట్బుర్ఝిఃజీ), గేయ రచయిత చంద్రబోస్లు అకాడమీ అవార్డును అందుకున్నారు. అవార్డుల వేడుక అనంతరం ఇటీవల భారత్కు తిరిగి వచ్చిన కీరవాణి 'నాటు నాటు' పాట గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సంగీతపరంగా చూస్తే 'నాటు నాటు' గొప్ప పాటేమీ కాదని, అయితే, స్పెషల్ కమర్షియల్ సాంగ్ అన్నారు. దర్శకుడు రాజమౌళి మేకింగ్, ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ వల్లే ఆ పాటకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ''నాటు నాటు' ఒక మాస్ సాంగ్. డ్యాన్స్ వేయాలనిపించే సాంగ్. టెక్నికల్గా, కళాత్మకంగా మాట్లాడితే, ప్రతిభను చూపించడానికి వీలుండే, శాస్త్రీయ సంగీతం, గొప్ప కవిత్వం, ఇంకా సంక్లిష్టమైన ఆర్కెస్ట్రేషన్ (మ్యూజిక్ నోట్స్ అధ్యయనం చేయడం)కు ఆస్కార్ అవార్డులు వస్తాయని మీరు ఆశించవచ్చు. అయితే, 'నాటు నాటు' బ్రహ్మాండమైన కమర్షియల్ సాంగ్. ఫాస్ట్ బీట్ నంబర్. ఆస్కార్ సంగతి పక్కన పెట్టండి. అసలు అవార్డు వస్తుందని కలలో కూడా ఊహించని పాట'' అని కీరవాణి అభిప్రాయపడ్డారు.ఇక పాటను తెరకెక్కించిన తీరు, డ్యాన్స్ వల్లే 'నాటు నాటు' ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని కీరవాణి అన్నారు. ''దర్శకుడి మేకింగ్, కొరియోగ్రాఫర్ వల్ల పాటకు ఆకర్షణ వచ్చింది. పాటను తరచి చూస్తే, సినిమా కథకు మిళితమై ఇందులో ఒక చిన్న కథ కూడా ఉంటుంది. ఇక స్పెషల్ సిగ్నేచర్ డ్యాన్స్ స్టెప్ల వల్ల విపరీతంగా వైరల్ అయింది. ఈ క్రెడిట్ మొత్తం రాజమౌళి, ప్రేమ్ రక్షిత్లకు దక్కుతుంది. అలాగే చంద్రబోస్కు కూడా. ఈ విషయాన్ని గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కార్యక్రమంలోనే చెప్పాను. ప్రపంచం మొత్తం కేవలం రెండు లైన్లను గుర్తు పెట్టుకుంది. 'నాటు నాటు వీరనాటు.. నాటు నాటు ఊరనాటు' వీటిని సృష్టించిన ఘనత చంద్రబోస్కే దక్కుతుంది. తమిళ్, మలయాళం, హిందీల్లో కూడా ఈ పాట చేశాం. కానీ, తెలుగు పాటనే ఆస్కార్కు రిజిస్టర్ చేశాం. ఈ విషయంలో చంద్రబోస్ అదృష్టవంతుడు. తెలుగు వెర్షన్ వింటుంటే రిథమిక్గా ఉండటమే కాదు మరింత ఉత్సాహాన్ని కూడా ఇస్తుంది. ఇతర భాషా రచయితలు కూడా తమ వంతు కృషి చేశారు. పాట కన్నా కూడా 'నాటు నాటు' అందరి నోటా ఒక మంత్రంలా మారిపోయింది'' అని చెప్పుకొచ్చారు. తనని ప్రతిదానికీ 'ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్' అనడం నచ్చదని కీరవాణి చెప్పారు. అది తన పనిని తక్కువ చేసినట్లు అవుతుందన్నారు. ''ఆస్కార్ అనేది చాలా పెద్ద పేరు. ప్రజలు దాన్ని ట్యాగ్ చేస్తుంటారు. 'ఫలానా ఆయన ఆస్కార్ విన్నర్', 'ఆస్కార్ విన్నర్ ఎక్స్క్లూజివ్' అంటూ పిలుస్తారు. ఒకట్రెండుసార్లు బాగానే ఉంటుంది. ప్రతిసారీ అలా పిలుస్తుంటే ఆ 'ఎక్స్క్లూజివ్'కు విలువ ఏం ఉంటుంది'' అని పేర్కొన్నారు. ఎన్టీఆర్, రామ్చరణ్ కథానాయకులుగా నటించిన 'ఆర్ఆర్ఆర్' విడుదలై మార్చి 25తో ఏడాది పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ.1200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

మనం సినిమా

## 'రంగమార్తాండ' చూసి భావోద్వేగానికి గురయ్యా: చిరంజీవి



'రంగమార్తాండ'పై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరూ చూడాల్సిన చిత్రమిదని అన్నారు. భావోద్వేగాలతో నిండిన ఇలాంటి అపురూప చిత్రాలను అందరూ ఆదరించాలని కోరారు. ఈ మేరకు చిత్రబృందాన్ని మెచ్చుకుంటూ ఆయన శనివారం ఉదయం ట్వీట్స్ చేశారు. ''రంగమార్తాండ' చూశాను. ఈ మధ్యకాలంలో వచ్చిన ఒక మంచి చిత్రం ఇది. ప్రతి ఆర్టిస్ట్కు తన జీవితాన్నే కళ్ల ముందు చూస్తున్న భావన కలుగుతుంది. ఈ చిత్రం ఓ 'త్రివేణీ సంగమం'లా అనిపించింది. కృష్ణవంశీ లాంటి ఓ క్రియేటివ్ దర్శకుడు, ప్రకాశ్రాజ్ లాంటి జాతీయ ఉత్తమ నటుడు, హాస్యబ్రహ్మానందం.. వారి పనితనం, ముఖ్యంగా ఆ ఇద్దరు అద్భుతమైన నటుల నటన ఎంతో భావోద్వేగానికి గురి చేసింది. బ్రహ్మానందం ఇలాంటి ఉద్విగ్నభరితమైన పాత్ర చేయడం ఇదే తొలిసారి. సెకండాఫ్ మొత్తం అప్రయత్నంగానే కన్నీరు వచ్చేసింది. ఇలాంటి చిత్రాలను అందరూ చూసి ఆదరించాలి. రసవత్తరమైన చిత్రాన్ని తెరకెక్కించిన కృష్ణవంశీ, ప్రకాశ్రాజ్, రమ్యకృష్ణ.. చిత్ర యూనిట్ మొత్తానికి నా అభినందనలు'' అని చిరంజీవి పేర్కొన్నారు. మరాఠీలో మంచి విజయాన్ని అందుకున్న 'నటసామ్రాట్'కు రీమేక్గా ఈ సినిమా రూపుదిద్దుకుంది. రంగస్థల నటుడిగా పేరుపొందిన రాఘవరావు (ప్రకాశ్రాజ్).. తన జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు? అనే ఆసక్తికర అంశాలతో ఈ సినిమా తెరకెక్కింది. రాఘవరావు సతీమణిగా రమ్యకృష్ణ నటించగా.. ఆయన స్నేహితుడి పాత్రలో బ్రహ్మానందం కీలకపాత్ర పోషించారు. రాహుల్ సిప్లిగంజ్, శివాత్మిక, అనసూయ.. తదితరులు ఆయా పాత్రల్లో నటించి మెప్పించారు. సినిమాకు వస్తోన్న రెస్పాన్స్, మరీ ముఖ్యంగా బ్రహ్మానందం పాత్రకు వస్తోన్న ఆదరణ చూసి.. ఇటీవల చిరంజీవి, రామ్చరణ్ ఆయన్ని సన్మానించారు.

## ఆ సమయంలో బయటకు కూడా రావాలనుకోలేదు: సమంత



మయోసైటిస్ వ్యాధి నుంచి క్రమంగా కోలుకుంటున్నట్లు అగ్ర కథానాయిక సమంత తెలిపారు. ఆమె కీలక పాత్రలో నటించిన చిత్రం 'శాకుంతలం'. గుణశేఖర్ దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన తాజాగా ఆరోగ్య పరిస్థితి గురించి సామ్ చెప్పుకొచ్చారు. ''మయోసై టిస్' నిర్ధారణ అయిన తొలిరోజుల్లో చాలా బలహీనంగా అనిపించేది. 'యశోద' చిత్ర సమయంలో ఆరోగ్యం ఇంకా వీక్ అయింది. అలాగే ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొన్నా. ఇంటర్వ్యూలు ఇవ్వడానికి కూడా ఓపిక ఉండేది కాదు. ఎన్నో మందులు తీసుకోవాల్సి వచ్చేది. సినిమా నా భుజాలపై ఉండటంతో బాధ్యతగా భావించి అతి కష్టంగానే ఒక ఇంటర్వ్యూ అయినా చేయాలనుకున్నా. ఆ తర్వాత క్రమంలో నా ఆరోగ్యం మెరుగుపడుతూ వచ్చింది. ఇప్పుడు 'శాకుంతలం' కోసం ఆరోగ్యం సహకరిస్తోంది. మయోసైటిస్ నుంచి కోలుకుంటూ ధైర్యంగా ఉన్నా'' అని సమంత తెలిపింది.గుణశేఖర్ శాకుంతలం కథ చెప్పగానే వెంటనే సున్నితంగా తిరస్కరించానని సమంత వెల్లడించారు. ఇందుకు మూడేళ్లుగా తనలో ఉన్న భయమే కారణమని అన్నారు. 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్సిరీస్ తర్వాత శాకుంతలం కథ విన్నానని, కానీ గుణశేఖర్ ఒప్పించి ఈ చిత్రంలో చేయించారని వివరించారు. ఇందులోని పాత్ర ఆహార్యం కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు. అలాగే తన వ్యాయామాలు, వర్కవుట్లు, డైట్ కూడా మార్చుకున్నట్లు సమంత వివరించారు. శాకుంతలం చిత్రాన్ని వదులుకుంటే తన కలను సాకారమయి ఉండేది కాదన్నారు. ఏప్రిల్ 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలవుతున్న 'శాకుంతలం' ప్రేక్షకుల ముందుకు రానుంది. దేవ్ మోహన్, సచిన్ ఖేడ్కర్, మోహన్బాబు, అదితి బాలన్, అనన్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని నీలిమ గుణ నిర్మిస్తున్నారు. మరోవైపు సమంత విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషి'లో నటిస్తున్నారు. అలాగే 'సిటాడెల్' వెబ్సిరీస్ ఇండియన్ వెర్షన్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు.

## నా వల్లే 'ఆర్ఆర్ఆర్'కు ఆస్కార్ వచ్చింది

### బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్



'ఆర్ఆర్ఆర్' చిత్రానికి 'ఆస్కార్' రావడం పట్ల బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ స్పందించారు. తన వల్లే ఆస్కార్ వచ్చిందంటూ సరదాగా వ్యాఖ్యలు చేశారు. తన తదుపరి చిత్రం 'భోలా' ప్రమోషలో భాగంగా కపిల్ శర్మ షోలో పాల్గొన్న ఆయన్ని.. ''ఆర్ఆర్ఆర్' చిత్రానికి ఆస్కార్ వచ్చింది కదా. అందులో మీరూ నటించారు కాబట్టి ఆ సినిమాకు సంబంధించి ఏదైనా విశేషాలు పంచుకోగలరు?'' అని వ్యాఖ్యాత కోరాడు. దీనిపై అజయ్ స్పందిస్తూ.. ''నా వల్లే ఆస్కార్ వచ్చింది. ఒకవేళ నేనే ఈ పాటకు డ్యాన్స్ చేసుంటే ఏమయ్యేదో తెలుసుగా..!'' అంటూ సరదాగా నవ్వులు పూయించారు. ఆయన మాటతో ఆ షోలో ఉన్న వారందరూ చిరునవ్వులు చిందించారు. 'దృశ్యం 2' తర్వాత అజయ్ దేవ్గణ్ నటించిన చిత్రం 'భోలా'. తమిళంలో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న కార్తి 'ఖైదీ'కి రీమేక్గా ఇది సిద్ధమైంది. టబు కీలకపాత్ర పోషించారు. మార్చి 30 ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక, 'ఆర్ఆర్ఆర్' విషయానికి గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈసినిమా ప్రపంచవ్యాప్తంగా సూపర్ సక్సెస్ సొంతం చేసుకుంది. ఇందులో అజయ్ దేవగణ్ కీలకపాత్ర పోషించారు. సీతారామరాజు తండ్రి పాత్రలో ఆయన కనిపించారు.

## పల్లెటూరి మనుషుల కథే 'ఏందిరా ఈ పంచాయితీ'




భరత్, విషికా లక్ష్మణ్లు హీరో హీరోయిన్లుగా ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏందిరా ఈ పంచాయితీ'. ఈ మూవీతో గంగాధర దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఇవ్వబోతున్నారు. ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్ మీద ప్రదీప్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ లోగో పోస్టర్ను రిలీజ్ చేశారు.ఈ పోస్టర్ను సరిగ్గా గమనిస్తే.. 'పల్లెటూరి వాతావరణం, అక్కడ జరిగే గొడవలు, రకరకాల మనుషుల గురించే ప్రధానంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. కత్తెర, కోడి, బోరింగ్, తాటి చెట్లు, మనుషులు పరిగెత్తడం వంటివి టైటిల్ పోస్టర్లో ఆసక్తి కలిగిస్తున్నాయి. అంటే ఒక ఊరిలో ఉండే సహజమైన వాతావరణాన్ని తెరపై ఆవిష్కరించబోతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ సినిమాకు కెమెరామెన్గా సతీశ్, పీఆర్ (పెద్దపల్లి రోహిత్) సంగీత దర్శకుడిగా, జేపీ ఎడిటర్గా వ్యవహరిస్తున్నారు. వెంకట్ పాల్వాయి, ప్రియాంక ఎరుకల ఈ చిత్రానికి మాటలు అందించారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు. ఈసినిమాలోకాశీ విశ్వనాథ్, తోటపల్లి మధు, రవి వర్మ, ప్రేమ్ సాగర్, సమీర్, విజయ్, చిత్తూరుకుర్రాడుతేజవంటి ముఖ్య పాత్రల్లో నటించారు.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.